PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 45 సంచిక : 22 | విజయవాడ, శుక్రవారం 22 ఆగస్టు 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Friday 22 August 2025 | Rs

భద్రాచలం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

ఉధృతంగా గోదావరి
- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక
- భయం గుప్పిట్లో విలీన మండలాలు

3

ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, శరద్ పవార్,రాంగోపాల్ యాదవ్, తిరుచ్చి శివ, కె.రాధాకృష్ణన్, జాన్‌బ్రిట్టాస్, శతాబ్దిరాయ్, సంజయ్ రౌత్, గణపతి సావంత్, ప్రియాంకగాంధీ తదితరులు

7

సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

భూ పందేరమే లక్ష్యం

• నాలా రద్దు • అదానీకి మరో 1200 ఎకరాలు

- మంత్రివర్గ నిర్ణయాలు
- అంగన్‌వాడీ గ్ర్యాట్యుటీ జిఓకి ఆమోదం
- అధికార భాషా కమిషన్‌కు మండలి కృష్ణారావు పేరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్పొరేట్లకోసం రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగుతున్న భూ సేకరణకు వ్యతిరేకంగా ప్రజలు కదులుతున్నప్పటికీ ప్రభుత్వ వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశం సైతం ఆ దిశలోనే సాగింది. దీనిలో భాగంగా భూ వినియోగానికి సంబంధించిన కీలక నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. భూ పందేరానికి మరింత వీలు కల్పించేలా నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ అసెస్‌మెంట్ యాక్టు (నాలా)ను రద్దు చేసింది. ఇప్పటి వరకు వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాలకోసం మార్చుకోవడం కష్టంగా ఉన్న సంగతి తెలిసిందే. ఇలా మార్చుకోవాలనుకునే వారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయభూమి (వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు)-2006 చట్టం (నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అసెస్‌మెంట్ యాక్టు -నాలా) ప్రకారం దరఖాస్తు చేసుకోవాల్సిఉంటుంది. ఈ దరఖాస్తును అధికారులు పరిశీలించి, వారి నుండి కొంత రుసుంను వసూలు చేసి ఆ మేరకు అనుమతులు ఇచ్చేవారు. కోర్టు వివాదాల కారణంగా ఈ ప్రక్రియ కొంత ఆలస్యం సైతం అయ్యేది. స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా కార్పొరేట్ల అవసరాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున భూసేరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 'కార్పొరేట్లు కోరుకున్న చోట.. కోరుకున్న భూములను ఇస్తాం' అని కూడా ఈ పాలసీల్లో పేర్కొంది. అయితే, ఈ ప్రక్రియకు 'నాలా' అడ్డుగా ఉండటంతో దాన్ని రద్దు చేస్తూ మంత్రిమండలి తాజాగా నిర్ణయం తీసుకుంది. మంత్రి మండలి నిర్ణయాలను మీడియాకు వివరించిన రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్ధసారధి .'ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నాలా చట్టం రద్దు కారణంగా స్థానిక సంస్థలు కోల్పోతున్న ఆదాయాన్ని భర్తీ చేసేందుకు వివిధ స్థానిక సంస్థల చట్టాల్లో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు మార్పుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఒకే పద్దతిలో (యానిఫామ్) అనుసరించే ప్రకియను రూపొందిస్తామన్నారు. దీని ద్వారా మౌలిక వసతుల ఏర్పాటుకు అవసరమైన నిధులను సేకరిస్తామని వివరించారు. ఈ విధానం పెద్ద రోడ్లు, ఫ్లై ఓవర్లు, ప్రాంతీయ పార్కులు, ఇతర నగర సౌకర్యాల అభివృద్ధికి సహాయపడుతుందని తెలిపారు.

అదానీకి 33 ఏళ్ల లీజుకు ...

అదానీకి మరోసారి మంత్రిమండలి భూములను కేటాయించింది. కడప జిల్లా మైలవరం మండలంలోని వడ్డిరాల, దొడియం గ్రామాల్లో 1200.05 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటేడ్ ద్వారా అదానీ సోలార్ ఎనర్జీకి 33 ఏళ్ల పాటు అద్దె ప్రాతిపదికన భూకేటాయింపులు చేసే ప్రతిపాదనలకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. 250 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు అప్పగిస్తునట్లు మంత్రి తెలిపారు. ముందుగానే స్వాధీనం చేసుకున్న భూములను అప్పగిస్తామన్నారు. రాజధాని పరిధిలో ఉన్న ఎస్ఆర్ఎం, విట్ ప్రైవేట్ యూనివర్సిటీలకు చేరో 100 ఎకరాల చొప్పున భూమిని అదనంగా అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. రాజధాని 29 గ్రామాల్లోని గ్రామ కంఠాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.904కోట్లకు ఆమోదం తెలిపామన్నారు. అధికార భాషా కమిషన్ పేరును మండలి వెంకటకృష్ణరావు

మిగతా 7లో

నేటి నుంచి షూటింగ్‌లు
- ముగిసిన సమ్మె

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సినీ కార్మికుల పోరాటం ఫలించింది. వేతన పెంపునకు నిర్మాతలు, కార్మికుల ఫెడరేషన్ మధ్య అంగీకారం కుదిరింది. నేటి నుంచి షూటింగ్‌లు యధాతథంగా కొనసాగనున్నాయి. గురువారంనాడు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి అసిస్టెంట్ కమిషనర్ గంగాధర్ హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని కార్యాలయంలో ఇదే విషయమై గురువారం రాత్రి పొద్దుపోయే వరకూ సుదీర్ఘ చర్చలు జరిగాయి. తెలుగు సినీ నిర్మాతల మండలి, కార్మికుల పక్షాన ఫిలిం ఫెడరేషన్ తరపున ఐదుగురు చొప్పున ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం తెలంగాణా ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు, కార్మికశాఖ అదనపు కమిషనర్ గంగాధర్ సమావేశ వివరాలను వెల్లడించారు. 22.5 శాతం వేతన పెంపునకు ఇరుపక్షాలు అంగీకరించినట్లు తెలిపారు. రూ.2 వేలలోపు వేతనాలు ఉన్న వారికి తొలి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 2.5 శాతం, మూడో ఏడాది 5 శాతం, రూ.2 వేల నుంచి రూ.5 వేలు ఉన్నవారికి తొలి ఏడాది 7.5 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం పెంచనున్నారు. పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత ప్రిన్సిపల్ సెక్రటరీ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. వేతనాలను 30 శాతం మేర పెంచాలని కోరుతూ ఈ నెల 4 నుంచి సినీ కార్మికులు సమ్మెకు దిగిన సంగతి తెలిసిందే. సిఐటియు ఈ పోరాటానికి మద్దతు ప్రకటించింది. పోరాటం ఫలించడంతో కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

పూర్తి వివరాలు 8లో..

అనంతపురం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న వికలాంగులు

పింఛన్ల తొలగింపుపై
ఆగ్రహం

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వికలాంగుడు నాగార్జున

- ఇద్దరు వికలాంగులు ఆత్మహత్యాయత్నం
- బాపట్లలో సెల్ టవర్ ఎక్కి ఓ వికలాంగుడు నిరసన

ప్రజాశక్తి- యంత్రాంగం

ఎన్‌టిఆర్ భరోసా కింద ఇంతకాలం ఇస్తున్న పింఛన్లను టిడిపి కూటమి ప్రభుత్వం తొలగించడంపై వికలాంగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన అందరి పింఛన్లను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆందోళనకు దిగారు. ఇద్దరు వికలాంగులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. మరో వికలాంగుడు సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. అనంతపురం కలెక్టరేట్ వద్ద వికలాంగులు ధర్నా చేశారు. కల్యాణదుర్గం ప్రాంతానికి చెందిన ఉదీప్ సింహ అనే వికలాంగుడు ఈ ధర్నాలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. పక్కనే ఉన్న తోటి మిత్రులు, పోలీసులు అడ్డుకుని ఆయన ఒంటిపై నీళ్ల పోసి అడ్డుకున్నారు. తమ పింఛన్లు తొలగించబోమని కలెక్టర్ వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద వికలాంగులు బైఠాయించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) అనంతపురం జిల్లా కార్యదర్శి ఎం.రామయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌లో భాగంగా పింఛను పెంచామని చెప్పి, ఇప్పుడు తొలగింపునకు సిద్ధపడడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్లను కొనసాగించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వికలాంగుల ఆందోళనకు మద్దతు తెలిపిన వైసిపి ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు లెక్కకుమించి హామీలిచ్చి ఇప్పుడు కోతలు పెట్టడం సరికాదన్నారు. నిరసనల నేపథ్యంలో కలెక్టర్ వినోద్‌కుమార్ వికలాంగుల వద్దకు వచ్చి మాట్లాడారు. ఈ సమయంలో కొంతమంది వికలాంగులు తమ నోటికాడి కూడు లాగేయొద్దంటూ ఆయన కాళ్ల పట్టుకుని బతిమిలాడారు. కలెక్టర్ స్పందిస్తూ, అర్హులు ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తానని

మిగతా 7లో

వర్షాలతో నష్టపోయిన
రైతులను ఆదుకోవాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- గోదావరి వరదతో ఏజెన్సీలో ప్రజల ఆందోళన
- విశాఖ ఉక్కు టెండర్లు ఉపసంహరించాలి
- ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల కోసమే పంటల బీమా
- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సుదర్శన్‌రెడ్డిని బలపరచాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10 వేలు సాయం అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. అలాగే విశాఖ స్టీలు

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్లాంటు ప్రైవేటీకరణకు పిలిచిన ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లు ఉపసంహరించుకోవాలని కోరారు. గురువారం విజయవాడలోని బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. 20వ తేదీన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం అయిందని, ఆ సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. మరోవైపు గోదావరికి వరద ముంపు వచ్చి పడుతోందని, ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని తెలిపారు. గోదావరి వరదంటేనే

మిగతా 7లో

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా 28న ప్రతిజ్ఞాదినం

స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలు ఉపసంహరించుకోవాలని వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నాటి విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 2000 ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన కాల్పుల్లో ముగ్గురు అమరులయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం తాజాగా మోపుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వాడవాడలా ఆగస్టు 28న ప్రతిజ్ఞా దినం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతిజ్ఞాదినాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యుత్ పోరాట వేదిక ఆధ్వర్యంలో సాగుతున్న ఆందోళనలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అదానీ యంత్రాంగం బలవంతంగా ఇళ్లల్లోకి వెళ్లి మీటర్లు పెడుతున్న చర్యలను తిరస్కరించాలని కోరారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకొని విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ పని విధానాన్ని సరిదిద్దుకోవాలని సూచించారు.

అటవీ శాఖ సిబ్బందిపై దాడి విషయంలో
శ్రీశైలం ఎమ్మెల్యేపై కేసు నమోదు
2

ముగిసిన పార్లమెంట్ వర్షాకాల భేటీ
- ఉభయ సభల్లో 15 బిల్లుల ఆమోదం

ఇమ్రాన్‌ఖాన్‌కు ఎనిమిది కేసుల్లో బెయిల్
7

నాలుగేళ్లుగా గవర్నర్ బిల్లులు నిలిపివేస్తే
జోక్యం చేసుకోవద్దా?

- ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకున్న రక్షణ ఏమిటి?
- రాష్ట్రపతి ప్రస్తావనపై ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- పార్లమెంట్ పని అది : కేంద్రం వాదనలు

న్యూఢిల్లీ : రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి పంపిన బిల్లులను నిరవధికంగా తమ వద్దనే గవర్నర్లు అట్టిపెట్టుకుంటే చట్టసభ పనిచేయకుండా పోతుందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అటువంటి పరిస్థితుల్లో జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానాలకు అధికారాలు లేవా? అని ప్రశ్నించింది. బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశాలపై కొన్ని ప్రశ్నలు అడుగుతూ రాష్ట్రపతి పంపిన ప్రస్తావనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహా, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్‌లతో కూడిన బెంచ్ వరుసగా మూడోరోజైన గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తన వాదనలు వినిపిస్తూ, రాష్ట్రపతికి, గవర్నర్లకు కాలపరిమితులు విధిస్తూ, వాటికి కట్టుబడి వుండేలా న్యాయ వ్యవస్థ ఆదేశాలు జారీ చేయలేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దానిపై గవాయ్ స్పందిస్తూ, మెజారిటీ కలిగిన అసెంబ్లీ ఏకగ్రీవంగా ఒక బిల్లును ఆమోదించి పంపితే దానిపై గవర్నర్ ఎలాంటి చర్య తీసుకోకుండా నిరవధికంగా తన వద్దనే నిలిపివేస్తే శాసనసభలు పూర్తిగా పనిచేయకుండా ఆగిపోతాయని అన్నారు. నాలుగేళ్లుగా బిల్లులను గవర్నర్ తన వద్దనే అట్టి పెట్టుకున్నారు. అప్పుడు ఏం చేయాలి? మూడింట రెండు వంతుల మెజారిటీతో ఎన్నికైన సభలోని ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలకు వున్న రక్షణ ఏమిటని ప్రశ్నించారు. తాము ఏదో ఊహించుకుని జోక్యం చేసుకోలేదని, పలు రాష్ట్రాల నుంచి పిటిషన్లు వచ్చిన తరువాతనే జోక్యం చేసుకున్నామని తెలిపారు. జ్యుడీషియల్ రివ్యూ అనేది రాజ్యాంగంలోని మౌలిక నిర్మాణంలో భాగంగానే వున్నప్పటికీ ఇటువంటి పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోకుండా ఉండిపోవలసిందేనా? అని ప్రశ్నించారు. గవర్నర్ ఎందుకు

మిగతా 7లో

నేడు కేంద్ర ఆర్థిక మంత్రితో సిఎం భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు భేటీ కానున్నారు. పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి ఢిల్లీ చేరుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు సాయం కోరనున్నారు. సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో రాష్ట్రానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయనున్నారు. అలాగే ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా, కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ కార్యదర్శి కరాండికర్‌ను కలుస్తారు. ఎకనామిక్ టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో పాల్గొంటారు.

ఎజిపిల నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

హైకోర్టులో సహాయ ప్రభుత్వ న్యాయవాదులు (ఎజిపి)గా 8 మందిని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శాసన వ్యవహారాలు, న్యాయ శాఖ కార్యదర్శి జి.ప్రతిభాదేవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సహాయ ప్రభుత్వ న్యాయవాదులుగా చల్లా శ్రీనివాస్, కె.ఉజ్వలదేవి, బి.సమీరా, పి.గణేష్, ఆర్.మల్లిఖార్జునరావు, యు.లోవరాజు, జి.నవీన్, ఐ.సాయిగోపి మనోజ్ కృష్ణలను నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరు ఈ బాధ్యతల్లో 3 ఏళ్లపాటు కొనసాగనున్నారు, కన్వీనియన్స్ అలవెన్స్‌తో కూడిన గౌరవ వేతనం నెలకు రూ.44 వేలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి

ప్రజాశక్తి - రాజంపేట అర్బన్

కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలో బుధవారం చోటు చేసుకున్న విషాద సంఘటన మరువకముందే అన్నమయ్య జిల్లా రాజంపేటలో మరో విషాదం చోటు చేసుకుంది. ఈతకు వెళ్లిన ఎనిమిది మంది విద్యార్థుల్లో ముగ్గురు ఊబిలో చిక్కుకుని మరణించారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు...అన్నమాచార్య యూనివర్సిటీలో ఎంబిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థులు రాజంపేట మండల కేంద్రంలోని అటవీ ప్రాంతమైన బాలరాజుపల్లి వద్ద ఉన్న చెయ్యేరు నదిలో ఈత ఆడేందుకు వెళ్లారు. ఎనిమిది విద్యార్థులు ఈత ఆడుతుండగా నలుగురు ఊబిలో పడిపోయారు. గమనించిన తోటి విద్యార్థులు అతికష్టం మీద ఒకరిని రక్షించారు. ఊపిరాడక ముగ్గురు విద్యార్థులు మరణించారు. మృతులు రాజంపేట మండలం గాలివారిపల్లెకు చెందిన సోంబత్తిన దిలీప్ (22), ఒంటిమిట్ట మండలం మంటపంపల్లెకు చెందిన కొత్తూరు చంద్రశేఖర్ (22), పోరుమామిళ్ల మండలం చిన్నప్పవీధికి చెందిన పీనరోతు కేశవ (22)గా పోలీసులు గుర్తించారు. పంచనామా నిమిత్తం మృతదేహాలను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి

- రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌డీల నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ('ఎఫ్ఆర్ఎస్' యాప్) ను రద్దు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు నిరసనకు దిగారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన ఐసిడిఎస్ కార్యాలయాలు, ఎంపిడిఒ కార్యాలయాలు, తహశీల్దార్ల కార్యాలయాల ముందు నిరసనలు తెలిపారు. పలుచోట్ల మానవహారాలు నిర్వహించారు. నల్లచీరలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. మరికొన్ని ప్రాంతాల్లో బ్లాక్ డే పాటించి, ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

కాకినాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబిరాణి మాట్లాడుతూ.. ఎఫ్ఆర్ఎస్ యాప్ వల్ల అంగన్‌వాడీలతో పాటూ లబ్ధిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల కనుగుణంగా వేతనాలు, 5జి స్మార్ట్ ఫోన్లుఇవ్వాలని, గ్రాడ్యుటీ జిఒలను మార్చాలని డిమాండ్ చేశారు. ఏలూరులో పాత బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించి ఎమ్మెల్యే బడేటి చంటి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవటంతో ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ శివప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. విజయనగరం జిల్లా గజపతినగరంలో ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి మెంటాడ నాలుగు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. కృష్ణా జిల్లా పెడనలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు, పెనమలూరు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి, కడప, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, నెల్లూరు, గుంటూరులో నిరసనలు తెలిపారు. తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

కాకినాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- ఐసిడిఎస్ డైరెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, అన్ని జిల్లాల నాయకులతో సంయుక్త సమావేశం నిర్వహించాలని మూడు అంగన్వాడీ యూనియన్‌లు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఐసిడిఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డికి వినతిపత్రాన్ని గురువారం అందజేశాయి. మినీ వర్కర్స్‌ను మెయిన్ వర్కర్స్‌గా మార్చే ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడీలకు వర్తింపజేయాలని సిఐటియు నాయకులు ప్రధాన కార్యదర్శులు కె.సుబ్బరావమ్మ, కార్యదర్శి రేఖా ఎల్జిబెత్, ఎఐటియుసి నాయకులు జె.లలిత, ఐఎఫ్‌టియు నాయకులు విఆర్ జ్యోతి, భారతిలు కోరారు.

ఈ సందర్భంగా ఐసిడిఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 25న సంయుక్త సమావేశం నిర్వహిస్తామని, ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే అమలు చేస్తానమి హామీ ఇచ్చారు. మినీ వర్కర్లకు రూ.11,500 వేతనం చెల్లించడంతోపాటు వర్కర్లను కేటాయిస్తామన్నారు. మిగిలిన 1,810 సెంటర్లను మెయిన్ సెంర్ పరిశీలించి దశల వారీగా మారుస్తామని తెలిపారు. బాలసంజీవిని యాప్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన మార్పులను సరి చేస్తామని చెప్పారు.

తల్లికి వందనం పథకాన్ని 37 వేల మంది అంగన్వాడీలకు అందజేశామన్నారు. కొత్త పోస్ట్ల కోసం టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఇతర సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు.

వివాదాస్పద ఎమ్మెల్యేలపై సిఎం సీరియస్

- అదుపులో పెట్టాలని ఆదేశం
- కొందరు మంత్రులపైనా అసంతృప్తి
- రేపు మంత్రులతో మళ్లీ సమావేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో పలువురు శాసనసభ్యులమీద వరుసగా వస్తున్న ఫిర్యాదులపై ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో విడిగా భేటీ అయిన ఆయన ఎంఎల్‌ఏలపై వస్తున్న వివాదాలను ప్రస్తావించారు. ఆ వివాదాలు పార్టీకి, ప్రభుత్వానికి తలవంపులు తెచ్చేవిగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. కొందరు మంత్రుల వ్యవహార శైలిపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు కొందరు ఎమ్మెల్యేల కారణంగా చెడ్డపేరు వస్తోందని చంద్రబాబు తీవ్రంగా ఆక్షేపించారు. వారిని పిలిచి హెచ్చరించాలని, అదుపులో పెట్టాలని ఆదేశించారు. మంత్రులు తమ జిల్లా పరిధిలోని ఎంఎల్‌ఏలను ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారని కూడా ఆయన ప్రశ్నించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎమ్మెల్యేలు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని, వారు అలా ఉండేలా మంత్రులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఎంత మంచి చేస్తున్నా ఇటువంటి ఎంఎల్‌ఏల కారణంగా చెడ్డపేరు వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఫైళ్ల క్లియరెన్స్ అంశాన్ని కూడా సిఎం ప్రస్తావించారు. . తాను ఇప్పటివరకు 3,366 ఫైళ్లను పరిష్కరించినట్లు చెప్పారు. ఒక్కో ఫైలుకు సగటున మూడు రోజులు పట్టిందని వివరించారు. ఇదే సమయంలో ఇతర మంత్రుల వివరాలు కూడా చంద్రబాబు వివరిస్తూ పౌరసరఫరాల శాఖలో ఒక్కో ఫైలుకు 33 రోజుల సమయం పడుతోందని చెప్పారు. ఇక ఫైళ్ల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమయంలో ఆ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జోక్యం చేసుకుంటూ ఆ లెక్కల్లో తేడా ఉన్నట్లు వ్యాఖ్యానించారు. ఫైళ్లు వేగంగానే కదులుతున్నాయని చెప్పగా, చంద్రబాబు జోక్యం చేసుకుని లెక్కలను మరోసారి పరిశీలిద్దామన్నారు. రాష్ట్రంలో క్రిమినల్ మాఫియా తయారవుతోందని, దీనిపై జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇటువంటి వాటిల్లో చిక్కుకోకుండా ఎమ్మెల్యేలతో మాట్లాడాలని మంత్రులకు సూచించారు.

ఇటువంటి కీలక అంశాలపై శనివారం మంత్రులు, కొంతమంది ఎమ్మెల్యేలతో మరోసారి భేటీ కావాలని సిఎం నిర్ణయం తీసుకున్నారు.

ఎమ్మెల్యేలను కట్టడి చేయాలి - లోకేష్

అంతకుముందు మంత్రి లోకేష్ కూడా ఇతర మంత్రులతో భేటీ అయ్యారు. ఎమ్మెల్యేల వ్యవహారంపై చంద్రబాబు సీరియస్‌గా ఉన్నట్లు వివరించారు. ఇటువంటి ఎమ్మెల్యేలను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. పెరోల్ ఇచ్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని హోంమంత్రికి లోకేష్ సూచించారు. శ్రీశైలం ఎమ్మెల్యే అటవీ సిబ్బందిని అలా కొట్టడం ఏమిటని కూడా ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. అలాగే అనంతపురం, ఆమదాలవలస, గుంటూరు ఈస్ట్, తిరువూరు ఎమ్మెల్యేల తీరుపైనా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

ఇంటర్ ప్రైవేట్ విద్యార్థుల ఫీజు షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రైవేట్‌గా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు అటెండన్స్ మినహాయింపు ఫీజు షెడ్యూల్ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. ఈ నెల 22 నుంచి సెప్టెంబర్ 26వ తేది వరకు అభ్యర్థులు ఈ ఫీజు చెల్లించాలని బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 10వ తేది వరకు రూ.500ల అపరాధ రుసుంతో చెల్లించే అవకాశం ఉందని పేర్కొన్నారు.టెన్త్ క్లాస్ ఉత్తీర్ణలైన తరువాత ఏడాది గ్యాప్ ఉన్న ప్రథమ సంవత్సరం అభ్యర్థులకు 2026లో పరీక్షలు కొత్త సిలబస్‌తో పరీక్షలు ఉంటాయని తెలిపారు. రెండేళ్ల కంటే గ్యాప్‌తో పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు 2026తో పాటు 2027లో కూడా పాత సిలబస్ ఉంటుందని పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫెయిలైన విద్యార్థులకు 2027వరకు పాత సిలబస్‌తోనే పరీక్షలు ఉంటాయని వెల్లడించారు

బెయిల్ షరతును సవరించండి

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి

అక్రమ మైనింగ్ కేసులో బెయిల్ షరతుల్లో ఒక షరతును సవరించాలంటూ వైసిపి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల్లోపు దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలని, ఛార్జిషీట్ దాఖలు వరకు నెల్లూరు వెళ్లడానికి వీల్లేదన్న షరతును సవరించాలని కోరారు. నెల్లూరు వెళ్లరాదన్న షరతు వల్ల దర్యాప్తు అధికారిని కలవలేకపోతున్నట్లు చెప్పారు. పలు కేసుల్లో పిఎస్‌ల్లో హాజరుకావాలనే షరతులున్నాయని, వీటి వల్ల అన్ని రోజులు పిఎస్‌ల చుట్టూ తిరగాల్సివస్తుందన్నారు. దీనిపై జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు స్పందిస్తూ, కాకాణిపై వివిధ పోలీస్ స్టేషన్లలోని కేసులు, కోర్టు విధించిన షరతుల వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించారు. షరతుల సవరణ విషయంలో తగిన ఉత్తర్వులు ఇస్తామని ప్రకటించి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

వైసిపి కార్యాలయ నిర్మాణంపై చర్యలొద్దు : హైకోర్టు

ప్రజాశక్తి - అమరావతి

ఏలూరు వైసిపి కార్యాలయ నిర్మాణం విషయంలో కఠిన చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారులకు గురువారం ఆదేశించింది. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం భౌతికంగా దరఖాస్తు చేసుకోవాలని ఆ పార్టీకి సూచించింది. ఆ తర్వాత ఏలూరు పురపాలక శాఖ అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొంది. విచారణను వచ్చేనెల 17కి వాయిదా వేస్తూ జస్టిస్ నూనెపల్లి హరినాథ్ ఆదేశించారు. మున్సిపల్ అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని వైసిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు పిటిషన్ వేశారు. నిబంధనలకు అనుగుణంగా అనుమతులతో నిర్మాణం జరిగిందన్నారు.

అనవసరపు భూసేకరణ, సమీకరణ ఆపాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం డిమాండ్
- పలు అంశాలపై తీర్మానాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అనవసరపు భూ సమీకరణ, సేకరణ ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గం డిమాండ్ చేసింది. విజయవాడలో బుధవారం జరిగిన ఈ సమావేశంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, యు.వాసుకి పాల్గొన్నారు. విద్యుత్ భారాలు, వాటికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం, భూ సమీకరణ, సేకరణ, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్ర తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. స్త్రీశక్తి పథకం అమలు, విద్యా సంస్థల్లో సంఘాల అనుమతి నిరాకరణ, మహిళలపట్ల కూటమి ఎమ్మెల్యేల అరాచకం వంటి అంశాలపైకూడా చర్చ సాగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా 28న ప్రతిజ్ఞ దినం నిర్వహించాలని తీర్మానించడంతోపాటు, రాష్ట్రంలో విద్యుత్ పోరాట వేదిక ఆధ్వర్యంలో సాగుతున్న ఆందోళనలకు, సినిమా కార్మికుల సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వ్యవసాయానికి అవసరమైన యూరియాను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సరఫరా చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండు చేసింది. ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు పథకాన్ని స్త్రీశక్తి పేరుతో ప్రవేశపెట్టి అమలు జరపడం పట్ల సిపిఎం హర్షం వ్యక్తం చేసింది. ప్రజల నుండి వస్తున్న సూచనలను అమలు చేయడంతో పాటు నష్టపోతున్న ఆటో కార్మికులకు సాయం చేయాలని విజ్ఞప్తి చేసింది. విశాఖ, విజయవాడలో జైంట్ మాల్ "లులు" కంపెనీకి భూములు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. రాష్ట్రంలో కురుస్తున్న భారీవర్షాలకు చెరువులు, కుంటలకు గండ్లుపడి ముంపులో నష్టపోయిన ప్రతిఎకరాకు 10,000 చొప్పున ప్రభుత్వం సహాయం చేయాలని ప్రభుత్వాని కోరుతూ తీర్మానించింది. ప్రకతి వైపరీత్యాలలో రైతులను ఆదుకోవడానికి పంటల బీమా పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించాలని కోరింది. పంటల బీమా పథకంలో ఆదాయంలో 80 శాతం ప్రైవేట్ కంపెనీలకు పోతోందని, 20 శాతం క్లైములు మాత్రమే పరిష్కారం అవుతున్నాయని, రైతుల సంక్షేమం దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త బాధ్యతపై పంటల బీమా పథకం నిర్వహించాలని పేర్కొంది. .

ఇఓఐ టెండర్లు ఉపసంహరించుకోవాలి

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, ఇటీవల 33 డిపార్ట్మెంట్లను ప్రైవేటుపరం చేయడానికి ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ కింద పిలిచిన టెండర్లను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఫ్యాక్టరీ నిర్వహణపై కార్మిక సంఘాలతో చర్చించాలని, నెల్లూరు ప్రకాశం జిల్లాలోని ఐరన్ ఓర్ గనులతో సహా విశాఖ ఉక్కుకు ప్రత్యేకంగా ఇనుప గనులు కేటాయించాలని డిమాండు చేసింది. విశాఖ ఉక్కుకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్న సందర్భంలో ప్రైవేటీకరణ చేయబోమని ప్రభుత్వాలు ప్రకటించాయని, ఇప్పుడు దొడ్డిదారిన ప్రైవేకరణ చేసేటటువంటి ప్రయత్నాలను ప్రారంభించడం వెన్నుపోటు పొడవటమేనని పేర్కొంది. ఆర్సెలార్ మిట్టల్ కోసం రాష్ట్ర ఎంపిలు కేంద్ర ప్రభుత్వాన్ని రిప్రజెంట్ చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది.

మునిగిన గ్రామాలన్నిటికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ

పోలవరం నిర్వాసితులకు దశలతో నిమిత్తం లేకుండా 2022 వరదలు ప్రాతిపదికగా మునిగిపోయిన గ్రామాలు అన్నిటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని, భూమికి భూమి లేదా పరిహారం, కాలనీలలో పటిష్టమైన నాణ్యమైన ఇల్లు, ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కొంతమంది భూస్వాముల అక్రమ ఆక్రమణలో ఉన్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ భూములను వెంటనే గిరిజనులకు స్వాధీనం చేయాలని కోరింది. నిర్వాసిత ప్రజల తరపున సిపిఎం నిలబడి పోరాడుతుందని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 12 వేల కోట్లలో అత్యధిక భాగం కాంట్రాక్టర్లకే చెల్లించారని వివరించింది. అవినీతిపై విచారణ జరపాలని కోరింది.

అనవసరపు భూసేకరణ ఆపాలి

భూ సమీకరణ సేకరణలు పారిశ్రామిక అభివద్ధి పేరుతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వం బలవంతపు భూసేకరణకు పాల్పడుతోందని, ఇప్పటికే 32 కేంద్రాలలో ప్రజలు ప్రతిఘటిస్తున్నారని తెలిపింది. గ్రామసభలు నిర్వహించకుండానే సేకరణ చేస్తున్నారని, ఉద్దానం, నక్కపల్లి, కరేడు తదితర అనేక ప్రాంతాల్లో ప్రజలు ప్రత్యక్ష ఆందోళన చేస్తున్నారని తెలిపింది.

ఇప్పటికైనా ప్రభుత్వం అనవసరపు భూసేకరణ ఆపి సేకరించిన భూములలో పారిశ్రామిక అభివద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండు చేసింది.

పెన్షన్ నిరాకరించడం అన్యాయం

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వికలాంగులకు పెన్షన్ పెంచి లబ్ధిదారుల సంఖ్యకు కోతపెట్టిందని, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి తెలిపిన వివరాల ప్రకారమే పరిశీలించిన 4.5 లక్షల మంది పింఛనుదారులలో లక్షమంది పింఛనుకు అనర్హులని తెలిచినట్లు చెప్పారని, అంటే రాష్ట్రంలో 20 - 25 శాతం మంది పెన్షన్ కోల్పోతారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గం పేర్కొంది. దీనిపై అనేక చోట్ల వికలాంగులు ఆందోళనలకు పూనుకుంటున్నారు. సాంకేతిక కారణాలు చూపి పెన్షన్ నిరాకరించడం అన్యాయమని తెలిపారు. అర్హులైన వికలాంగులు అందరికీ పెన్షన్ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) ఆధ్వర్యంలో ఆగస్టు 25న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాకు మద్దతు తెలిపింది.

విద్యార్థి సంఘాల ప్రవేశ నిరాకరణ అప్రజాస్వామికం

విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాల ప్రవేశం నిరాకరణ అప్రజాస్వామికమని, బయట వారు రాకూడదనే పేరుతో విద్యార్థులకు సంఘాలు పెట్టుకుని హక్కు లేకుండా చేయడం విద్యార్థి సంఘాలను అనుమతించకపోవడం సరైనది కాదని పేర్కొంది. ఈ జిఓని ఉపసంహరించుకోవాలని విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు సిపిఎం మద్దతు ప్రకటించింది.

మహిళలపట్ల అధికార ఎమ్మెల్యేల తీరుకు ఖండన

మహిళల పట్ల కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేల అనుచిత వ్యాఖ్యలను సిపిఎం తీవ్రంగా ఖండించింది. అనంతపురం, ఆముదాలవలస ఎమ్మెల్యేలు మహిళలను కించపరుస్తూ మాట్లాడటం పట్ల వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

శ్రీశైలంలో అటవీ కార్మికులపై ఎమ్మెల్యే దాడిని సిపిఎం ఖండించింది. ఎమ్మెల్యేపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా కఠినంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి ప్రత్యేకించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి విజ్ఞప్తి చేసింది.

నేడు డిఎస్సి మెరిట్ జాబితా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకోసం నిర్వహించిన డిఎస్సి మెరిట్ జాబితా శుక్రవారం విడుదల కానుంది. స్పోర్ట్స్ కోటా మెరిట్ జాబితా పూర్తి అయిన నేపథ్యంలో మెరిట్ జాబి విడుదల చేయడానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు మెగా డిఎస్సి కన్వీనర్-2025 ఎంవి కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మెరిట్ లిస్ట్ జాబితా డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు జిల్లా విద్యాధికారి వెబ్‌సైట్లలో పొందుపర్చనున్నట్లు తెలిపారు. వివిధ కేటగిరీలకు సంబంధించిన పోస్టుల నియామక ప్రక్రియలో భాగంగా 'జోన్ ఆఫ్ కాన్సిడరేషన్' లోకి వచ్చిన అభ్యర్థులకు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్ అందిస్తామని పేర్కొన్నారు. ఆ అభ్యర్థులు మాత్రమే సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు కుల ధ్రువీకరణ పత్రం, గజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్లు జెరాక్స్ కాపీలు, 5 పాస్ పోర్టు సైజు ఫోటోలతో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

వెరిఫికేషన్‌కు హాజరు కావడానికి మునుపే సంబంధిత సర్టిఫికేట్లను వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా అప్ లోడ్ చేయాలని తెలిపారు. ఇందుకు సంబంధించిన చెక్ లిస్ట్ డీఎస్సీ వెబ్సైటులో అందుబాటులో ఉంటుందన్నారు. ఇందులో విఫలమైతే తదుపరి అభ్యర్థికి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. డిఎస్సీకి సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వచ్చే కథనాలను, వదంతులను నమ్మవద్దని సూచించారు

పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్లపై తీర్పు వాయిదా

ప్రజాశక్తి - అమరావతి

టిడిపి నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావుల హత్య కేసులో తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ వైసిపికి చెందిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డి వేసిన పిటిషన్లపై తీర్పును హైకోర్టు వాయిదా వేసింది.

'కెడబ్ల్యుడిటి-2'పై మరిన్ని సవరణలు జరగొచ్చు

- కర్ణాటక ఎంపీ బసవరాజ్ బొమ్మై ప్రశ్నకు కేంద్రం సమాధానం

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

కృష్ణా నదీ జల వివాద ట్రిబ్యునల్(కెడబ్ల్యుడిటి)-2 అవార్డులో రాష్ట్రాల అభ్యర్థన మేరకు భవిష్యత్తులో మరిన్ని సవరణలు జరగొచ్చని కేంద్రం ప్రభుత్వం అభిప్రాయపడింది. గతంలో ట్రిబ్యూనల్ నిర్దిష్ట సమయం ముగిసిన తరువాత కేటాయింపులను కాలానుగుణంగా సమీక్షించాలని భాగస్వామ్య రాష్ట్రాలు కోరినందున ఈ మార్పులు ఉండొచ్చని పేర్కొంది. ఈ మేరకు ఎంపీ, కర్ణాటక మాజీ సిఎం బసవరాజ్ బొమ్మై గురువారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషన్ చౌదరి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. 2010 డిసెంబర్‌లో అంతరాష్ట్ర నదీ జల వివాదాల చట్టం-1956 సెక్షన్ 5(2) ప్రకారం కెడబ్ల్యుడిటి-2 తన నివేదిక, నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిందని తెలిపారు. ఆ తరువాత కేంద్రం, కృష్ణా బేసిన్‌లోని భాగస్వామ్య రాష్ట్రాలు చట్టంలోని సెక్షన్ 5(3) కింద ట్రిబ్యునల్‌ను మరింత వివరణ కోరిందన్నారు. దీనికి స్పందిస్తూ 2013 నవంబర్ 29న అప్పటి ఉమ్మడి ఎపి, మహారాష్ట్ర, కర్ణాటక మధ్య కెడబ్ల్యుడిటి-2 నీటి కేటాయింపులను సిఫార్సు చేసిందన్నారు. ఈలోపు 2010 రిపోర్ట్‌ను ఉమ్మడి ఎపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసిందన్నారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ కెడబ్ల్యుడిటి నిర్ణయాన్ని చట్టంలోని సెక్షన్ 6(1) ప్రకారం అధికారిక గెజిట్‌లో ప్రచురించరాదని స్టే విధించిందని పేర్కొన్నారు. అందువల్ల 2013లో కెడబ్ల్యుడిటి ఆవార్డ్‌ను వెల్లడించడం సాధ్యంకాలేదన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 89కు సంబంధించిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ పరిష్కారానికి కృష్ణా నదీ జలాల వివాద ట్రిబ్యునల్-2 ప్రయత్నిస్తోందని మంత్రి సమాధానంలో పొందుపరిచారు. అందుకోసమే ట్రిబ్యునల్ కాల పరిమితిని మరో ఏడాది పొడిగించినట్లు కేంద్ర మంత్రి వివరించారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి వచ్చే ఏడాది ఆగస్టు వరకు కాల పరిమితిని పొడిగిస్తూ గత నెలలోనే నోటిఫికేషన్ జారీ చేసినట్లు వెల్లడించారు.

రెవెన్యూ శాఖకు రెండు స్కోచ్ అవార్డులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర రెవెన్యూ శాఖ రెండు విభాగాల్లో ఈ ఏడాది స్కోచ్ అవార్డులను కైవసం చేసుకుంది. ఆన్‌లైన్ కోర్టు మేనేజ్మెంట్ సిస్టమ్ (ఒఆర్‌సిఎంఎస్), రీ సర్వే 2.0కు ఈ అవార్డులు లభించినట్లు ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 20న ఢిల్లీలో జరిగే స్కోచ్ సమ్మిట్‌లో ఈ అవార్డుల ప్రదానం జరుగుతుందని పేర్కొన్నారు. ఒఆర్‌సిఎంఎస్‌ను ప్రారంభించి రెవెన్యూ కోర్టు వ్యవహారాలను డిజిటలైజ్ చేసి కేసుల పరిష్కారంలో పారదర్శకత, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మరోవైపు తప్పులకు ఆస్కారం లేకుండా రీ సర్వే 2.0ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో 2.80 లక్షల వినతులు వచ్చాయని, వీటన్నింటిని పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి 250 ఎకరాలను ఒక బ్లాక్‌గా విభజించి ఒక్కో బ్లాక్‌కు ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్ఒ, విఆర్ఎలను ఇచ్చామని వెల్లడించారు. 2027 డిసెంబరు నాటికి రీసర్వే 2.0ను పూర్తి చేస్తామని తెలిపారు.

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న బాలసుబ్రమణ్యం, సత్యాజీ తదితరులు

మార్క్సిస్టు కోణంలో సమగ్ర సాహిత్యం

- రచయిత తెలకపల్లి రచించిన ఆరు పుస్తకాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మార్క్సిస్టు కోణంలో సమగ్ర సాహిత్యం రచించడం తెలకపల్లి రవికి సొంతమని పలువురు వక్తలు కొనియాడారు. ఒంగోలు పుస్తక మహోత్సవంలో ప్రముఖ రచయిత తెలకపల్లి రవి రచించిన రచనల పరిచయ సభ జరిగింది. ప్రజాశక్తి బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌వి బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సభలో శాసనమండలి మాజీ సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ... పుస్తకాలకు పాఠకులు కరువైన దుర్భిక్ష పరిస్థితి అలముకుంటున్న తరుణంలో ఒకేసారి ఆరు పుస్తకాలు ఆవిష్కరణ చేపట్టడం తెలకపల్లి రవికి, ప్రచురించిన ప్రజాశక్తి పబ్లిషర్స్‌కు మాత్రమే సాధ్యమన్నారు. ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ మాట్లాడుతూ... ఎన్నో అనువాద గ్రంథాలు మొదలు, రాజకీయ, సామాజిక, సాహిత్య రంగాలకు చెందిన అనేక గ్రంథాలను మార్క్సిస్టు కోణంలో రాసిన వ్యక్తిగా తెలకపల్లి రవి పేరు గడించారని కొనియాడారు. జాషువా సాహిత్య వేదిక నాయకులు జి నారాయణరావు, సాహితీ స్రవంతి వేదిక కన్వీనర్ సత్యరాజన్, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు దశరథ, ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ లక్ష్మయ్య మాట్లాడారు. తొలుత రవి రాసిన 'ఆశయపథం', 'అభద్ర', 'సజీవం', 'ప్రజాగానం', 'మీరే ప్రేరణ- మీరే సాధన', 'నేనెప్పుడూ కమ్యూనిజానికే సొంతం' పుస్తకాలను సభలో ఆవిష్కరించారు.

స్పృహ కలిగించే పుస్తకాలు చదవాలి : ఆలపాటి

పుస్తక మహోత్సవం ఏడోరోజున ఎపి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విజ్ఞానం పెంచే, సామాజిక స్పృహ కలిగించే పుస్తకాలు తప్పనిసరిగా చదవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ మనోహర్ నాయుడు పాల్గొన్నారు.

అటవీ శాఖ సిబ్బందిపై దాడి విషయంలో శ్రీశైలం ఎమ్మెల్యేపై కేసు నమోదు

ప్రజాశక్తి- శ్రీశైలం ప్రాజెక్టు

అటవీ శాఖ సిబ్బంది ఫిర్యాదు మేరకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిపై శ్రీశైలం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైంది. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కార్యక్రమానికి వస్తున్న సందర్భంలో శిఖరం చెక్‌పోస్ట్ వద్ద అటవీ శాఖ సిబ్బందికి, ఎమ్మెల్యేకు మంగళవారం రాత్రి వాగ్వివాదం జరిగింది. నిబంధనల ప్రకారం ఈ చెక్ పోస్టును రాత్రి తొమ్మిది గంటలకు మూసివేస్తారు. ఎమ్మెల్యే వచ్చే సరికి దాదాపు రాత్రి పది గంటలు అవడంతో ఈ చెక్ పోస్టు మూసి ఉంది. చెక్ పోస్టు తెరిచి తనకు దారి ఇవ్వాలని ఎమ్మెల్యే బీభత్సం సృష్టించారు. ఇందుకు నిబంధనలు అనుమతించవని అటవీ శాఖ సిబ్బంది చెప్తున్నా పట్టించుకోకుండా వారిపై దాడి చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురం రెక్కటి అటవీ శాఖ రేంజ్‌కు చెందిన వాహన డ్రైవర్ కరీముల్లాపై చేయిచేసుకున్నారు. అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి రామ్‌నాయక్, ఇన్‌ఛార్జి సెక్షన్ అధికారి మోహన్‌కుమార్, బీట్ అధికారి గురువయ్యలను దుర్భాషలాడారు. మరో ఇద్దరి సిబ్బందిని ఎమ్మెల్యే తన వాహనంలో ఎక్కించుకుపోయి దాడి చేశారు. ఈ మేరకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు శ్రీశైలం వన్‌టౌన్ సిఐ ప్రసాదరావు తెలిపారు. ఏయే సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్న విషయాన్ని చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకోండి

- ఈడేపల్లి వైసిపి భవన నిర్మాణంపై హైకోర్టు

ప్రజాశక్తి - అమరావతి

మచిలీపట్నం వైసిపి భవన నిర్మాణ విషయంలో కఠిన చర్యలు తీసుకోరాదన్న గత ఉత్తర్వులను హైకోర్టు మరోసారి పొడిగించింది. బిల్డింగ్ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం మరోసారి భౌతికంగా దరఖాస్తు చేసుకోవాలని వైసిపి కృష్ణా జిల్లా అధ్యక్షులు పేర్ని నానిని ఆదేశించింది.

విచారణను వచ్చేనెల నాలుగో తేదీకి వాయిదా వేస్తూ జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గురువారం ఆదేశాలను జారీ చేశారు. మచిలీపట్నంలోని ఈడేపల్లిలో కట్టిన వైసిపి భవనానికి అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ ఎసిఎస్ బోస్ ప్రతివాదన చేస్తూ, కౌంటర్ దాఖలు చేశామన్నారు. దీంతో విచారణ వాయిదా పడింది.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామంలోకి చేరిన వరద నీరు

వేలేరుపాడు నుంచి రుద్రమకోట, రేపాక గొమ్ము వెళ్లే ప్రధాన రహదారిపై చేరిన వరద నీరు

ఉధృతంగా గోదావరి

- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక
- భయం గుప్పిట్లో విలీన మండలాలు
- పంటు ప్రయాణాలు నిలిపివేత

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎగువ ప్రాంతాల నుంచి వస్తోన్న వరదతో గోదావరి ఉరకలేస్తోంది. భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తోంది. ప్రస్తుతం 52.10 అడుగుల నీటిమట్టం నమోదైంది. నీటిమట్టం 53 అడుగులకు చేరుకుంటే అధికారులు మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద 12.90 అడుగుల నీటిమట్టం నమోదైంది. 175 గేట్లు ఎత్తి 11,51,758 లక్షల క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. నీటి ప్రవాహం 13.75 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు.

పోలవరానికి 11.09 లక్షల క్యూసెక్కులు

పోలవరం ప్రాజెక్టులోకి అదనంగా వస్తున్న 11,09,220 క్యూసెక్కుల జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 33.160 మీటర్లు, స్పిల్ వే దిగువన 24.730 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్ ఎగువన 34 మీటర్లు, దిగువ కాఫర్ డ్యామ్ దిగువన 24.100 మీటర్లు, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య 16.020 మీటర్ల నీటిమట్టం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

వశిష్ట గోదావరికి వరద

పశ్చిమగోదావరి జిల్లాలో వశిష్ట గోదావరి ఉగ్రరూపం దాలుస్తోంది. ఆచంట మండలంలోని పెద్దమల్లం పంచాయతీ పరిధి ఆనగార్లంక, పెదమల్లం లంక, కోడేరు పంచాయతీ పరిధి పల్లెపాలెం, అయోధ్యలంక పంచాయతీ పరిధి పుచ్చలంక, అయోధ్య లంక, మర్రిమూల, పెద్దపేట గ్రామాల్లో వరద ఏ క్షణమైనా ప్రవేశించే అవకాశం ఉంది. ఇప్పటికే లంక గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మరో మూడు అడుగుల మేర పెరిగితే లంకలోకి వరద నీరు ప్రవహించే అవకాశం ఉంది. నరసాపురంలో నరసాపురం- అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సఖినేటిపల్లి మధ్య పంటు రాకపోకలు నిలిపివేశారు.

లంకలను తాకిన వరద

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి దిగువకు 11.51 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమలో గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని లంకలను వరద నీరు తాకింది. అల్లవరం మండలం బోడసకుర్రు పాలెం గ్రామంలోకి వరద ప్రవేశించింది. పి.గన్నవరం మండలంలో కనకాయిలంక కాజ్‌వే, అయినవిల్లి మండలంలో ఎదురుబిడెం కాజ్‌వేపైకి వరద నీరు చేరింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. సఖినేటిపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మధ్య పంటు ప్రయాణాలను అధికారులు నిలిపేశారు.

విలీన మండలాల్లో జెసి, జాయింట్ కలెక్టర్ పర్యటన

ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో వాగులు ఉప్పొంగి కాజ్‌వేలు నీట మునగడంతో సుమారు 25 గ్రామాలకు, కుక్కునూరు మండలంలో 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కౌండిన్యముక్తి గ్రామంలోని 40 కుటుంబాలను మర్రిపాడులోని పునరావాస కాలనీకి తరలించే ఏర్పాట్లు చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి ఆదేశించారు. ఇప్పటికే బూర్గంపాడు-సారపాక మధ్య ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరడంతో కుక్కునూరు-భద్రాచలం మధ్య రాకపోకలు నిలిచాయి. వేలేరుపాడు మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పర్యటించారు. కూనవరం, విఆర్‌పురం, చింతూరు మండలాల్లో ఇప్పటికే అనేక గ్రామాలు ముంపునకు గురికావడంతోపాటు ప్రధాన రహదారి పైకి నీరు వచ్చింది. చింతూరు చెట్టి జాతీయ రహదారి సైతం ముంపునకు గురికావడంతో అంతర్రాష్ట్ర రహదారిని మూసివేశారు. విఆర్‌పురం మండలంలోని అనేక గ్రామాలను గోదావరి వరద చుట్టుముట్టడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.

ప్రకాశం బ్యారేజీకి 5.14 లక్షల క్యూసెక్కులు

కృష్ణా నది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతోంది. యథావిధిగా పది గేట్లను 18 అడుగుల మేర ఎత్తి దిగువకు 4,20,370 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్‌కు 4.32 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు 26 గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు 4.28 లక్షల క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 4.13 లక్షల క్యూసెక్కులు విడిచిపెడుతున్నారు. పులిచింతల, ఖమ్మం, కృష్ణా జిల్లాల నుంచి వచ్చే వరదతో ప్రకాశం బ్యారేజీకి 5.14 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

ట్రిపుల్‌ఐటి విద్యార్థి ఆత్మహత్య

- మంత్రి లోకేష్ ఆరా

నరసింహ నాయుడు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - వేంపల్లె

వైఎస్ఆర్ కడప జిల్లా ఇడుపుల పాయ ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో ఉన్న ఒంగోలు ట్రిపుల్‌ఐటి విద్యార్థి గురువా రం ఆత్మహత్య చేసుకున్నారు. క్యాంపస్ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల మండలం షేర్ మహ్మదాపురం గ్రామానికి చెందిన అప్పలనాయుడు, రాజులమ్మ కుమారుడు నరసింహనాయుడు (17) ఒంగోలు ట్రిపుల్ ఐటిలో పియుసి-2(ఇంటర్ రెండవ)చదువుతు న్నారు. ఇడుపులపాయ క్యాంపస్‌లోని పాపాఘ్ని బాలుర హాస్టల్‌లో ఆయనతో పాటు మరో ఐదుగురు విద్యార్థులకు అధికారులు వసతి కల్పించారు. చదువులో మంచి పట్టు ఉన్నప్పటికీ మనస్తాపానికి గురైన నరసింహనాయుడు గురువారం తెల్లవారుజామున హాస్టల్ బాత్రూంలో ఉరేసుకున్నారు. బాత్రూం నుంచి బయటకు రాకపోవడంతో తోటి విద్యార్థులు సెక్యూరిటీ సిబ్బందికి సమాచారమిచ్చారు. వారు తలుపులు బద్దలుకొట్టి చూడగా కిటికీకి నరసింహనాయుడు వేలాడుతూ ఉన్నారు. హుటాహుటినా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుని తల్లి రాజులమ్మకు సమాచారం ఇచ్చినట్లు ట్రిపుల్ ఐటి డైరెక్టర్ గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ తెలిపారు. ఆమె వస్తే మరిన్ని విషయాలు బయటికి వచ్చే అవకాశం ఉందని డైరెక్టర్ చెప్పారు. ఆర్‌కె వ్యాలీ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విద్యార్థి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థి మృతిపై మంత్రి నారా లోకేష్ ఆరా తీశారు. ట్రిపుల్‌ఐటి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థి మృతి చాలా బాధాకరమని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థి మృతదేహాన్ని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన పరిశీలించారు.

విచారణ కమిటీ ఏర్పాటు

విద్యార్థి ఆత్మహత్య పట్ల ఆర్‌జియుకెటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒంగోలు ట్రిపుల్ ఐటిలో అధికారులు విచారణ చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.

కమిటీ అధికారిగా నూజివీడు ట్రిపుల్ ఐటి క్యాంపస్‌లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎస్.ఎస్.వి.గోపాల్‌రాజును నియమించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లలోని విద్యార్థులను ఘటనపై ఆరా తీశారు. విద్యార్థి మృతికి కారణాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు సమర్పిస్తామని కమిటీ అధికారులు తెలిపారు.

హైదరాబాద్‌లో దారుణం

- ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ మియాపూర్‌లో గురువారం దారుణం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. స్థానిక సిఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా సేడం మండలం రంజోలికి చెందిన ఓ కుటుంబం ఆరేళ్ల కిందట బతుకుదెరువు కోసం హైదరాబాద్ నగరానికి వలస వచ్చింది. మియాపూర్ డివిజన్ మక్తా గ్రామంలో లక్ష్మయ్య (60), వెంకటమ్మ (55) దంపతులు తమ కుమారుడు అనిల్ (40), కోడలు కవిత (38), మనవరాలు అప్పు (2)తో కలసి ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. బుధవారం రాత్రి అందరూ కలిసి భోజనం చేశారు. ఆ సమయంలో ఏం జరిగిందో కానీ గురువారం ఉదయం చూసేసరికి విగత జీవులుగా పడి ఉన్నారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాలను పరిశీలించారు. ముందుగా రెండేళ్ల చిన్నారిని చంపేసి, అనంతరం మిగతా నలుగురు విషం తీసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. వారి మృతికి ఆర్థిక ఇబ్బందులు కారణామా..? లేక ఇతర కారణాలు ఉన్నాయా..? అనే కోణంలో కేసు దర్యాప్తు జరుపుతున్నట్టు సిఐ తెలిపారు.

పిఆర్‌లో 75 సైట్ ఇంజనీర్ల కాంట్రాక్ట్ పొడిగింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న సైట్ ఇంజనీర్ల కాంట్రాక్ట్‌ను ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది.

ఈ మేరకు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంట్రాక్ట్ విధానంలో మొత్తం 75 మంది సైట్ ఇంజనీర్లు పని చేస్తుండగా వీరి కాంట్రాక్ట్‌ను 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31వ తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు తెలిపారు. పిఆర్ ఇఎన్‌సి ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.

కోనసీమలో యూనియన్ విచ్ఛిన్నానికి కుట్ర

- ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ యూనియన్‌ను విచ్ఛిన్నం చేసే కుట్ర కోనసీమ జిల్లాలో జరుగుతుందని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సిఐటియు అనుబంధం) తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి వరలక్ష్మి, దయా రమాదేవి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.కొంత మంది సిఐటియు అనుబంధ సంఘం అనే పేరుతోని యూనియన్‌ని విచ్ఛిన్నం చేసేటటువంటి విచ్ఛిన్న కార్యక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మధ్యాహ్నభోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా విస్తత స్థాయి సమావేశం ఈ నెల 1 వ తేదీన అమలాపురంలో జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దయా రమాదేవి హాజరయ్యారని తెలిపారు. విస్తత స్థాయి సమావేశంలో 23 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వివరించారు. జిల్లా గౌరవాధ్యక్షురాలుగా కష్ణవేణి, అధ్యక్షురాలుగా బేబి సరోజ, ప్రధాన కార్యదర్శిగా నాగ వరలక్ష్మి, కోశాధికారి వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షులు దుర్గ, కరుణ, కార్యదర్శులు లోవ లక్ష్మి, కె.చిట్టిబాబు, విజయలక్ష్మి, జల్లి సత్యనారాయణ, మంగతాయారు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు.

ఈ సమావేశంలో ఎన్నుకోబడిన కమిటీనే సిఐటియు అనుబంధ సంఘమని స్పష్టం చేశారు. సిఐటియు అనుబంధ మధ్యాహ్న భోజన పథకం పేరుతో మరో కమిటీని వేసి యూనియన్‌ను చీల్చే పద్ధతులు చేస్తున్నారని,అటువంటి వారికి సిఐటియుకి సంబంధం లేదని తెలిపారు.ఆగస్టు 1 వ తేదీన ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీయే సిఐటియు అనుబంధ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ అని రాష్ట్ర కమిటీ ప్రకటించారు.

ఇరు గ్రూపులను అడ్డుకుంటున్న పోలీసులు

మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఇల్లు ముట్టడి

- లీజు సొమ్ము చెల్లించాలని కొల్లేరు ప్రజల ఆందోళన
- పరస్పర ఆరోపణలు, తోపులాటలు

ప్రజాశక్తి - దెందులూరు

చేపల చెరువుల లీజు బకాయిలు చెల్లించాలని కోరుతూ ఏలూరు జిల్లా దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఇంటిని కొల్లేరు గ్రామాల ప్రజలు ముట్టడించారు. 2019-24 మధ్య ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో తమకు చెందిన చెరువులను లీజులకు తీసుకుని, ఇప్పటి వరకూ చెల్లించలేదని, రూ.ఎనిమిది కోట్ల వరకు తమకు బకాయి సొమ్ము రావాల్సి ఉంటుందని శ్రీపర్రు, ప్రత్తికొళ్ల లంక గ్రామాల ప్రజలు వాపోయారు. గతంలోనూ వంటావార్పు కార్యక్రమాలు చేపట్టామని, బకాయి సొమ్ము చెల్లించకపోవడంతో గురువారం ఇంటిని ముట్టడించామని తెలిపారు. దీంతో కొండలరావుపాలెంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అబ్బయ్య చౌదరికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో కార్మికులు పామాయిల్ గెలలు కొస్తుండడంతో ఆందోళనకారులు వాటిని అడ్డుకున్నారు. అభిమానులు, వైసిపి శ్రేణులతో కలిసి వ్యవసాయ క్షేత్రంలోకి అబ్బయ్యచౌదరి వెళ్లారు. పోలీసులు భారీ ఎత్తున అక్కడికి చేరుకుని ఇరుగ్రూపులను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో తోపులాటలు చోటు చేసుకున్నాయి. లీజులు ఇవ్వాలన్నట్టు ఆధారాలు తీసుకొస్తే అప్పుడు లీజు ఇస్తానని, రాజకీయ కారణాలతో దుర్మార్గంగా, దౌర్జన్యంగా తమ పొలంలోకి వచ్చి పనులను అడ్డుకునే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోబోమని అబ్బయ్య చౌదరి హెచ్చరించారు. 41 పామాయిల్ చెట్లు, 35 గంధం చెట్లు, 25 చెట్లు మాయం చేశారని, ఎవరు ఎంత భయపెట్టినా భయపడబోమన్నారు. ఆందోళనకారులపై ఎస్‌పికి అబ్బయ్యచౌదరి ఫిర్యాదు చేశారు.

టీచర్ మందలించిందని.. గురుకుల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-కంభం (ప్రకాశం జిల్లా)

అందరి ముందూ టీచర్ మందలించారని మనస్తాపం చెందిన గురుకుల విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించిన ఘటన ప్రకాశం జిల్లా కంభంలోని గురుకుల పాఠశాలలో గురువారం చోటు చేసుకుంది. కంభంలోని గురుకుల పాఠశాలలో స్టడీ అవర్‌లో ప్రాజెక్టు వర్క్ సరిగ్గా చేయలేదని ఓ విద్యార్థినిని బయాలజీ టీచర్ మందలించారు.

అందరి ముందూ టీచర్ మందలించారని విద్యార్థినిని తీవ్ర మనస్తాపానికి గురై పాఠశాల బాత్రూంలోకి వెళ్లి టాయిలెట్లు క్లీన్ చేసే లైజల్ తాగింది. బాలిక అస్వస్థతకు గురవడంతో సిబ్బంది వెంటనే కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం విద్యార్థినిని మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం విద్యార్థినికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

అనిశ్చితిలో భారత ఎగుమతులు

- కీలక దేశాలకు తగ్గిన సరుకుల సరఫరా

న్యూఢిల్లీ : అంతర్జాతీయ అనిశ్చితులు, అమెరికా సుంకాలతో భారత ఎగుమతులకు గడ్డుకాలం మొదలయ్యింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 ఏప్రిల్ ఉంచి జులై కాలంలో 20 కీలక దేశాల్లో 8 దేశాల ఎగుమతుల్లో ప్రతికూలత చోటు చేసుకుంది. భారత్ నుంచి అత్యధికంగా నెదర్లాండ్స్‌కు 21.2 శాతం ఎగుమతులు పడిపోయాయి. బ్రిటన్‌కు చేసే ఎగుమతులు 11.2 శాతం పతనమయ్యాయి. సింగపూర్‌కు ఎగుమతుల్లో 11.8 శాతం, సౌదీ అరేబియా 11.8 శాతం, సౌత్ ఆఫ్రికా 16.3 శాతం, ఇటలీ 9.2 శాతం, ఫ్రాన్స్‌కు 17.3 శాతం, మలేషియాకు 28.8 శాతం చొప్పున భారత ఎగుమతులు క్షీణించాయి. మరోవైపు అమెరికా అధిక టారిఫ్‌ల ఆందోళనల నేపథ్యంలో ఆ దేశానికి ముందు జాగ్రత్తగా భారీగా ఎగుమతులు జరిగాయి. గతేడాదితో పోల్చితే గడిచిన ఏప్రిల్, జులై కాలంలో 22 శాతం పెరిగాయి. భారత్ అమెరికాకు ఎగుమతులు బలంగా ఉన్నాయి. అమెరికన్ కొనుగోలుదారులు సుంకాలను తప్పించుకోవడానికి ముందస్తు కొనుగోళ్ల ఇన్వెంటరీ వల్ల యుఎస్‌కు ఎగుమతులు పెరిగాయి. ఆగస్టు 27 తర్వాత 50 శాతం అధిక టారిఫ్‌లు అమల్లోకి వచ్చిన తర్వాత భారీగా ఎగుమతులు పడిపోనున్నాయి. ట్రంప్ విధించిన అధిక సుంకాలు 48.2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.4 లక్షల కోట్ల) విలువైన భారత ఎగుమతులపై ప్రతికూలత నెలకొందని కేంద్ర వాణిజ్య శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఇటీవల పేర్కొన్నారు.

శృతిమించిన కూటమి ఎమ్మెల్యేల అరాచకాలు

- మాజీ మంత్రి సాకే శైలజానాథ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కూటమి ఎమ్మెల్యేల అరాచకాలు శృతిమించాయని, అయినా ఒక్కరిపైనా కేసు నమోదు కావడం లేదని మాజీ మంత్రి వైసిపి నేత సాకే శైలజానాథ్ విమర్శించారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అరాచకాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలకు చంద్రబాబు వంతపా డుతున్నారని అన్నారు. దీంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, మహిళలు, ఉద్యోగులు ప్రతిపక్ష నాయకులపై దాడులు యథేశ్చగా సాగుతున్నాయని పేర్కొన్నారు. 14 నెలల పాలనలో దాడులు, దౌర్జన్యాలతో సుపరిపాలన అనే అర్థాన్నే మార్చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎక్కడా పరిపాలన సాగడం లేదని పేర్కొన్నారు. వ్యవస్థలను ప్రణాళికాబద్ధంగా నాశనం చేస్తున్నారని విమర్శించారు.

టిటిడి ఛైర్మన్ పదవికి మచ్చ : అంబటి

పవిత్రమైన శ్రీవారి క్షేత్రంలో ఉండి బిఆర్ నాయుడు అనకూడని పదాలు వాడుతున్నాడని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఆయన వ్యవహారశైలి ఉందని పేర్కొన్నారు. నూజెన్, ఆర్థోఆయిల్ పేరుతో ప్రజలను వంచించాడని అన్నారు. అలాగే అటవీ సిబ్బందిపై దాడిచేసిన బుడ్డా రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని, అటవీ సిబ్బందిపై దాడిచేస్తే పవన్‌కల్యాణ్‌లో స్పందన లేదని విమర్శించారు. టిడిపి ఎమ్మెల్యేలను కట్టడి చేయలేని అసమర్థతతో చంద్రబాబు నాయుడు ఉన్నారని అన్నారు.

అంతర్‌జిల్లా బదిలీల్లో అందరికీ అవకాశం

- తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయుల అంతర్‌జిల్లా బదిలీల్లో అందరికీ అవకాశం కల్పించాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం కోరింది. కేవలం భార్య, భర్తలు, పరస్పర బదిలీలు మాత్రమే కాకుండా అవసరం ఉన్న ఉపాధ్యాయులందరికీ జిల్లాలు మారే అవకాశం ఉండే విధంగా మార్పులు చేయాలని, క్యాడర్ సీనియారిటీ జీరోగా తీసుకోవాలని విన్నవించింది. 2018లో మాదిరి మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా కార్పొరేషన్‌లో స్పౌజ్ ఉంటే కార్పొరేషన్‌కు బదిలీ అయ్యే అవకాశం కల్పించాలని కోరింది.

సిహెచ్‌సిల్లో వసతుల కల్పనకు రూ.52 కోట్లు

- మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రాష్ట్రంలోని 9 సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో (సిహెచ్‌సి) అదనపు వసతుల కల్పనకు రూ.51.75 కోట్ల మంజూరు చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆముదాలవలస, చోడవరం, కంకిపాడు, పొన్నూరు, కనిగిరి, ఉదయగిరి, చెన్నూరు, పత్తికొండ, కళ్యాణదుర్గంలలోని 9 సిహెచ్‌సిల్లో పెరుగుతున్న ఒపికి అనుగుణంగా మౌలిక వసతులు కల్పించనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదనపు వార్డులు, డయాగ్నోస్టిక్ బ్లాక్‌లు, ఒపి బ్లాక్‌లు, ప్రసూతి గదులు, రక్తపరీక్షా కేంద్రాలు, ఆపరేషన్ థియేటర్లు, మార్చురీ సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 173 సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరాల మేరకు మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

ర్యాపిడో మోసపూరిత ప్రకటనలు

- సిసిపిఎ రూ.10 లక్షల జరిమానా

హైదరాబాద్: ప్రముఖ రైడ్ అగ్రిగేటర్ ర్యాపిడో మోసపూరిత ప్రకటనలు చేసిందని కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) గుర్తించింది. ర్యాపిడో మోసపూరిత ప్రకటనలు, అన్యాయ వ్యాపార పద్ధతులకు రూ.10 లక్షల జరిమానా విధిస్తూ సిసిపిఎ నిర్ణయం తీసుకుంది. "ఆటో ఐదు నిమిషాల్లో లేదా రూ.50 పొందండి" ఆఫర్ హామీలో విఫలమైనట్లు సిసిపిఎ ఫిర్యాదులను అందుకుంది. ఆ సంస్థ హామీ ఇచ్చి సర్వీసులను అందించడంలో విఫలమైన వినియోగదారులకు డబ్బు తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఆటో ఐదు నిమిషాల్లో అనే ప్రకటనలు వినియోగదారులను తప్పుదారి పట్టించాయని, నిబంధనలు చిన్న అక్షరాల్లో అస్పష్టంగా ఉన్నాయని గుర్తించినట్లు సిసిపిఎ పేర్కొంది. హామీ డ్రైవర్ల బాధ్యత అని నిబంధనలు చెప్పడం ద్వారా ర్యాపిడో బాధ్యత నుంచి తప్పించుకుంది. ర్యాపిడోపై జూన్ 2024 నుంచి జూలై 2025 వరకు 1,224 ఫిర్యాదులు నమోదయ్యాయి. సేవా లోపాలు, రిఫండ్ లేకపోవడం వంటివి ఉన్నాయి. 120 నగరాల్లో 548 రోజుల పాటు ఈ ప్రకటనలు నడిచాయి. మోసపూరిత ప్రకటనలను నిలిపివేయాలని సిసిపిఎ ఆదేశించింది. ఇలాంటి మోసాలపై వినియోగదారులు 1915 లేదా జాతీయ వినియోగదారుల సహాయ వేదిక ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

గూగుల్‌పేతో ఎల్‌అండ్‌టి ఫైనాన్స్ ఒప్పందం

హైదరాబాద్ : అర్హత కలిగిన వినియోగదారులకు రుణాలు ఇవ్వడానికి వీలుగా గూగుల్‌పేతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటైన ఎల్‌అండ్‌టి ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్‌టిఎఫ్) వెల్లడించింది. ఈ ఒప్పందం ద్వారా గూగుల్ పే వేదిక ద్వారా వ్యక్తిగత రుణాలను జారీ చేయనున్నట్లు తెలిపింది. ఇది వేగవంతమైన, సునాయాసమైన, డిజిటల్ పద్ధతిలో రుణాన్ని మరింత సులభతరం చేయనుందని ఎల్‌టిఎఫ్ సిఇఒ, ఎండి సుదీప్త రాయ్ తెలిపారు. సమర్థవంతమైన వినియోగదారు అంచనాలకు సరిగ్గా సరిపోయే పంపిణీ మోడల్‌ను ఎంచుకుంటున్నామన్నారు.

లెక్సస్ ఎన్‌ఎక్స్ 350 హెచ్ విడుదల



న్యూఢిల్లీ : లగ్జరీ కార్ల తయారీ కంపెనీ లెక్సస్ ఇండియా కొత్తగా భారత మార్కెట్లోకి ఎన్‌ఎక్స్ 350 హెచ్ లగ్జరీ ఎస్‌యువిని విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.68.02 లక్షలుగా నిర్ణయించింది. "కొత్త ఎన్‌ఎక్స్ భారత మార్కెట్‌లో విలాసవంతమైన అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. శైలి, సౌకర్యం, ఆవిష్కరణలను సమన్వయం చేస్తుంది.' లెక్సస్ ఇండియా ప్రెసిడెంట్ హికరు ఇకెచి పేర్కొన్నారు.

రూపాయి విలువ పతనం

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ రోజు రోజుకు అగాథంలోకి పడిపోతోంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందం అనిశ్చితికి తోడు దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ మరింత ఒత్తిడికి గురి అవుతోంది. గురువారం ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 18 పైసలు క్షీణించి 87.25కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్సేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 87.04 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 87.27 కనిష్టాన్ని తాకింది. ముడి చమురు బ్యారెల్ ధర 0.90 శాతం శాతం పెరిగి 67.44 వద్ద ముగిసింది.

'డిజి లక్ష్మీ' అమలుకు కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'డిజి లక్ష్మీ' పథకం అమలులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం కామన్ సర్వీసు సెంటర్లు (సిఎస్‌సి) ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఎటిఓఎం కియోస్కులు, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌ల సేకరణ కోసం ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి మెప్మా ఎండి తేజ్ భరత్ చైర్మన్‌గా, ఎఎండి నాగ వెంకటేశ్వరరావు మెంబర్ కన్వీనర్‌గా, సిడిఎంఎ అదనపు డైరెక్టర్ అనురాధ, సిఎస్‌షి డిజిఎం వై.రవికుమార్, ఎపిటిఎస్ మేనేజర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎపిజిబి జిఎం దయాకర్‌బాబు, ఎపిటిడ్కో ఎండి జిఎం (అడ్మిన్) శారదా దేవి, ఎస్‌ఎల్‌బిసి కోఆర్డినేటర్ దాస్యం శ్రీనివాస్, శ్రీకాకుళం, అనంతరపురం జిల్లా అర్బన్ సమాఖ్య ప్రతినిధులు బి.నాగలక్ష్మి, . ఎ.లక్ష్మీదేవి తదితరులు సభ్యులుగా ఉన్నారు. ఈ పథకానికి గతంలో జారీ చేసిన నియమనిబంధనల్లో సవరణ చేస్తే మరో ఉత్తర్వు జారీ చేశారు. వివాహ స్థితిపై ఎటువంటి అడ్డంకులు లేవని, స్థానికంగా నివసిస్తూ ఉండాలని, వయో పరిమితి 18 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలని, పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని (గ్రాడ్యుయేట్‌లకు ప్రాధాన్యత నిబంధనల్లో సవరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంపాదకీయం

కక్షా కాంక్ష!

పక్కదోవ పట్టించే వక్ర రాజకీయాలకు పెట్టింది పేరైన బిజెపి - ఓట్ల చోరీ అంశంపై నుంచి దేశ ప్రజల దృష్టిని మళ్లించటానికి పార్లమెంటును వేదికగా వాడుకుంటోంది. అసలు ఎజెండాలోనే లేని మూడు కీలకమైన బిల్లులను హోంమంత్రి అమిత్ షా బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 30 రోజుల పాటు జైల్లో ఉన్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు 31వ రోజుకు పదవిని ఆటోమేటిగ్గా కోల్పోతారన్నది ఈ బిల్లులోని కీలకాంశం. 130వ రాజ్యాంగ సవరణ ద్వారా జమ్మూ కాశ్మీర్, కేంద్ర పాలిత ప్రాంతాలు సహా దేశమంతటా దీనిని వర్తింపజేయాలన్నది మోడీ సర్కారు ఉద్దేశం. ఈ బిల్లులను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తమకు ఇష్టం లేని రాష్ట్ర ప్రభుత్వాలను ఇరకాటంలో పెట్టటానికే మోడీ ప్రభుత్వం ఈ బిల్లులను ఆకస్మికంగా తెర మీదికి తెచ్చిందని తీవ్రంగా విమర్శించాయి. దర్యాప్తు సంస్థలు మొత్తాన్ని తమ జేబుసంస్థలుగా మార్చేసి, దేశవ్యాప్తంగా సాగించిన, సాగిస్తున్న బెదిరింపులు, అణచివేత ఉదంతాలను ఉదాహరణలుగా ఎత్తి చూపాయి. ఈ బిల్లులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి భిన్నంగా ఉన్నాయని, చట్టరూపు దాలిస్తే అధికార బిజెపి చేతిలో అదనపు ఆయుధాలుగా దుర్వినియోగమవుతాయని పేర్కొన్నాయి.

తీవ్ర నిందారోపణలకు గురైనప్పుడు, ప్రమాద నివారణలో వైఫల్యం చెందారనే భావన ఉత్పన్నమైనప్పుడు ప్రజాప్రతినిధులు అందుకు నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేసే ఆనవాయితీ ఉంది. తక్షణం పదవిలోంచి తప్పుకున్న వాళ్లున్నారు. ప్రజల నుంచి నిరసనలు వ్యక్తమైనా పదవిని పట్టుకొని వేళ్లాడినవారూ ఉన్నారు. అయితే, అది ఒక విధానంగా కాక సందర్భాలను బట్టి వ్యవహరించటం ఆయా ప్రభుత్వాల వైఖరిపై ఆధారపడి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కక్షపూరితంగా వ్యవహరించినప్పుడు కేసుల నమోదు, అరెస్టులు ఎంత త్వరగా జరుగుతాయో; అనుకూలంగా మారినప్పుడు దర్యాప్తులు ఎంతగా కొడిగట్టిపోతాయో దేశ ప్రజలు చూస్తూనే ఉన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ ఈ తంతు బహిరంగంగా జరుగుతూనే ఉంది. ప్రశ్నించేవారిని ఉపా చట్టం కింద ఏ విచారణా లేకుండానే జైళ్లలో నిర్బంధించటం, దేశద్రోహం కేసులతో వేధించటం నడుస్తోంది. బ్రిటీషు పాలకులు వదిలిపోయిన పీడక చట్టాలకు కొత్త కోరలు మొలిపించి మరీ అమలు చేస్తోంది. ప్రతిపక్షాల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలపై గవర్నర్ల ద్వారా అప్రజాస్వామికంగా కర్ర పెత్తనం చెలాయించజూస్తోంది. సిబిఐ, ఇడి, ఎలక్షన్ కమిషన్ వంటి సంస్థలు కేంద్రం చేతిలో కీలుబొమ్మలై స్వతంత్రతను ఎంతగా కోల్పోయాయో దేశం కళ్లారా చూస్తోంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు వివిధ సంస్థల మీద దర్యాప్తు సంస్థలు దాడులు చేయడం, వాటి యజమానులు బిజెపిలో చేరడమో, దానికి దాసోహం అవ్వడమో చేస్తే - కేసులు కొండెక్కి పోవడం మామూలైపోయింది! నిత్యం నీతులు వల్లించే బిజెపి నిస్సిగ్గు రాజకీయం మన సమాఖ్య విధానానికి, రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూనే ఉంది. ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలపై గవర్నర్ల ద్వారా అడ్డగోలు అజమాయిషీ చేయించే దుర్నీతిపై దేశ సర్వోన్నత న్యాయస్థానం ఎప్పటికప్పుడు తలంటుతున్నా - కేంద్రంలోని బిజెపి తలొగ్గటం లేదు. పైగా ప్రత్యక్షంగా ఎదురుదాడికి దిగుతోంది.

నీతి, నిజయితీ, నైతిక విలువల గురించి కాషాయ పరివారం చెప్పే మాటలూ, చేతలూ ఒక గాడిలో సాగవు. 2002లో గుజరాత్ అల్లర్లలో 2 వేల మంది ప్రాణాలు కోల్పోవటానికి అప్పటి ముఖ్యమంత్రి మోడీ ఉద్దేశపూర్వక ఉదాసీనతా, పరోక్ష ప్రేరణా కారణమని తీవ్రమైన విమర్శలు వచ్చినా తనను తాను సమర్థించుకున్నారు తప్ప నైతిక బాధ్యతగా ఒక కన్నీటిబొట్టు కూడా కార్చలేదు. 16 మందిని సజీవ దహనం చేసిన బెస్ట్ బేకరీ కేసులో నిందితులంతా గుజరాత్ కోర్టులో నిర్దోషులుగా విడుదల కావటం, తరువాత సుప్రీంకోర్టు జోక్యంతో ఆ కేసు పునర్విచారణ మహారాష్ట్రకు మారి, నిందితులకు శిక్ష పడడం దేశానికి తెలిసిందే! కేంద్రంలో అధికారంలోకి వచ్చాక బిజెపి నాయకులు ఆరోపణలు ఎదుర్కొన్న కేసులన్నీ వీగిపోయాయి. ఆ పార్టీలో చేరితే అవినీతి మరకలు మాయమైపోతాయనే వ్యంగ్య విమర్శను పరిశీలకులెవరూ కొట్టి పారేయలేరు. 2021లో మూడు నల్లచట్టాలను వ్యతిరేకించే రైతులపై నుంచి బిజెపి మంత్రి కొడుకు కారు నడిపి, నలుగురి మరణానికి కారణమైనా - ఆ మంత్రి ఏ బాధ్యతా తీసుకోలేదు. ఇలాంటి నేపథ్యంలో బిజెపి తీసుకొచ్చే మూడు బిల్లులూ ఎంత వక్ర దృష్టితో, నిరంకుశ ధోరణితో కూడినవో అర్థం చేసుకోవచ్చు. ప్రతిపక్షాలపై కక్షా కాంక్షతో తీసుకొచ్చిన ఈ బిల్లులను ప్రజాస్వామిక వాదులు వ్యతిరేకించాలి. రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే మోడీ పరివారపు దుష్ట తలంపును ఆదిలోనే అడ్డుకోవాలి.

సందర్భం

షోయబుల్లా ఖాన్ 77వ వర్థంతి

పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలమది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని పరిస్థితులు. అయినప్పటికీ తన 'ఇమ్రోజ్' పత్రిక ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన కలం యోధుడు. సత్య ప్రకటన తన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని ధీశాలి. నిజాన్ని నిర్భయంగా రాసి రజాకార్ల చేతిలో బలైన అమరుడు షోయబుల్లాఖాన్.

జననం:12.10.1920

మరణం: 22.8.1948

అంతర్జాతీయం

బొలీవియా ఎన్నికలు

ఇరవై ఏళ్ల సోషలిస్టు ప్రయోగానికి ప్రమాదం

కె. గడ్డెన్న

2006లో ఎవో మొరేల్స్, ఆయన నాయకత్వంలోని మూవ్‌మెంట్ టువార్డ్స్ సోషలిజం (ఎం.ఎ.ఎస్) అధికారంలోకి వచ్చింది. అధ్యక్ష పదవికి మూలవాసీయుడొకరు ఎన్నిక కావడం అదే మొదటిసారి. అప్పటి వరకు అమెరికా, యూరప్ దేశాల నుంచి దిగుమతి అయిన తొత్తులే నిరంకుశంగా దేశాన్నేలారు. మొరేల్స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నూతన రాజ్యాంగాన్ని రూపొందించి బొలీవియాను విభిన్న జాతులతో కూడిన బహుళత్వ దేశంగా ప్రకటించింది. అణగారిన వర్గాలకు విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చింది. మాతా శిశు సంరక్షణ, వృద్ధులకు సామాజిక భద్రత, భూ సంస్కరణలు వంటి పలు ప్రజానుకూల విధానాలు చేపట్టింది. ఆదాయం పెంపు కోసం చమురు, గ్యాస్ ఉత్పత్తిని జాతీయం చేసింది. బ్రెజిల్, అర్జెంటీనా వంటి దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతి చేయడం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించే యత్నం చేసింది. 2018లో 'సెంటర్ ఫర్ ఎకనమిక్, పొలిటికల్ రిసెర్చ్' రిపోర్టు బొలీవియాను అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పేర్కొంది. గత అయిదేళ్లలో పేదరికం 42 శాతం వరకు, అత్యంత దారిద్ర్యం 60 శాతం మేర తగ్గిందని, విదేశీ మారక ద్రవ్య నిల్వలు కూడా పెరిగాయని తెలిపింది.

2019లో అమెరికా ప్రేరేపిత సైనిక కుట్రకు మొరేల్స్ పదవీచ్యుతుడై, అర్జెంటీనాకు ప్రవాసం వెళ్లాడు. ఆ తరువాత జరిగిన కొన్ని పరిణామాలు బొలీవియాను సంక్షోభంలోకి నెట్టాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్, గ్యాస్ ధరలు పడిపోవడం, చమురు నిక్షేపాలు క్షీణించడం, బొలీవియన్లు గ్యాసోలిన్, డీజిల్ కొరత, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో అనేక ఇబ్బందులు పడ్డారు. సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం అప్పులపై ఎక్కువగా ఆధార పడింది. విదేశీ మారక నిల్వలు కూడా తరిగిపోయాయి.

ఈ నేపథ్యంలో దేశాధ్యక్ష పదవికి ఈ నెల 17న జరిగిన ఎన్నికల్లో విజయానికి అవసరమైన 50 శాతానికి పైగా ఓట్లు, లేదా 40 శాతం ఓట్లతో తన సమీప ప్రత్యర్థిపై 10 శాతానికి తగ్గకుండా ఓట్ల ఆధిక్యత సాధించాలన్న మార్క్‌ను ఎవరూ చేరుకోలేకపోవడంతో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ఇద్దరు అభ్యర్థుల మధ్య అక్టోబరు 19న తుది సమరం జరగనుంది. మొదటి రౌండ్ ఎన్నికల్లో 95 శాతం ఓట్లు లెక్కించేసరికి మధ్యేవాద క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి 57 ఏళ్ల రొడ్రిగో పాజ్ పెరీరా 32.1 శాతం ఓట్లతో అగ్ర స్థానంలో నిలవగా, మితవాద నేషనలిస్ట్ డెమొక్రటిక్ యాక్షన్ (ఎ.డి.ఎన్) పార్టీకి చెందిన 65 ఏళ్ల జోర్గె టుటో కిరోగా 26.8 శాతం ఓట్లతో రెండవ స్థానంలో నిలిచాడు. వీరిరువురూ ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధించారు. మొదటి రౌండ్ తరువాత నిష్క్రమించిన వారిలో వ్యాపార దిగ్గజం, మధ్యేవాద పార్టీకి చెందిన 66 ఏళ్ల శామ్యూల్ డొరియా మొదీనా (20 శాతం ఓట్లు), మూవ్‌మెంట్ టువార్డ్స్ సోషలిజం (ఎం.ఎ.ఎస్) పార్టీ నుంచి తప్పుకుని ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగిన 36 ఏళ్ల రొడ్రిగ్జ్ (8.1 శాతం), ఎం.ఎ.ఎస్ తరఫున పోటీ చేసిన 36 ఏళ్ల ఎడ్వర్డో డెల్ కాస్టిలో (3.1 శాతం) ఉన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల్లో మూడు శాతం ఓట్లు సాధించడంలో విఫలమైన పార్టీ చట్టపరమైన గుర్తింపును ఆటోమేటిక్‌గా కోల్పోతుంది. గతసారి ఎన్నికల్లో విజయభేరి మోగించిన ఎం.ఎ.ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో గుర్తింపు రద్దు వేటు నుంచి తృటిలో తప్పించుకుంది. ఎన్నికల సంఘం తిరస్కరించినప్పటికీ అధ్యక్ష ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలని చివరి దాకా యత్నించి విఫలమైన మాజీ అధ్యక్షుడు ఎవో మొరేల్స్ తన అనుచరులకు నోటా తరహాలో బాయ్‌కాట్ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఏ అభ్యర్థి మాకు నచ్చలేదని చెప్పే ఈ బాయ్‌కాట్ ఓట్లు 19.9 శాతం దాకా ఉన్నాయి. అధ్యక్ష ఎన్నికలు రెండో రౌండ్‌కు వెళ్లడం గత ఇరవై ఏళ్లలో ఇదే మొదటిసారి. గతంలో మొరేల్స్, ఆర్సె లు మొదటి రౌండ్‌లోనే 50 శాతానికి పైగా ఓట్లు సాధించారు. గతసారి 55 శాతం మెజార్టీతో విజయం సాధించిన ఆర్సె ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఆయన స్థానంలో కాస్టిలోను ఎం.ఎ.ఎస్ పార్టీ బరిలోకి దింపి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

మొదటి స్థానంలో నిలిచిన రొడ్రిగో పాజ్ పెరీరా విషయానికొస్తే ఎన్నికల ముందు రేటింగ్స్‌లో 3 శాతం ఓట్లతో అట్టడుగున ఉన్న ఆయన ఇప్పుడు 32 శాతం ఓట్లు సాధించి అగ్ర స్థానంలో నిలవడం ఆశ్చర్యం కలిగించింది. పెరీరా తరిజా సిటీ మేయర్‌గా, తరిజా డిపార్టుమెంట్ సెనెటర్‌గా వ్యవహరించాడు. అమెరికాలో చదివాడు. నయా ఉదారవాద విధానాలకు గట్టి సమర్థకుడు. ఆయన తండ్రి జేమ్ పాజ్ జమోరా బొలీవియా రివల్యూషనరీ లెఫ్ట్ మూవ్‌మెంట్‌కు చెందిన ప్రముఖ నాయకుడు, 1989-1993 మధ్య దేశ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు.

రెండో స్థానంలో నిలిచిన ఉపాధ్యక్షుడు జోర్గె ట్యుటో కి రోగా 2001లో అప్పటి నియంత బాజ్నర్ మరణానంతరం స్వల్ప కాలం పాటు దేశ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించాడు. టెక్సాస్‌లో యుజి, డిగ్రీ చదివిన ఈయన లిబ్రే అలయెన్స్ తరఫున అధ్యక్ష ఎన్నికల బరిలోకి దిగాడు.

బొలీవియాలో సోషలిస్టు మూవ్‌మెంట్ (ఎం.ఎ.ఎస్) ఉత్థాన పతనాలకు అమెరికా కుట్రలు వంటి బాహ్య కారణాలతో బాటు ఎవో మొరేల్స్ తప్పిదాలు కూడా ఒక కారణమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. 2019 సైనిక కుట్ర తరువాత ప్రవాసం వెళ్లిన ఆయన 2020 ఎన్నికల్లో ఎం.ఎ.ఎస్ విజయం తరువాత స్వదేశానికి తిరిగి వచ్చాడు. కొద్ది కాలానికే ఆర్సె నాయకత్వంలోని ఎం.ఎ.ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారాడు. రాజ్యాంగ రిఫరెండమ్, ఎలక్టొరల్ కౌన్సిల్, చివరికి సొంత పార్టీ నుంచి వ్యతిరేకత వచ్చినా లెక్కచేయలేదు. 'ఎవో పీపుల్స్' అనే కొత్త పార్టీ పెట్టి తనకు తాను అధ్యక్ష అభ్యర్థిగా ప్రకటించుకున్నాడు. ఎన్నికల్లో పోటీకి అనుమతించకపోవడంతో నోటా తరహా బాయ్‌కాట్ ఓటుకు పిలుపునిచ్చాడు. దీంతో స్థానిక తెగల్లో ఎం.ఎ.ఎస్ పార్టీ పలుకుబడి గణనీయంగా పడిపోయింది.

ఈ ఎన్నికల్లో ధనబలం చాలా పెద్ద పాత్ర పోషించిందని, దీనితోపాటు అమెరికా జోక్యం కూడా పెరిగిందని పెఫియా రాండా పింటో అనే విశ్లేషకుడు పేర్కొన్నాడు. బొలీవియా కుబేరుడు మార్సెలో క్లారే నిర్వహించిన పాత్రే ఇందుకు ఒక చక్కటి ఉదాహరణ అన్నాడు. క్లారే కమ్యూనికేషన్ కమాండ్ సెంటర్, ఫైనాన్స్, స్పోర్ట్స్ వ్యాపారంలో దిట్ట. ఆంద్రోనికా రొడ్రిగ్జ్‌ను పావుగా చేసుకుని క్లారే పెద్ద నాటకమే ఆడాడు. చాలామంది రొడ్రిగ్జ్‌ను మొరేల్స్ రాజకీయ అనుయాయుడుగా భావించారు. క్లారే గత జనవరి 29న సోషల్ మీడియాను వేదికగా చేసుకుని రొడ్రిగ్జ్‌ను ఎం.ఎ.ఎస్ పార్టీ పునరుద్ధారకుడిగా, డెమొక్రటిక్ లెఫ్ట్ లీడర్‌గా చూపే ప్రయత్నం చేశాడు. ఫిబ్రవరి 3న డబ్బులిచ్చి చేయించిన ఒపీనియన్ పోల్స్‌లో రొడ్రిగ్జ్‌కు అందరికంటే మిన్నగా విజయావకాశాలు ఉన్నాయని చెప్పాడు. మార్చి 31న నిర్వహించిన మరో ఒపీనియన్ పోల్స్‌లో రొడ్రిగ్జ్‌కు ప్రజాదరణ 25 శాతం నుండి 41శాతం దాకా పెరిగినట్లు చూపాడు. లూయిజ్ ఆర్సె ప్రభుత్వాన్ని, ఎవో మొరేల్స్‌ను ధిక్కరించి రొడ్రిగ్జ్ ముందుకొచ్చినప్పుడు క్లారే ఆయన్ను ఆకాశానికెత్తేశాడు. మే3న రొడ్రిగ్జ్ స్వతంత్ర అభ్యర్థిగా ప్రకటించుకున్నపుడు క్లారే సోషల్ మీడియా వేదిక నుండి హర్షం వ్యక్తం చేశాడు. రొడ్రిగ్జ్‌తో తనకు మూడేళ్లుగా అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నాడు. రొడ్రిగ్జ్ ప్రతిపక్ష విధ్వంసకుడిగా గాక అవినీతిపరులు, అసమర్థ నాయకులపై తిరగబడిన గొప్ప రాజకీయ నాయకుడిగా ఆయన్ను పొగిడాడు. జులై 24 నాటికి లెఫ్ట్ పూర్తిగా ముక్కలు ముక్కలుగా చీలిపోవడం స్పష్టం కావడంతో క్లారే ప్లేట్ ఫిరాయించాడు. తన ఫేస్‌బుక్‌లో రొడ్రిగ్జ్‌ను ఆర్సే, మొరేల్స్ మనిషిగా చిత్రీకరించాడు. జులై 30 నాటి అప్రూవల్ రేటింగ్‌లో రొడ్రిగ్జ్‌కు 6.1 శాతం మాత్రమే ఉన్నట్లు చూపాడు. పెట్టుబడులు రాకుండా భయపెట్టే శాపగ్రస్త సోషలిస్టుగా ఆయన్ను చిత్రీకరించాడు. క్లారే యత్నాలు నూతన ఎలక్టొరల్ లెఫ్ట్ కోసం కాదు, అతని అసలు లక్ష్యం లెఫ్ట్‌ను నాశనం చేయడమేనని పింటో విశ్లేషించాడు.

మొరేల్స్ ఇప్పుడు రంగం నుంచి అదృశ్యం కావడం, లెఫ్ట్ ముక్కలు ముక్కలై ఉండటంతో లాటిన్ అమెరికాలో స్థానికులు ఆత్మగౌరవం, న్యాయం కోసం మళ్లీ పోరుబాట పట్టక తప్పని పరిస్థితి ఏర్పడింది. పశ్చిమ దేశాలనుండి దిగిన తమ సహచరులకు ఇక్కడి చరిత్ర, సంస్కృతులు ఏం అర్థమవుతాయని బొలీవియన్లు ఆందోళన చెందుతున్నారు. ప్రజల కనీస అవసరాలను పట్టించుకోకుండా వారిని అడుక్కునే స్థితికి నెట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ దేశ శ్రమ సంపదను, వనరులను కొల్లగొట్టడం కోసం కాచుకుని చూస్తున్న విదేశీ రాబందులను తరిమి కొట్టేందుకు అంతా ఐక్యంగా నిలిచి పోరాడడం మినహా మరో మార్గం లేదు.

> **మొరేల్స్ ఇప్పుడు రంగం నుంచి అదృశ్యం కావడం, లెఫ్ట్ ముక్కలు ముక్కలై ఉండటంతో లాటిన్ అమెరికాలో స్థానికులు ఆత్మగౌరవం, న్యాయం కోసం మళ్లీ పోరుబాట పట్టక తప్పని పరిస్థితి ఏర్పడింది. పశ్చిమ దేశాల నుండి దిగిన తమ సహచరులకు ఇక్కడి చరిత్ర, సంస్కృతులు ఏం అర్థమవుతాయని బొలీవియన్లు ఆందోళన చెందుతున్నారు. ప్రజల కనీస అవసరాలను పట్టించుకోకుండా వారిని అడుక్కునే స్థితికి నెట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ దేశ శ్రమ సంపదను, వనరులను కొల్లగొట్టడం కోసం కాచుకుని చూస్తున్న విదేశీ రాబందులను తరిమి కొట్టేందుకు అంతా ఐక్యంగా నిలిచి పోరాడడం మినహా మరో మార్గం లేదు.**

/ వ్యాసకర్త సెల్ : 9490099012 /

మళ్లీ అధర్మమేనా?

- పీపీ

కర్ణాటక ధర్మస్థలంలో దారుణాలు, మానవ మహిళా కంకాళాల అన్వేషణ దేశంలోనే తీవ్ర సంచలనం కలిగించింది. అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవలసి వచ్చింది. సనాతన ధర్మ పరిరక్షకులుగా ఊరేగేవాళ్లు వూరుకున్నా... వామపక్షాలు, మహిళా, ప్రజా సంఘాలు ఆందోళన చేశాయి. ఒకటికి రెండు సిట్‌లను నియమించిన ప్రభుత్వం తవ్వకాల పనిలో పడింది. పదకొండు చోట్ల తవ్వితే ఒకచోటనే అస్తిపంజరం బయటపడిందంటూ తర్వాత సన్నాయి నొక్కులు మొదలైనాయి. ఈ దారుణాలను బయటపెట్టిన మాజీ పారిశుధ్య కార్మికుడి ఉద్దేశాలపై కథనాలు మొదలెట్టారు. హిందూ పుణ్యక్షేత్రమైన మంజునాథ ఆలయం ప్రతిష్టను దెబ్బ తీసే కుట్ర అనీ అసలు ఆ ఆలయం జైన ధర్మకర్తల చేతుల్లో వుండటమేమిటని మరో మీమాంస లేవనెత్తారు. పోలీసు స్టేషన్లలో కేసుల మూసివేత నుంచి చుట్టుపక్కల ఇళ్లలో తప్పిపోయిన వారి గురించిన ఫిర్యాదుల వరకూ ఎన్ని వున్నా అక్కడ పెద్దగా ఏమీ దొరకలేదనే కథలు వ్యాప్తిలో పెట్టారు. సిపిఎం వంటివి గట్టిగా ఈ విషయంపై నిజాలు తేల్చాలని పట్టుపడుతున్నా పాలక పార్టీలు మౌన ముద్ర దాల్చాయి. పాలక పార్టీగా వున్న కాంగ్రెస్ కూడా జంకుతోనే అడుగులు వేసింది. బిజెపి, ఆర్.ఎస్.ఎస్ ల హడావుడి చూసి అదీ వెనక్కు తగ్గుతున్నది. ఇక చివరగా ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ వచ్చిన ఫిర్యాదుపైనే సందేహాలు వెలిబుచ్చడంతో ఇది అధికారిక విధానంగా మారింది. తమ పార్టీ రాజ్యసభ ఎం.పి వీరేంద్ర హెగ్గడే ధర్మకర్త గనక బిజెపి ముందునుంచే వెనక్కు లాగుతున్నది. నెమ్మదిగా ఈ దర్యాప్తుకు తవ్వకాలకు స్వస్తి చెబుతారనే సందేహాల మధ్య ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకీయం రాస్తూ మత రాజకీయాల కోసం మారణహోమం ఆరోపణలను వదలిపెట్టవద్దని హెచ్చరించింది. ఈ క్రమంలో మరెన్ని ఘోరాలు ఏ రూపంలో బయటికి వస్తాయో తేల్చడం అవసరమని పేర్కొంది.

ఐపిఎస్ కు సుప్రీం పాఠం

ఐఎఎస్, ఐపిఎస్ అధికారులుగా వున్నవారు చాలామంది నిబంధనల ప్రకారం పని చేయకుండా అధికారంలో వున్నవారి అడుగులకు మడుగు లెత్తడం, అక్రమాలకు సహకరించడం రోజూ చూస్తున్నదే. ఎ.పి లోనైతే వైసిపి సర్కారు ఓడి, కూటమి వచ్చాక ఇది రోజువారి చర్చగా వుంటున్నది. గతంలో కీలక బాధ్యతలు నిర్వహించిన అనేక మంది కటకటాల పాలై కేసులు ఎదుర్కొంటున్నారు. అధికార యంత్రాంగాన్ని కూడా రాజకీయ విధేయతలను బట్టి విభజించ చూస్తున్న స్థితి. ఈ నేపథ్యంలో ఓ ఐపిఎస్ అధికారికి సుప్రీంకోర్టు గట్టిగా మొట్టికాయలు వేసింది. మీరు రాజ్యాంగానికి విధేయంగా వుంటారా లేక రాజకీయ బాసులకా అని ప్రశ్నించింది. బీహార్‌లో అశోక్ మిశ్రా స్పెషల్ పోలీస్ విభాగంలో పనిచేస్తున్నారు. కొన్నేళ్ల కిందట ఒక హత్య కేసులో శిక్షననుభవిస్తున్న నిందితులను విడుదల చేయొచ్చని ఆయన సుప్రీం కోర్టులో అఫిడవిట్ సమర్పించడంపై ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. గత ఏడాది ఒక హత్య కేసులో నిందితులను విడుదల చేయాలని హైకోర్టు తీర్పునిచ్చింది. అంతకు ముందు జిల్లాలో అధికారిగా వుండి వారిని జైలుకు పంపిన మిశ్రానే ఇప్పుడు స్పెషల్ బ్రాంచి తరఫున ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఆ నిర్ణయం తీసుకుంది. హతుని భార్య దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అమానుల్లా ధర్మాసనం మిశ్రా తీరును తప్పు పట్టింది. మీరే అధికారిగా వుండి పోలీసు దర్యాప్తు జరిపిన దానికి భిన్నంగా ఇప్పుడెలా చెబుతారని ఆక్షేపించింది. లేఖ ద్వారా ఆయన క్షమాపణ చెబితే కుదరదని సముఖానికి రప్పించింది. చివరకు అన్ని విధాల క్షమాపణ చెబుతున్నానని, ఎవరో చెప్పింది వినడం వల్ల సమాచార లోపంతో ఈ పొరబాటు చేశానని ఆ ఎస్.పి మొరపెట్టుకున్నారు. ఈసారికి వదిలేస్తున్నాంగానీ దీన్నించి మీరు నేర్చుకోవలసింది నేర్చుకోండని న్యాయమూర్తులు ఆమె అభ్యర్థన ఆమోదించారు.

తెలుగు తమిళ పోరాటమేంటి?

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఎ తరఫున సి.పి రాధాకృష్ణన్ పోటీ చేస్తుండగా ఇండియా వేదిక వామపక్షాల నుంచి జస్టిస్ సుదర్శన్ రెడ్డి రంగంలో వున్నారు. మొదట ఇండియా వేదిక తరఫున కూడా తమిళనేత అన్నాదురై వంటి వారిని నిలబెట్టాలని సూచనలు వచ్చినా చివరకు నిలవలేదు. కరుడుగట్టిన ఆర్.ఎస్.ఎస్ వాది సి.పి ని తాము బలపర్చే ప్రసక్తి లేదని డిఎంకె తేల్చి చెప్పడంతో ఈ ఘట్టం ముగిసింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి దక్షిణాది వారే కావడం, న్యాయమూర్తిగా నేపథ్యం పోటీ స్వరూపాన్నే మార్చేశాయి. మానవ హక్కులు, రాజ్యాంగం వంటివి ముందుకొచ్చి నిలిచాయి. అయితే ఇప్పటికీ కొంతమంది కావాలని ఇదేదో తమిళ తంబికి తెలుగు పెద్దకు మధ్య యుద్ధమన్నట్టు చిత్రించేందుకు విఫలయత్నం చేస్తున్నారు. అయితే వాస్తవానికి తెలుగువారిగా ఆయనను ప్రాంతీయ పార్టీలు తప్పక బలపర్చాలి కదా? కానీ తెలుగుదేశం, జనసేన, ఎన్‌డిఎ భాగస్వాములుగా మొదటే సి.పి ని మోయడం మొదలెట్టాయి. ఇక సుదర్శనరెడ్డి తెలంగాణకు చెందినవారు గనక ఎప్పటికప్పుడు ప్రాంతీయ కార్డు తీసే బిఆర్‌ఎస్ ఎన్‌డిఎ లో భాగస్వామి కూడా కాదు. అయినా బలపర్చాలి కదా? అంటే సూటిగా చెప్పకుండా మీనమేషాలు లెక్కపెడుతున్నది. చివరకు తటస్థంగా వుండొచ్చని కూడా సంకేతాలు వదులుతున్నది. వైసిపి అధినేత జగన్‌దీ ఇదే పరిస్థితి. కాకపోతే ఆ పార్టీ సూటిగా మద్దతు ప్రకటించేసింది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని వారు ఒక వింత వాదన చేస్తుంటారు. ఈ మద్దతుకుగాను కేంద్రం నుంచి రాష్ట్రావసరాలేవీ సాధించుకోలేదని ఒకరినొకరు అనుకునేవారు గానీ ఇప్పుడు ఇద్దరూ పోటీ పడి మోయడానికే సిద్ధమైనారు. మరో వంక చంద్రబాబు, కెసిఆర్, పవన్, జగన్ కూడా సుదర్శన్ రెడ్డికే మద్దతునివ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కానీ అది లాంఛనమేనని అందరికీ తెలుసు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ బిజెపితో ఎప్పుడో బ్రహ్మ ముడి బిగించుకున్నాయి కదా? ★

నివాళి

శివరాం అన్న - నేను

రాచపాళెం చంద్రశేఖరరెడ్డి

అనంతపురంలో శివరాంగా పేరుబడిన పెద్దాయన మంచిరెడ్డి శివరాం గారు. ఆయనది గొప్ప వ్యవసాయ కుటుంబం. సంపన్న కుటుంబం. అయితే ఆ భూమితోను, ఆ సంపదతోను ఏమీ సంబంధం లేకుండా బతికిన త్యాగశీలి శివరామన్న. అనంతపురంలో గొంగడి రామప్ప మిషన్ అని ఒక ప్రాంగణం ఉంది. చాలా విశాలమైన భూమి అది. ఆ భూమంతా శివరాం కుటుంబానిదే. అది ఇప్పుడు కోట్ల రూపాయల ఆస్తి. కానీ శివరాం ఏనాడు దాని వైపు కన్నెత్తి చూడలేదు. మంచిరెడ్డి శివరామన్నను చూస్తే నాకు వావిలాల గోపాలకృష్ణ గుర్తుకొస్తారు. సమాజం నుంచి ఏమీ కోరుకోకుండా సమాజానికే తన జీవితాన్ని అర్పించిన మనిషి శివరామన్న. తానే సమాజమైపోయిన మనిషి. తాత్వికత, మేధస్సు కలిగి ఉండి కూడా దానిని డబ్బుగా, సంపదగా మార్చుకోకుండా జీవితమంతా బతికిన జితేంద్రియుడు. ఒక తెల్ల పంచ, ఒక ఖద్దరు జుబ్బా తప్ప మరో ఆహార్యం ఎరగని నిరాడంబర జీవి శివరామన్న. నిరంతరం కొత్త ఆలోచనలు చేయడమే జీవితాచరణగా గడిపారు. ఆయన ఆలోచనా స్రవంతిని నిరంతరం తాజాగా ఉంచుకొనే వారు. చేసిన ఆలోచనలే జీవితమంతా చేసి బతకలేదు. తానున్న స్థితి నుంచి మరొక ఉన్నత స్థితికి చేరడానికి అవసరమైన ఆలోచన చేయటమే ఆయన జీవిత శైలి. శివరామన్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన భారతీయ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి స్కూలుకు చెందిన వారు. ఆ తత్వం మీద శివరాం కొన్ని వేల ఉపన్యాసాలు చేశారు. అనేక పుస్తకాలు రాశారు. అందుకనే ఆయన చాలా కాలం మదనపల్లి దగ్గర ఉన్న రుషి వ్యాలీలో నివసించారు. ఆ తరువాత విజయవాడలోని కుంచనపల్లిలోని అరవింద ఉన్నత పాఠశాల దగ్గర చేరారు. అక్కడే తన ఉత్తర జీవితం అంతా గడిపారు. ఆ పాఠశాల నిర్వాహకులు వెంకట్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ముఖ్యంగా ఇంద్రాణి ఆయనను ఒక పెద్ద దిక్కుగానే కాదు, ఒక చిన్న బిడ్డగా కూడా చూసుకున్నారు.

ఆయన మరణంతో భారతదేశం ఒక తత్వవేత్తను కోల్పోయింది అని అనడానికి మనం ఎవరమూ సంకోచించాల్సిన అవసరం లేదు. ఒక నిరంతర చింతనాశీలిని మనం కోల్పోయామని ప్రకటించడానికి వెనకాడవలసిన అవసరం లేదు.

నేను 1977 ఆగస్టులో అనంతపురంలోని పీజీ సెంటర్లో తెలుగు శాఖలో అధ్యాపకుడిగా చేరాను. అనంతపురం వచ్చిన తర్వాత నా పరిశోధన గ్రంథం "శిల్ప ప్రభావతి"ని అనంతపురంలోని శారదా ప్రింటర్స్‌లో అచ్చు వేయించాను. 1980 ఆగస్టులో అనంతపురంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో "శిల్ప ప్రభావతి" పుస్తక ఆవిష్కరణ సభ పెట్టుకున్నాం. శివరామన్న శ్రోతలలో కూర్చున్నారు. పుస్తక ఆవిష్కర్తలందరూ ప్రసంగించాక...చివరలో ఆయన మైక్ తీసుకుని ఈ ప్రబంధాలు, ఈ పురాణాలు, వీటి పైన పరిశోధనలు...ఇవన్నీ కడుపు నిండిన వాళ్ళ పనులు. దేశంలో ఉన్నటువంటి అసంఖ్యాకమైన సామాన్య ప్రజలకు, శ్రామిక ప్రజలకు వీటి వలన ఏమీ ఉపయోగం లేదు. అందువల్ల విశ్వవిద్యాలయాలు ప్రబంధ పురాణ గ్రంథాల పరిశోధనలను పక్కనపెట్టి ప్రజాసాహిత్యం దగ్గరికి రావాలి అని డిమాండ్ చేశారు. సభలో ఉన్న వాళ్లంతా ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. నన్ను మాట్లాడమన్నారు. నేను అప్పటికి సంప్రదాయంలో ఉంటూనే, ఆధునికతలోకి అడుగుపెడుతూ ఉన్నాను. అందువల్ల నేను ఆవేశపడి ఆయనను ఖండించడం కానీ, వ్యతిరేకించడం గాని చేయలేదు. ఆయన చెప్పినదాని గురించి నేను ఆలోచిస్తాను అని మాత్రమే చెప్పి కూర్చున్నాను. నిజానికి ఆయన నాకు ఒక షాక్ ట్రీట్మెంట్ ఇచ్చారని అనుకుంటాను. అప్పటికే నేను గురజాడ అప్పారావు సాహిత్యాన్ని నా విద్యార్థులకు పాఠంగా చెబుతూ ఆధునిక ఆలోచనల స్రవంతిలోకి అడుగు పెడుతున్నాను. దానిని శివరాం వేగవంతం చేశారు. ఆ తరువాత తిరిగి చూడకుండా నేను ఆధునిక విమర్శను రాస్తూ వచ్చాను. ఆ రకంగా ఆయన నాకు సమాజం ఇచ్చిన గురువు లాంటివారు. నేను అనంతపురం వచ్చే నాటికి అప్పుడే రచనా రంగంలోకి ప్రవేశిస్తున్న కొంతమంది యువ రచయితలకు గురువుగా ఉన్నారు. అప్పుడు అనంతపురంలో అవధానం హడావుడి ఎక్కువగా ఉండేది. ఆ అవధానాలు జరిగే సమయంలో అనేక ప్రశ్నలతో వాళ్లను నిలదీసేవారు శివరామ్. అలాగే కాలం చెల్లిన భావాలను ప్రచారం చేసేవాళ్లను ఆయన ఎప్పటికప్పుడు నిలదీయడానికి వెనుకాడే వారు కాదు. మొహమాట పడేవారు కాదు. డాక్టర్ శాంతి నారాయణను నాకు పరిచయం చేసింది ఆయనే. సింగమనేని నారాయణ శాసనమండలి ఎన్నికల సమయంలో ప్రచారం కోసం వచ్చి ఉండి శివరాం నా క్లాస్మేట్ అని చెప్పారు.

ఇలాగే నాకు శివరాం పరిచయం అయ్యారు. యంగ్ రైటర్స్ వర్క్ షాప్ అనే పేరుతో యువకులంతా కలిసి నిరంతరం సాహిత్య చర్చలు చేసేవాళ్ళు. వాళ్లకు విలువైన సలహాలు, సూచనలు చేసేవారు శివరాం. ఆయన కూడా కథలు, కవితలు రాసి చదివేవారు. నాతో ఆయన చాలా ప్రసంగాలు చేయించారు. ఆయన అనంతపురం నుంచి హార్సిలీ హిల్స్ వెళ్లిపోయిన తర్వాత యువకులంతా ఒక గురువును కోల్పోయినట్లుగా బాధపడ్డారు. ఇవాళ వాళ్లంతా చాలా పెద్ద వాళ్ళు అయ్యారు. వారందరికీ శివరామన్న పట్ల గురుభావమే ఉంది. ఆయనను నేను మార్గదర్శిగానే భావిస్తాను. నేను ఒకసారి విజయవాడకు పోయినప్పుడు ఇంద్రాణి, నేను పాల్గొన్న సభకు ఆయన వచ్చారు. మరునాడు నన్ను అరవింద హైస్కూల్‌కి తీసుకెళ్లారు. నాకు సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎప్పుడో నాలుగు దశాబ్దాల క్రితం ఒక సభలో నేను చెప్పిన ఒక మాటను మా తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డి ఒక ఆజ్ఞగా భావించి గొప్ప విమర్శకుడుగా ఎదిగాడు, ఈరోజు ఆయనను చూచి నేను గర్వపడుతున్నాను అన్నారు. నేను 2007లో "పొలి" అని ఒక కావ్యం రాశాను. ప్రపంచీకరణ ప్రభావంతో సంక్షోభంలో పడుతున్న వ్యవసాయం గురించి రాసిన కావ్యం. ముఖ్యంగా మా నాయన జీవితాన్ని వస్తువుగా తీసుకొని రాసిన కావ్యం. అది శివరామన్నకు పంపించాను. కొన్నాళ్లకు ఆయన అక్కడి ఉపాధ్యాయులతో, విద్యార్థులతో ఆ కావ్యాన్ని ఒక నృత్య నాటికగా ప్రదర్శింపజేశారు. పాఠశాల వార్షికోత్సవానికి నేను, నా భార్య వెళ్ళాం. అప్పుడు విద్యార్థులు ఆ నృత్య నాటికను ప్రదర్శించారు. నేను పులకించిపోయాను. కళ్ళలో నీళ్ళు వచ్చాయి. ఈ 'పొలి' అనే కావ్యం నేను రాసిందేనా అనిపించింది. 'చంద్రా! నీ కవిత్వంలో సంగీతం ఉంది' అన్నారు శివరామన్న. నేను ఎంత ఆనందం పొందానో మాటల్లో చెప్పలేను. ఇప్పుడు ఆయన లేరు. నాకు ఆయన చెప్పిన మాటలే మార్గదర్శకాలు. శివరాం అన్నగారికి నా వినమ్ర నివాళి.

/ వ్యాసకర్త ప్రజాశక్తి బుక్‌హౌస్ గౌరవ సంపాదకులు /

केनरा बैंक Canara Bank
(A Government of India Undertaking)
రీజినల్ ఆఫీస్ వెస్ట్
చిత్రాపూర్ మట్ కాంప్లెక్స్, 8వ మెయిన్, మల్లేశ్వరం 15వ క్రాస్, బెంగళూరు-560055.

స్వాధీనతా ప్రకటన
అనుబంధం 4 రూల్ 8(1) క్రింద (సెక్షన్ 13(4)) (చరాస్తి/ స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **కెనరా బ్యాంక్, వ్యాలికావల్ బ్రాంచ్, బెంగళూరు** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట 'ది ఆక్ట్'గా పేర్కొనబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **05.06.2025** నాటికి **రూ.1,21,28,749.72 (రూపాయలు ఒక కోటి ఇరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల ఏడు వందల నలభై తొమ్మిది మరియు డెబ్బై రెండు పైసలు మాత్రమే)** ప్లస్ దానిపై తదుపరి వడ్డీ, ఖర్చులు& ఇతర ఇన్సిడెంటల్ వ్యయాలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు: **(1) శ్రీ నిర్భయ్ సింగ్** తండ్రి ఎస్.హెచ్. నిర్మల్ సింగ్, అతౌరా బుజార్గ్, మాతాజీ మందిర్ దగ్గర, రాయ్ బరేలి, ఉత్తరప్రదేశ్-229001 మరియు **ఇక్కడ కూడా:** క్యాస్టిల్‌టన్ గ్రీన్స్ విల్లా, నెం.61, సూర్య సిటీ బి-సెక్టార్ పక్కన, సర్వే నెం.69,73,74,76, హెన్నాగర అమానికెరె గ్రామం, జిగాని హెూబ్లి, బెంగళూరు, కర్ణాటక-560102 మరియు **ఇక్కడ కూడా:** నెం.402, నవ్య నివాస్ 2, 403 బి, రాఘవేంద్ర కాలనీ, రంగారెడ్డి, కొండాపూర్, తెలంగాణ-500084 వారిని కోరుతూ **తేది.06.06.2025 నాటి డిమాండ్ నోటీసు** జారీచేశారు.

...

షెడ్యూల్ 'సి' ఆస్తి: "క్యాస్టిల్‌టన్ గ్రీన్స్" అని పిలువబడే భవనం యొక్క గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులోని 3 బిహెచ్‌కె బెడ్‌రూమ్ రెసిడెన్షియల్ యూనిట్ నెం.601, ఇది షెడ్యూల్ 'ఏ' ఆస్తిలో నిర్మించబడింది, ఇందులో 2474 చ.అ.ల సూపర్ బిల్ట్ అప్ ఏరియాను కలిగి ఉంది, ఇందులో బిల్డింగ్ మధ్య అంతస్తులు, పైకప్పు మరియు గోడ ఉన్నాయి.

తేదీ: 19.08.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: బెంగళూరు కెనరా బ్యాంక్

పక్కా కమర్షియల్

- పేరుకు మాత్రమే అగ్రికల్చర్
- వ్యాపారం అంతా కమర్షియల్
- అగ్రికల్చర్ వెంచర్, లేఅవుట్ల పేరుతో కొత్త కల్చర్
- ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి

ప్రజాశక్తి-చిలమత్తూరు

శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం కొడికొండలో ఇటీవల కొండకొండ హిల్స్ లే అవుట్‌ను ఏర్పాటు చేశారు. సుమారు 90 ఎకరాల్లో రియల్టర్లు దీన్ని తీర్చిదిద్దారు. అందులో ఫాం హౌస్ నిర్మాణం చేసుకోవచ్చు.. సొంతంగా వ్యవసాయం చేసుకోవచ్చు అంటూ ప్రకటనలు ఇస్తున్నారు. వారి ప్లాట్ చుట్టూ కంపౌండ్ కూడా నిర్మించుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ వెంచర్ అంతా బయటకు వ్యవసాయ భూమిలా కన్పిస్తున్నా లోపల మాత్రం కమర్షియల్‌గా అమ్మకాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో చదరం అడుగు ప్రకారం ధర ఉంటుంది. కొనే వారికి చదరం అడుగుల్లో అమ్మకాలు చేసినా రిజిస్ట్రేషన్ మాత్రం సెంట్లలో ఉంటుంది. అమ్మకం కూడా చట్టానికి అనుకూలంగా వ్యవసాయ భూమి అనుకోవాలని 0.15 నుంచి 0.25 సెంట్లలో అమ్ముతారు.

ప్రభుత్వ భూమిని కలుపుకోవడమే..

కొడికొండలో దాదాపు 90 ఎకరాల్లో వెలసిన కొడికొండ హిల్స్‌లో ప్రభుత్వ ఇనాం భూములు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇటీవల గ్రామస్థులు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి నిజమేనని నిగ్గు తేల్చారు. కానీ ఆ లేఅవుట్‌పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలూ లేవు. సర్వే నెంబర్ 183-4లో మంగళ ఇనాం 0.74 సెంట్లు ఆక్రమణలో ఉంది. ఇదంతా రికార్డుల పరంగా తెలుస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు వేయడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

పంచాయతీ అనుమతి ఉందా..?

వ్యవసాయమే కాకుండా ఫామ్ హౌస్‌ల నిర్మాణం చేస్తున్న ఈ లేఅవుట్‌కి విద్యుత్ కనెక్షన్ కోసం పంచాయతీ అనుమతి తప్పనిసరి. అనుమతి ఉంటేనే డొమెస్టిక్ పర్పస్ విద్యుత్ సరఫరా చేస్తారు. ఈ లేఅవుట్‌కు మాత్రం ఇప్పటికే విద్యుత్ కనెక్షన్ ఉంది. బిల్డింగ్ అప్రూవల్ ఉందా లేదా అని పంచాయతీ అధికారులని అడగ్గా వారు ఇది అహుడా పరిధిలోకి వస్తుందని చెబుతున్నారు. అహూడా కూడా లేఅవుట్‌కు అనుమతిచ్చిన దాఖాలాలు లేవు. నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ వేసినా అహూడా ఏం చేస్తుందనేది పెద్ద ప్రశ్నగా మారింది. ఇకనైనా అహూడా ఇలాంటి వాటిపై దృష్టి పెట్టి చట్టబద్ధం కాని అనధికార అగ్రికల్చర్ లేఅవుట్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కనీస స్పందన లేని అహూడా

చిలమత్తూరు మండలంలో అగ్రికల్చర్ లే అవుట్ అనేది పెద్ద కల్చర్‌గా మారింది. దీనికి సంబంధించి అహూడా అనుమతులు తీసుకోకుండా, ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొడుతూ, వ్యవసాయేతర భూమిగా మార్చే పని లేకుండా ప్లాట్లు విక్రయిస్తూ బడా రియల్టర్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఇక కమర్షియల్ భూమి అయితే రిజిస్ట్రేషన్ ఛార్జీలు అధికం అవుతాయి. వీటన్నింటినీ తప్పించుకుంటూ అటు ప్రభుత్వ, ఇటు అన్ని వ్యవస్థల ఆదాయానికి గండి కొడుతున్నారు. పక్కా కమర్షియల్‌గా వ్యాపారం జరుగుతున్నా సంబంధిత అనంతపురం, హిందూపూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడా) దీనిని పట్టించుకోకపోవడం గమనార్హం. అహూడా నిద్రావస్థలో ఉండడంతోనే చిలమత్తూరు మండలంలో అగ్రిలేఅవుట్‌లు అక్రమంగా వెలిసి వందల ఎకరాల్లో కమర్షియల్ బిజినెస్ చేస్తున్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

60 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్ : కారులో తరలిస్తున్న 60 కిలోల గంజాయిని నర్సీపట్నం రూరల్ పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. పుష్ప సినిమా తరహాలో గంజాయి రవాణా చేస్తుండగా నర్సీపట్నం, గొలుగొండ పోలీసులు చేదించి రెండు కార్లు, స్కూటీ, 8 సెల్ ఫోన్లతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం డీఎస్పీ శ్రీనివాసరావు తెలియజేసిన వివరాల ప్రకారం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న 8 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

DBS

వేలం నోటీసు

మా బ్యాంక్ యొక్క క్రింద పేర్కొన్న గోల్డ్ ఓడి కస్టమర్లకు మేము పదే పదే గుర్తు చేసిన తర్వాత కూడా వారు బకాయి ఉన్న వడ్డీ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమయ్యారని తెలియజేయడమైనది. అందువల్ల దీనిని **నిరర్థక ఆస్తి (ఎన్‌పిఎ)** గా వర్గీకరించడమైనది. రసీదు చెల్లించాల్సిన రిజిస్టర్డ్ లేఖలు ఇప్పటికే బ్యాంకులో వారి నమోదిత చిరునామాకు పంపబడ్డాయి.
పూర్తి రుణ మొత్తం/ గడువు ముగిసిన మొత్తాన్ని **28.08.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను **28.08.2025న ఉ. 11.00 గం.కు** లేదా బ్యాంకుకు అనుకూలమైన ఏదైనా ఇతర తేదిన వేలం ద్వారా విక్రయిస్తారు, తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంకు పూర్తి సంతృప్తి చెంది బ్యాంకు ప్రాంగణంలో లేదా ఇ-వేలం ప్లాట్‌ఫామ్ **https://egold.auctiontiger.net** లో బహిరంగ వేలం అమ్మకం ద్వారా విక్రయం జరుగుతుంది.

రిఫ్.నం.	కస్టమర్ పేరు	శాఖ పేరు	స్థూల బరువు	నికర బరువు
96721571	షేక్ అమీర్ పాషా	మచిలీపట్నం	15.50	15.50
48227627	లక్ష్మీ నారాయణ పొన్నపల్లి	నందిగామ	27.50	27.50
56928352	షేక్ అమీర్ బాష	పెదపులిపాక	75.00	72.80
69624833	గుతుర్తి కిషోర్	సుల్తాన్ నగరం గొల్లపాలెం	83.40	79.40

తేది : 19.08.2025 అధీకృత అధికారి
ప్రదేశం : చెన్నై డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్, డిబిఎస్ బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద ఉన్న అనుబంధ సంస్థ.

న్యాయ విద్యార్థులకు సామాజిక బాధ్యత ప్రధానం

ఎఎన్‌యు న్యాయ సలహాదారు నర్రా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

న్యాయవాద విద్యార్థులకు, ఆ వృత్తి చేపట్టేవారికి సామాజిక బాధ్యత ప్రధానమైనదని, సమాజ పురోగతికి కృషి చేయాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఎఎన్‌యు) న్యాయ సలహాదారు, ప్రముఖ న్యాయవాది నర్రా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఎఎన్‌యులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ ఆధ్వర్యంలో 'కెరీర్ ఇన్ లా' అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా న్యాయ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ విజయలక్ష్మి వ్యవహరించారు. కీలకపాన్యాసకులుగా విచ్చేసిన నర్రా శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు రోజుకు కనీసం 15 గంటలు కష్టపడాలని, అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని పేర్కొన్నారు. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా మెడిసిన్, ఇంజనీరింగ్ వంటి ఇతర అంశాల్లోనూ ప్రాథమిక పరిజ్ఞానం పెంచుకోవాలని, జాతీయస్థాయి మూట్‌కోర్టు పోటీల్లో పాల్గొనాలని, అప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. న్యాయకోవిదుల జీవిత గాథలను కూడా అధ్యయనం చేయాలని, వృత్తిలో రాణించడానికి వారి అనుభవాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. న్యాయ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం అధ్యాపక బృందం అనేక అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. ముఖ్యంగా వర్సిటీకి చెందిన పూర్వ విద్యార్థుల విభాగంలోని ప్రముఖులను ఇలా అతిథులుగా ఆహ్వానించి వారి అనుభవాలతో విద్యార్థులకు మెలకువలను నేర్పించడానికి కషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్రా శ్రీనివాసరావును అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి వెంకటరమణ, ఎస్ చంద్రశేఖర్, సతీష్ కుమార్ ఘంటా, సతీష్ కుమార్ చెన్నం, కి శివరాం, అభిలాష్ గోపీనాథన్, జ్యోతి సంపూర్ణ, పరుచూరు కుమారి, చెన్నారావు, అట్లూరి జాషువా డానియల్, గొడవర్తి కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎఎన్‌యు అధ్యాపకులు, విద్యార్థులతో నర్రా శ్రీనివాసరావు

PEGASUS
పెగాసస్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
55-56, 5వ అంతస్తు, ఫ్రీ ప్రెస్ హౌస్, నారిమన్ పాయింట్, ముంబయి-400 021, ఫోన్: 91-2261884700

డిమాండ్ నోటీసు

ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ తేది.31.03.2021నాటి డీడ్ ఆఫ్ అసైన్‌మెంట్ ఆధారంగా పెగాసస్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించినది, ఇతర విషయాలతోపాటు, మీరు చెల్లించాల్సిన మరియు చెల్లించాల్సిన రుణం, దాని హక్కు, టైటిల్, ఆసక్తులు, ప్రయోజనాలు, మీ క్యాప్షన్ చేయబడిన లోన్ ఖాతా/లు/ఒప్పందం కింద/సంబంధించి, స్థిరాస్తి/ఆస్తులకు సంబంధించి సృష్టించబడిన అంతర్లీన సెక్యూరిటీ/ఐఈలు మరియు సెక్యూరిటీ వడ్డీతో సహా ...

సదరు రుణగ్రహీతలు పైన పేర్కొన్న విధంగా పిఎఆర్‌పిఎల్‌కి చెల్లింపుచేయడంలో విఫలమైతే, పిఎఆర్‌పిఎల్ పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులపై చర్య తీసుకుంటుంది చట్టంలోని సెక్షన్ 13 (4) మరియు వర్తించే నియమాల ప్రకారం, ఖర్చులు మరియు పరిణామాలకు సంబంధించి పూర్తిగా సదరు రుణగ్రహీతల బాధ్యతను భరించాలి. పిఎఆర్‌పిఎల్ వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పైన పేర్కొన్న ఆస్తులను బదిలీ చేయడం చట్టం ప్రకారం రుణగ్రహీత/లు నిషేధించబడ్డారు. చట్టంలోని నిబంధనలను లేదా దాని కింద రూపొందించిన నియమాలను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించడానికి ప్రోత్సహించిన ఏ వ్యక్తి అయినా, చట్టం ప్రకారం అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు గురవుతారు.

తేది: 22.08.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ పెగాసస్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు (పెగాసస్ గ్రూప్ థర్టీ నైన్ ట్రస్ట్ 1 యొక్కట్రస్టీ)

ఎసిబి వలలో ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి- ఏలేశ్వరం (కాకినాడ జిల్లా)

సివిల్ కాంట్రాక్టర్ నుంచి రూ.23,000 లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్ ఎం.సత్యనారాయణరావు, డేటా ఎంట్రీ ఆపరేటర్ డి.అరుణాచలం గురువారం ఎసిబి అధికారులకు చిక్కారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం... కృష్ణా ఆలయం వీధిలో నిర్మిస్తున్న అర్బన్ పిహెచ్‌సి భవన నిర్మాణాలు, 2007లో నిర్మించిన సిసి రోడ్డుకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు కాంట్రాక్టర్ తొండారపు రాజబాబును మున్సిపల్ కమిషనర్ రూ.23 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో, కాంట్రాక్టర్ ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో లంచం సొమ్ము తీసుకుంటున్న కమిషనర్‌ను, డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

equitas Small Finance Bank
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా శాలై, చెన్నై, టిఎన్-600 002. ఫోన్: 044-42995000, 044-42995050.

డిమాండ్ నోటీసు
(సర్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

ఇందుమూలంగా దిగువ రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, **ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇఎస్ఎఫ్‌బి)** నుండి రుణం పొందియున్నారు. సదరు రుణగ్రహీతలు వారి రుణ ఖాతాలు మరియు లోన్ రిపేమెంట్ షెడ్యూలు ప్రకారం రిపేమెంట్ చేయుటలో విఫలం చెందినందున, ఆర్‌బిఐ చే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినవి. సెక్యూర్డ్ స్థిరాస్తి/లు, రుణం మరియు రుణగ్రహీతలచే చెల్లించు తేది నాటికి బకాయి మొత్తాల వివరాలు దిగువ పేర్కొనబడినవి. రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా తెలియజేయబడునది ఏమనగా, క్రింది సంతకందారు అధీకృత అధికారి, ది సెక్యూర్డ్ క్రెడిటర్ షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద దిగువ రుణగ్రహీతల పై చర్యలు తీసుకొనుట ప్రారంభించారు మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని, మరియు **ఈ నోటీసు యొక్క 60(అరవై) రోజుల్లోగా** వారి పేర్లకు ఎదురుగా సూచించిన బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన, క్రింది సంతకందారు షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన ఏదేని లేదా అన్ని అధికారాలను వినియోగించుకొని, సదరు ఆస్తులను స్వాధీనంచేసుకొను మరియు వాటిని విక్రయించు అధికారాలను కలిగియుంటారు.

క్ర.సం.1: రుణగ్రహీతల/ హామీదారుల పేరు: డిమాండ్ నోటీసు తేది: 19.07.2025, 1) శ్రీ ఆర్. పునుగుపాటి దానారావు, తండ్రి శ్రీ రామారావు పునుగుపాటి, **2. శ్రీమతి పునుగుపాటి శిరీష,** భర్త ఆర్. పునుగుపాటి దనరావు, **ఇరువురి నివాసం:** ఓ.డి. నం.25-17-381/4, ఎన్.డి.నం.84-17-1343, 9వ లైన్, శ్రీనివాసరావు తోట, గుంటూరు-522004, ఆం.ప్ర. **లోన్ అకౌంట్ నం. ఎల్ఎపి-700008799188. బకాయి మొత్తాలు: 17.07.2025 నాటికి రూ.27,55,399/-** (రూపాయలు ఇరువై ఏడు లక్షల యాభై ఐదు వేల మూడు వందల తొంభై తొమ్మిది మాత్రమే). **ఎన్‌పిఏ తేది: 09.07.2025.**

...

తేది: 19.07.2025 / 25.07.2025. అధీకృత అధికారి
ప్రదేశం: ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

కరేడులో బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తున్నాం

- గిరిజన సంఘాల కూటమి

ప్రజాశక్తి - ఉలవపాడు

కరేడులో బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తున్నామని గిరిజన సంఘాలు (యానాదులు) మహా కూటమి నాయకులు కత్తి బాలకోటయ్య పేర్కొన్నారు. గురువారం గిరిజన సంఘాలు కరేడులో సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా బాలకోటయ్య మాట్లాడుతూ.. కరేడు రెవెన్యూ పంచాయతీ పరిధిలో నివసిస్తున్న గిరిజనులు (యానాదులు) అంతా కరేడు రైతులను నమ్ముకుని వారి పొలంలో పనిచేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నారన్నారు. వలస జీవులైన తాము స్థిరంగా నిలబడి ఉండడానికి కారణం పచ్చని పొలాలేనని అన్నారు. అటువంటి భూములపై టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రను గిరిజనులందరూ తిప్పి కొట్టాలని సమావేశంలో నిర్ణయించుకున్నామన్నారు. ఈ సందర్భంగా 'సేవ్ కరేడు.. సేవ్ ల్యాండ్' అంటూ ముక్తకంఠంతో చెప్పారు. కార్యక్రమంలో చేవూరు వెంకటేశ్వర్లు, చేవూరి కోటయ్య, కత్తి శ్రీను, కత్తి రాము, చేవూరి కృష్ణ, చేవూరి త్యాగరాజు, చౌటూరి మాధవరావు, కత్తి వీరరాఘవులు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు.వి.క. ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
శాఖ చిరునామా : 1వ మరియు 2వ అంతస్తు, డో.నం.44-65/1 ఎ, టౌన్ వార్డు నం.18, బ్లాక్ నం.2, టి.ఎస్.నం.1847, ఎస్ఎల్‌వి ఆర్కెడ్, కొల్లఫారం సెంటర్, చంద్రమౌళీనగర్ ఎక్స్‌టెంషన్, గుంటూరు (ఎపి)-522007.

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన **మెసర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ఇకపై చట్టంగా పిలువబడుతుంది క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని డిమాండ్ నోటీసు జారీచేసి కాలం (సి)లో సూచించిన తేదిన దిగువ కాలం (బి) లో పేర్కొన్న పేర్లుగల రుణగ్రహీతలకు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలం (డి)లో గుర్తించిన బకాయి మొత్తాలును దానిపై వడ్డీతో పాటు తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా దిగువసంతకందారు ఇక్కడ రూపొందించబడిన రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమంచిన అధికారాలను వినియోగించుకొని కాలం (ఇ)లో పేర్కొన్న సదరు తేదీలపై తాకట్టుపెట్టబడిన ఆస్తులను **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకోవడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, పేర్కొన్న ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు అట్టి లావాదేవీలును కాలం (డి)లో పేర్కొన్న మొత్తాలును వడ్డీ మరియు ఇతర చార్జీలతోపాటు **మెసర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** కు చెల్లించుటకులోబడి లావాదేవీలు జరుపుకొనుట ఉంటుంది. రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా ...

... **3. క్రాంతి కుమార్ పనుగంటి : అందరి నివాసం :** డో.నం.16-130, 1వ అంతస్తు, భట్టిప్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256. **4. మెసెర్స్.పద్మజ రైస్ ట్రేడర్స్,** డో.నం.16-130, గ్రౌండ్ ఫ్లోర్, చెరుకుపల్లి రోడ్డు, భట్టిప్రోలు గ్రామం మరియు మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-522256. | 09-06-2025 | 62,48,740/- మరియు దానిపై వడ్డీ. | ... డో.నం.493/4, డో.నం.4-23 అడ్డేపల్లి గ్రామం/ విస్తీర్ణం 435-6 చ.గ.లు. లేదా 364.22 చ.మీ.లు. అందులో ఆర్‌సిసి నిర్మాణం. సరిహద్దుల ద్వారా హద్దులు : ఉత్తరం : దొంతబోయిన విజయభాస్కర్ రెడ్డి సైట్, తూర్పు: పనుగంటి శివ జానకీరావు సైట్, దక్షిణం : వల్లెటూరు నుండి బాపట్ల హైవే రోడ్డు, పడమర : పనుగంటి శివయ్య సైట్. | 19.08.2025

తేది : 22.08.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు మెసెర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఫుట్‌బాల్ అభిమానుల మధ్య ఘర్షణ

- 10 మందికి గాయాలు, 90మంది అరెస్ట్

బ్యూనస్ ఎయిర్స్(అర్జెంటీనా): అర్జెంటీనాలో రెండు క్లబ్‌ల మధ్య ఫుట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా జరిగిన ఘర్షణలో కనీసం 10మంది గాయపడగా... కనీసం 90మంది అరెస్ట్ చేసినట్లు క్లబ్ అధికారులు, పోలీసులు తెలిపారు. అవెల్లనెడాలోని లిబర్టాడోర్స్-డి-అమెరికా స్టేడియంలో అర్జెంటీనా ఇండిపెండెంట్, కోపా సుడామెరికానా(చిలీ) జట్ల మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా ఈ సంఘటన చోటు చేసుకుంది. రెండో అర్ధభాగం 48వ నిమిషంలో స్థానికజట్టు మద్దతుదారులు ప్రత్యర్థి జట్టు అభిమానులపై రాళ్లు, కర్రలు, సీసాలు విసిరారని, వారి దుస్తులను చింపివేశారని అక్కడే ఉన్న ఒక విలేకరి తెలిపారు. ఒక్కసారిగా జరిగిన దిగ్భ్రాంతికరమైన ఘటనతో చిలీ అభిమానులంతా స్టేడియం నుంచి బయటకు వెళ్లిపోయారని, ఘర్షణ అనంతరం గ్యాలరీలోని ఒక భాగం వస్తువులు, స్టన్ గ్రెనేడ్స్‌తో నిండిపోయినట్లు ఆ విలేకరి తెలిపారు. ఈ ఘటనకు కారులైన 90మందిని అరెస్ట్ చేసినట్లు అర్జెంటీనా భద్రతా మంత్రిత్వ శాఖకు చెందిన ఒక అధికారి తెలిపారు. చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ హింసకు కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని సోషల్ మీడియాలో తెలుపగా.. చిలీ రాయబారి ఒకరిద్దరిపై కత్తిపోట్లు ఉన్నట్లు, మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇండిపెండెంట్ అధ్యక్షుడు నెస్టర్ గ్రిండేటి చిలీ క్లబ్ మద్దతుదారులకు అండగా నిలువగా.. ఈ హింసను ఊహించలేకపోయానని, ఇండిపెండెంట్ తరఫున ఆడే చిలీ అంతర్జాతీయ ఆటగాడు ఫెలిప్ లయోలా సోషల్ మీడియాలో తెలిపాడు. మ్యాచ్ నిలిపివేసే సమయానికి ఇరుజట్లు 1-1గోల్స్‌తో సమంగా ఉన్నాయి. చిలీ రాజధాని శాంటియాగోకు చెందిన జట్టు తొలి లీగ్‌ను 1-0తో గెలుచుకుంది. ఏప్రిల్‌లో కోపా లిబర్టాడోర్స్‌లో చిలీకి చెందిన కోలో కోలో మరియు బ్రెజిలియన్ క్లబ్ ఫోర్టలెజా మధ్య జరిగిన ఆటకు ముందు శాంటియాగోలోని మాన్యుమెంటల్ స్టేడియం వెలుపల అభిమానులు మరియు పోలీసుల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు అభిమానులు మరణించిన సంగతి తెలిసిందే.

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

सत्यमेव जयते

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (సి-పేస్)
ఐఐసిఏ బిల్డింగ్, 7వ అంతస్తు,
ప్లాట్ పి-6,7,8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్,
గుర్గావ్, హర్యానా-122050.
Email: roc.cpace@mca.gov.in

ఫారమ్ నెం.STK-6
బహిరంగ ప్రకటన
[కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248లోని సబ్-సెక్షన్ (2) మరియు సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల రూల్ 7 (రిజిస్టర్ ఆఫ్ కంపెనీస్ నుండి కంపెనీల పేర్ల తొలగింపు) రూల్స్, 2016]

Public Notice:ROC/C-PACE/STK-2/248(2)/2025-26/1011 Date: 12/08/2025

రిఫరెన్స్:
(1) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248 ప్రకారం **ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో (10) కంపెనీల పేర్లను కొట్టివేసే లేదా తొలగించడం విషయంలో:

క్ర.సం.	వర్క్ ఐటం	CIN	కంపెనీ పేరు
1	AB5692305	U46205AP2024PTC115313	ఐటెక్ ప్లాంటేషన్ ప్రైవేట్ లిమిటెడ్
2	AB5355367	U62099AP2023PTC111442	స్నోప్యాక్ ఐటి సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
3	AB5557780	U62099AP2023PTC111316	డేటాక్షైన్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అండ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్
4	AB4876560	U62099AP2024FTC116452	ఇరాక్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
5	AB5111713	U72900AP2016PTC103427	సన్వియన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
6	AB5462744	U24230AP2019PTC113191	నోరికా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
7	AB5274592	U66030AP2021PTC118175	మైత్ ఐఎంఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్
8	AB5532621	U15549AP2020PTC116692	రాక్స్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్
9	AB5561101	U72900AP2020PTC115826	నందా బాలాజీ టెక్నో ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్
10	AB5442600	U74999AP2016PTC103266	జిఆర్‌కె టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్

(2) కంపెనీల రిజిస్ట్రార్ కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248(2) కింద దాని/వారి పేరు (ల)ని తీసివేయడానికి పైన పేర్కొన్న కంపెనీల నుండి దరఖాస్తులను స్వీకరించినట్లు నోటీసు ఇవ్వబడింది. వారు విలీనం చేసిన ఒక సంవత్సరంలోపు వ్యాపారాన్ని ప్రారంభించడంలో విఫలమయ్యారనే కారణంతో లేదా కంపెనీ(ఐఎస్) కొనసాగిస్తున్న/దీనిని కొనసాగించడం లేదు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 455 లేదా కంపెనీ(స్) ప్రకారం నిద్రాణస్థితిలో ఉన్న కంపెనీ స్థితిని పొందడం కోసం అటువంటి వ్యవధిలోపు ఎలాంటి దరఖాస్తు (లు)ను పొందడం కోసం తక్షణమే ముందున్న ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఏదైనా వ్యాపారం లేదా ఆపరేషన్ నిద్రాణమైన కంపెనీ స్థితిని పొందారు/మెమోరాండమ్‌కు చందాదారులు వారు చేపట్టిన సభ్యత్వాన్ని చెల్లించలేదు. కంపెనీని విలీనం చేసే సమయంలో చెల్లించడానికి మరియు ఈ ప్రభావానికి సంబంధించిన డిక్లరేషన్ లోపల దాఖలు చేయబడలేదు. సెక్షన్ 12 లోని సబ్-సెక్షన్ (9) కింద నిర్వహించిన భౌతిక ధృవీకరణ తర్వాత వెల్లడైనట్లుగా, సెక్షన్ 10ఏ/లోని సబ్‌సెక్షన్ (1) కింద నూట ఎనభై రోజులు ఏ వ్యాపారం లేదా కార్యకలాపాలను కొనసాగించలేదు, కానీ అది/అవి దాని/వారి రిజిస్ట్రేషన్‌ను కంపెనీలుగా కొనసాగించాలనుకోవద్దు మరియు కంపెనీల రిజిస్టర్ నుండి దాని/వారి పేర్లను తీసివేయమని/కొట్టి చేయాలని అభ్యర్థించారు.
(3) తదనుగుణంగా, కంపెనీల రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లను కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించాలని లేదా కొట్టివేయాలని ప్రతిపాదించారు.
(4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేరును ప్రతిపాదిత తొలగింపు లేదా కొట్టివేయడాన్ని వ్యతిరేకించే ఏ వ్యక్తి అయినా ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి ముప్పై రోజులలోపు పైన పేర్కొన్న కార్యాలయ చిరునామాకు తన అభ్యంతరాన్ని పంపవచ్చు.

ఇర్ఫాన్ టిర్కీ
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0330/2526

లూలూ మాల్‌కు భూకేటాయింపు ఉపసంహరించాలి

- 1న బహిరంగ విచారణ సభ
- ప్రజాబ్యాలెట్ నిర్వహణ వేదిక చైర్‌పర్సన్ రాణిశర్మ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

ఆర్‌కె.బీచ్‌లో లూలూ మాల్ సంస్థకు సుమారు 14 ఎకరాల భూమి కేటాయింపును వెంటనే ఉపసంహరించాలని, ఆ స్థలంలో సైన్స్ సిటీని నిర్మించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త రాణి శర్మ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, "లూలూ వద్దు- సైన్స్ సిటీ ముద్దు" అనే నినాదంతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. 99 ఏళ్లకు విలువైన భూములను నామమాత్ర లీజుకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. మూడేళ్లు ఎలాంటి లీజు కూడా చెల్లించాల్సిన అవసరం లేదని జిఒ 137లో పేర్కొన్నారని, ఈ సంస్థకు వందలకోట్ల రాయితీలు కూడా ఇచ్చారని తెలిపారు. లూలూ మాల్‌కు కేటాయించిన భూమిలో ఆసంస్థ కొంత భూమిని మరికొన్ని సంస్థలకు కేటాయించుకోవచ్చని జిఒలో పేర్కొన్నారని, ఇది పెద్ద అవినీతి చర్య అని విమర్శించారు.లూలూ మాల్ సంస్థకు కేటాయించిన భూమికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించబోతున్నామని, ఆ తరువాత నగరంలో ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ ఉద్యమం కోసం "విశాఖ ప్రజా వనరుల పరిరక్షణ వేదిక" ఏర్పడిందని, దీనిలో విశాఖలోని ప్రజా, పౌర, నివాస సంఘాలు, సంస్థలు, విద్యార్థి, బాలల సంఘాలు, మేధావులు, వ్యాపార వాణిజ్య సంస్థల అసోసియేషన్స్, పర్యావరణ వేత్తలు, సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని వివరించారు. విశాఖ పౌరుల అభిప్రాయాన్ని తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా బీచ్ తీరానికి పక్కనే ఉన్న భూమిని విదేశీ బడా సంస్థ వ్యాపారానికి కేటాయించడం ప్రజా వ్యతిరేకం అన్నారు. విశాఖలో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున ప్రైవేటు సంస్థల ప్రయోజనాలకు కేటాయిస్తున్నారని, ప్రజల ప్రయోజనాలకు భూములు లేని పరిస్థితి సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రజా వనరులను ప్రజల ప్రయోజనాలకే వినియోగించాలని డిమాండ్ చేశారు. విశాఖలో ప్రజా వనరుల పరిరక్షణ కోసం చేస్తున్న ఈ ఉద్యమంలో విశాఖ ప్రజలు పాల్గోవాలని, లూలూ మాల్ ఒప్పందం రద్దు చేసి సైన్స్ సిటీని ప్రభుత్వం నిర్మించేలా ఒత్తిడి తీసుకు వద్దామని విజ్ఞప్తి చేశారు. ఈ వేదికకు బి.గంగారావు, సిఎస్.క్షేత్రపాల్, ఎస్.వెంకటలక్ష్మి కన్వీనర్లుగా ఎన్నికయ్యారు.

అమరావతికి ఎసి బస్సు ఛార్జీల తగ్గింపు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం నుంచి అమరావతి వెళ్లే ఆర్‌టిసి ఎసి బస్సుల ప్రయాణ ఛార్జీలను టిక్కెట్‌పై 10 శాతం తగ్గించినట్లు విశాఖ జిల్లా ప్రజా రవాణా అధికారి బి.అప్పలనాయుడు మీడియాకు తెలిపారు. ఎసి బస్సు టిక్కెట్ నార్మల్ ఛార్జి రూ.1860 ఉండగా, వివిధ మార్గాల గుండా వెళ్లే బస్సుల చార్జీలు రూ.1690, రూ.1640 ఉన్నాయని తెలిపారు. 10 శాతం తగ్గింపు ఈ నెల 31వ తేదీ వరకు ఉంటుందని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రాన్ని లాజిస్టిక్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయండి

- సిఎం చంద్రబాబు నాయుడు
- ఎపిఎం టెర్మినల్స్‌తో మారిటైం బోర్డు ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంతర్జాతీయ షిప్పింగ్, లాజిస్టిక్స్, పోర్టుల నిర్వహణ సంస్థ ఎపిఎం టెర్మినల్స్ రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి ఎపి మారిటైం బోర్డుతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రూ.9 వేల కోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల అభివృద్ధితోపాటు మౌలిక సదుపాయాలను ఎపిఎం టెర్మినల్స్ కల్పించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఎపి మారిటైమ్ బోర్డు, ఎపిఎం టెర్మినల్స్ సంస్థలు గురువారం అవగాహనా ఒప్పందం చేసుకున్నాయి. పోర్టుల్లో ఆధునిక టెర్మినల్స్, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసి నిర్వహణను చేపట్టనుందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. ఫలితంగా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. మరోవైపు దేశీయంగా ఉన్న మార్కెట్‌లో సరుకు రవాణాకూ ఎపిఎం టెర్మినల్స్

సంస్థ సేవలు ఉపకరించాలని సిఎం చంద్రబాబు అన్నారు. పోర్టులకు అనుబంధంగా ఫైనాన్షియల్ ఎకో సిస్టంను రూపొందించాలని సూచించారు. రాష్ట్రాన్ని దేశంలో లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. రైలు, రోడ్డు, అంతర్గత జలమార్గాలు, వాయు మార్గాలతో రవాణా అయ్యే కార్గోకు సంబంధించి సమగ్ర ప్రణాళిక రూపకల్పనలో సహకారం అందించాలని ఎపిఎం టెర్మినల్స్‌ను సంస్థను కోరారు. తెలంగాణా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో రాష్ట్రంలోని పోర్టులపైనే ఆధారపడుతున్నాయని, ఈ రాష్ట్రాల నుంచి వచ్చే సరుకు అతి తక్కువ వ్యయంతో రవాణా అయ్యేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఎపిఎం టెర్మినల్స్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

ఆందోళన చేస్తున్న ఆక్వా రైతులు, నాయకులు

ఆక్వా రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు బి.బలరాం

ప్రజాశక్తి - ఉండి

ట్రంప్ విధించిన సుంకాలతో ఆర్థిక సంక్షోభంలోకి కూరు కుపోయిన ఆక్వా రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి.బలరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో రైతు సంఘం జిల్లా నాయకులు జీను ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆక్వా రైతుల జిల్లా సదస్సులో ముఖ్య అతిథులుగా బి.బలరాం, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.కృష్ణయ్య మాట్లాడుతూ అమెరికా అధ్యక్షులు ట్రంప్ రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని సాకుగా చూపించి భారత్‌లో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు భారీగా సుంకాలు విధిస్తున్నాడని విమర్శించారు. భారత్ ఎగుమతి చేసే వస్తువులపై సుమారు 60 శాతం సుంకాలు విధిస్తుంటే, మిగిలిన దేశాలు అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై కేవలం 15 శాతం మాత్రమే విధిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఐదు లక్షల ఎకరాల్లో ఉన్న ఆక్వా సాగును 2047 నాటికి 15 లక్షల ఎకరాలకు విస్తరించాలని పిలుపునిచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వా రైతు సంక్షోభంలో ఉంటే ఆక్వా రైతులకు ఇచ్చిన భరోసా శూన్యమని విమర్శించారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ ట్రంప్ తనకున్న తిక్కతో ఆక్వా ఎగుమతులపై సుంకాలతో దెబ్బ కొడుతున్నాడన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ మాట్లాడుతూ అమెరికా సుంకాల నెపంతో ట్రేడర్లు ఎక్స్‌పోర్టర్లు ధరలను తగ్గిస్తున్నారని, దీనివల్ల రైతు మరింత ఆర్థిక సంక్షోభంలోకి కూరుకు పోతున్నాడన్నారు. బి.బలరాం మాట్లాడుతూ ఈక్వెడార్, మలేషియా, సింగపూర్ వంటి చిన్న దేశాలు అమెరికా విధించిన సుంకాలపై ఎదురుదాడికి దిగాయని, దెబ్బకు ట్రంప్ దిగివచ్చి సుంకాలను తగ్గించే పనిలో ఉన్నాడని, కానీ మోడీ ఇప్పటి వరకు ట్రంప్ పెంచిన సుంకాలపై ప్రశ్నించలేదని విమర్శించారు. అనంతరం ఆక్వా రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ధనికొండ శ్రీనివాస్, మంగిన శ్రీహరి, డొక్కు స్వామి, కేసన యాదగిరి, గాదిరాజు వెంకట్రాజు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

1న జిల్లాల వాటర్ బులిటెన్ విడుదల

- సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వచ్చే నెల 1వ తేదీన జిల్లా వాటర్ బులిటెన్ విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. చిన్న నీటి పారుదల, స్వర్ణాంధ్ర డాష్ బోర్డ్, స్వమిత్ర, స్వచ్ఛాంధ్ర తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను సచివాలయం నుంచి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం వాటర్ బులిటెన్లకు సంబంధించి విడుదల చేసిన టాప్ 10 స్టేట్స్ లిస్ట్‌లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని తెలిపారు. టాప్ 10 జిల్లాల జాబితాలో రాష్ట్రం నుంచి పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య, శ్రీకాకుళం, విజయనగరం ఉన్నాయన్నారు.

ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబరు 2 గాంధీ జయంతి రోజు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రలో ఉత్తమ స్థానాల్లో నిలిచిన సంస్థలకు, ఎన్‌జిఒలకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే స్వర్ణాంధ్ర మానిటరింగ్ డాష్ బోర్డులో ఈ నెల 25వ తేదీలోగా డేటా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా కోర్టుల్లో 204 జిపి, ఎజిపి, పిపి ఎపిపి పోస్టుల భర్తీకి జిల్లా న్యాయమూర్తులను సంప్రదించి ప్యానల్ జాబితాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ, పిఆర్ అండ్ ఆర్డీ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడు అవినీతిపై నిగ్గు తేల్చాలి

- మాజీ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి - ఆమదాలవలస

వ్యవసాయ పరికరాల కొనుగోలులో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అవినీతి దందాకు పాల్పడడం, కూటమి ప్రభుత్వ పాలన అవినీతి మయంగా మారిందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు. గురువారం తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను వ్యక్తిగత లాభం కోసం అవినీతిమయంగా మార్చడం సరికాదన్నారు. పరికరాల కొనుగోళ్లలో కమీషన్ల కోసం అధికారులపై ఒత్తిడి తీసుకురావడం, వారిని వేధించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మాయని మచ్చ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగ్రోస్ జిఎం రాజమోహన్‌పై ఒత్తిడి తీసుకువచ్చి ఆయనను వేధించడంతో దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోవడం మంత్రి అవినీతికి నిదర్శనమన్నారు. ఈ అవినీతిపై మంత్రి ఒఎస్‌డిపైన నిఘా సంస్థలు విచారించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ యంత్రాల కొనుగోళ్లలో అంచనాల రేట్లు పెంచాలని, ఆగ్రోస్ జిఎంపై ఒత్తిడి తీసుకు వచ్చిన విషయాన్ని స్వయంగా ఉన్నతాధికారి ప్రభుత్వానికి లేఖ రాయడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యంత్ర పరికరాలు, కిసాన్ డ్రోన్ల విషయంలో అవినీతి బహిర్గతమైందని ఆరోపించారు. మంత్రి నిర్వాహకంతో కూటమి ప్రభుత్వ పరువు బజారులో పడిందని, మంత్రి అవినీతిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు అవినీతిపై స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలతో దర్యాప్తు చేసి సిఎం చంద్ర బాబు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. సబ్సిడీతో అందించాల్సిన ఎరువులు కూటమి నాయకుల ఆధీనంలోని ప్రత్యేక గోడౌన్లలో ఉన్నాయని ఆరోపించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. కోటబొమ్మాళి మండలం జాతీయ రహదారి తర్లిపేట కూడలి సమీపంలో గురువారం మధ్యాహ్నం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇదే మండలం దుప్పిలపాడుకు చెందిన సబ్బి అప్పన్న (38), పాకివలసకు చెందిన పిట్ట గంగయ్య (30)లు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు అప్పన్న అత్తవారు పాకివలస. ఆ గ్రామానికి చెందిన గంగయ్యతో కలిసి తర్లిపేట కూడలి సమీపంలో ఉన్న రాజా డాభాకు భోజనం కోసం వెళ్లారు. భోజనం అనంతరం తిరిగి వస్తుండగా ద్విచక్రవాహనం అదుపు తప్పి పక్కన ఉన్న డివైండర్‌కు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడి అక్కడకక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలా నికి చేరుకున్నారు. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్‌ఐ వి.సత్యనారాయణ తెలిపారు. మృతుడు అప్పన్నకు భార్య లావణ్య, పిల్లలు ప్రియంక, హారిక, మణికంఠ లు ఉన్నారు. గంగయ్యకు భార్య వాణిశ్రీ, కుమార్తె నిఖిల్, కుమారుడు దిక్షిత్‌లు ఉన్నారు. ఇరు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో దుప్పిలపాడు, పాకివలస గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. మృతులిద్దరూ వలస కూలీలు. ఇటీవల స్వగ్రామానికి వచ్చారు.

పలాస : మండలంలోని టెక్కలిపట్నం గ్రామ సమీపంలో బుధవారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో కాశీబుగ్గకు చెందిన శాసనపురి వెంకటరావు (55) మృతి చెందారు. శాసనపురి వెంకటరావు మోళియాపుట్టి మండలం గొప్పిలిలో హార్డ్‌వేర్ దుకాణం ఉంది. శ్రీకాకుళం నుంచి గొప్పిలి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా టెక్కలిపట్నం సమీపంలో అడ్డంగా కుక్క రావడంతో అదుపు తప్పి ద్విచక్ర వాహనంపై నుంచి జారి పడి తీవ్రంగా గాయపడి మృతి చెందారు. మృతుడికి భార్య సుగుణ, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

లైంగిక దాడికి కేసులో తండ్రికి 20 ఏళ్లు జైలు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ :కడుపున పుట్టిన ఇద్దరు చిన్నారులపై లైంగికదాడికి పాల్పడిన తండ్రికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ నగరంలోని ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం గురువారం తీర్పునిచ్చింది. జైలుశిక్షతో పాటు రూ. మూడు లక్షల జరిమానా చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసెక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించిన వివరాలివి. ఒడిశాకు చెందిన పాత్రో ఉపాధి కోసం నగరానికి వచ్చి ఆరిలో పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గాలమ్మ గుడి దగ్గర కుటుంబంతో నివాసముండేవాడు. భార్య నగరంలోని ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో స్వీపరగా పనిచేస్తోంది. నిందితునిని 13, 9ఏళ్ల వయస్సున్న ఇద్దరు కుమార్తెలు, వారికంటే చిన్నవాడైన కుమారుడు ఉన్నారు.

భార్య తరచూ రాత్రి పూట విధులకు వెళ్లే సందర్భంలో తన ఇద్దరు కుమార్తెలపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడు, ఎవరికైనా చెబితే అందరిని చంపేస్తానని బెదిరించేవాడు. అఘాయిత్యం సమయములో నొప్పి భరించలేమంటున్న చిన్నారులను కొట్టి లైంగికంగా అనుభవించేవాడు. తండ్రి కిరాతకాన్ని సహించలేక ఒక బాలిక తమ పాఠశాల అధ్యాపకురాలికి విషయాన్ని చెప్పింది. దీనిపై గతేడాది 24న బాధిత చిన్నారుల తల్లి, నిందితుడి భార్య సుజాత ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దిశ ఎసిపి పెంటారావు దర్యాప్ చేసి నేరాభియోగ పత్రాన్ని న్యాయస్థానంలో దాఖలు చేశారు. విచారణ తర్వాత నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈమేరకు తీర్పునిచ్చారు. బాలికలు ప్రభుత్వ నుంచి పరిహారం పొందవచ్చునని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

పని చేయడం ఇష్టం లేకపోతే తప్పుకోండి

- రేటూరు సొసైటీ కార్యదర్శిపై రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా కాకుమాను మండలం రేటూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్) కార్యదర్శి రాజేష్ విధులకు సక్రమంగా రాకపోవడంపై గ్రామంలోని రైతులు, టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సొసైటీ నామినేటెడ్ పాలకవర్గమైన చైర్మన్ చుండూరు శ్రీనివాసబాబు, సభ్యులు సాదరబోయిన ఏడుకొండలు, పులివర్తి సుజాత ప్రమాణస్వీకారానికి కూడా ఆయన ఆలస్యంగా రావడంపై కమిటీ సభ్యులు నిలదీశారు. పనిచేయడం ఇష్టం లేకపోతే తప్పుకోవాలని, మరోసొసైటీకి బదిలీ చేయించుకోవాలని సూచించారు. రైతులకు రుణాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. గత మూడేళ్లలో సొసైటీని నష్టాల్లోకి తీసుకువెళ్లారని, రైతులకు ఎటువంటి ఉపయోగం లేదని, తమకు కార్యదర్శి రాజేష్ అవసరం లేదని వెంటనే కొత్త కార్యదర్శిని నియమించాలని రైతులు, పాలక వర్గ సభ్యులు డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

రాష్ట్ర విద్యుత్ సంస్థల తరపున నగరంలోని ఇపిడిసిఎల్ ఎస్‌ఇ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ పురుషుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ఇపిడిసిఎల్ సిఎండి ఇమ్మడి పృథ్వీతేజ గురువారం ప్రారంభించారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని 24 జట్లు పాల్గొన్నాయి. అనంతరం జిల్లాలో చేపడుతున్న ఇపిడిసిఎల్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇపిడిసిఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) టి.వి సూర్యప్రకాష్, ఎస్ఇ ఎన్.కృష్ణమూర్తి, ఇఇ పి.యోగేశ్వరరావుపాల్గొన్నారు.

ఎసిబికి చిక్కిన విఆర్‌ఒ

ప్రజాశక్తి-వేపాడ

ఎసిబి వలకు అవినీతి చేప చిక్కింది. మ్యుటేషన్ కోసం రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడింది. ఈ సంఘటన వేపాడ మండలంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. సింగరాయి విఆర్‌ఒ సత్యవతి.. ఎన్‌కెఆర్‌పురం సచివాలయానికి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. సింగరాయి, గుడివాడ రెవెన్యూ పరిధిలో పలువురు రైతులనుంచి భూమి మ్యుటేషన్ కోసం రూ.1.70 లక్షలకు విఆర్‌ఒ ఒప్పందం కుదుర్చుకున్నారు. అందులో భాగంగా గురువారం సాయంత్రం వేపాడ సమీపంలో రైతు నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ఎసిబి డిఎస్‌పి రమ్య ఆధ్వర్యాన దాడి చేసి పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకుని, ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎసిబి సిఐ మహేశ్వర రావు, ఎస్ఐ వాసు నారాయణరావు పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
పెదపారుపూడి బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 3640), మెయిన్ రోడ్డు, పెదపారుపూడి, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521263

ముందస్తు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయబడినది
వీరికి,
శ్రీ కోపూరి ఠాగూర్ కుమార్, తండ్రి : శ్రీ కె. మధుసూదనరావు (ఋణగ్రహీత & తనఖాదారు), డి.నెం. 4/4, పాత ఆర్.ఎస్.నెం. 203/1, కొత్త ఆర్.ఎస్.నెం. 203/8, పెదపారుపూడి, కృష్ణాజిల్లా, పిన్ - 521263.
సర్ / మేడమ్
శ్రీ కోపూరి ఠాగూర్ కుమార్, తండ్రి : శ్రీ కె. మధుసూదనరావు గారి ఎన్‌పిఎ హోమ్ లోన్ అకౌంట్ నెం.364003464000006 గురించి
1. SARFAESI ACT-2002 లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యల గురించి తెలియజేస్తూ.
2. ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **తేది.02-03-2023న** దిగువ షెడ్యూలులో పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులను స్వాధీనత తీసుకోవడం గురించి స్వాధీనత నోటీసు జారీ చేయడమైనది. సదరు స్వాధీనతా ప్రకటనను **తేది.07.03.2023న ఈనాడు (తెలుగు దినపత్రిక) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు దినపత్రిక)** లలో ప్రచురించబడినది. ఈరోజు వరకు మీరు బ్యాంకునకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు.
3. మీరు అనగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు **తేది.21.12.2022** నాటి డిమాండ్ నోటీసు మరియు **తేది.02.03.2023** నాటి స్వాధీనతా నోటీసు జారీ చేసిన తరువాత పూర్తి బకాయి చెల్లించడంలో విఫలమైనారు. అందువలన దిగువ షెడ్యూలులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్స్ 8 & 9తో చదువబడే సెక్షన్ 13(4) చట్టం ప్రకారం **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** పద్ధతిపై విక్రయించాలని ప్రతిపాదించబడినది.
4. లోను ఖాతా యొక్క బకాయి **తేది.03.08.2025** నాటికి **రూ.15,52,603.51 పై** మరియు ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు/ఛార్జీలు మొ॥నవి, పూర్తిగా తిరిగి చెల్లించే తేదీ వరకు చెల్లించవలసి ఉంటుంది.
5. బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి **తేది.03.08.2025** నాటికి **రూ.15,52,603.51 పై** మరియు ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు/ఛార్జీలు మొ॥నవి, చెల్లించడానికి మీకు SARFEASI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద మీకు 30 రోజుల నోటీసు ఇస్తున్నాము. తదుపరి, మీరు చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ అస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.
6. మీరు పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు బకాయిలను చెల్లించడం ద్వారా ఆస్తులను విడిపించుకోవడంలో విఫలమైతే, SARFEASI చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధనల ప్రకారం బకాయిలను రాబట్టుకొనుటకు ఆస్తులు విక్రయానికి ఉంచబడతాయి.

ఆస్తుల షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ - 521263, కృష్ణాజిల్లా, పెదపారుపూడి గ్రామం & మండలం, ఆర్.ఎస్.నెం. 203/1, కొత్త ఎస్.నెం. 203/8, డి.నెం. 4/4లోని 123 చ॥గ॥ల విస్తీర్ణంతో గల నివాస ఇల్లు యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** శ్రీరంగం శ్రీనివాస చక్రవర్తి గారి ఆస్తి - 46", **దక్షిణం:** పంచాయితీ బజారు - 24", **పడమర :** పాలడుగు చంద్రశేఖరరావు గారి స్థలం - 46", **ఉత్తరం :** గోగినేని మధుసూదనరావు గారి స్థలం మరియు ఉమ్మడి బజారు - 24".

తేది : 11-08-2025
ప్రదేశం: పెదపారుపూడి
అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

यूनियन बैंक ऑफ़ इंडिया यూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచి (02231)
డోర్ నెం.77-11-3ఏ, ప్రకాష్ నగర్, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచి (02231)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: **1. శ్రీ దిలీప్ నందమూరి,** తండ్రి: ఎన్. సాంబశివ రావు. **2. శ్రీ సాంబశివ రావు నందమూరి,** తండ్రి: సత్యానందం మరియు **హామీదారు: శ్రీమతి అన్నమణి నందమూరి,** భర్త: ఎన్. సాంబశివ రావు వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 04.06.2025 నాటికి రూ. 7,65,800.06** (అక్షరాలా ఏడు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 04-06-2025న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.
ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారము **తేదీ. 21-08-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 04.06.2025 నాటికి రూ. 7,65,800.06** (అక్షరాలా ఏడు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల ఆరు పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, అజిత్‌సింగ్ నగర్, ఆర్.ఎస్. నెం.17 పార్ట్, బ్లాక్ నెం.126, ప్లాట్ నెం.3194, మునిసిపల్ వార్డ్ నెం.16, పాత అసెస్‌మెంట్ నెం.30215బి/2ఏ, కొత్త అసెస్‌మెంట్ నెం. 465895, డోర్ నెం. 43-126-18 గల 133.1/3 చదరపు గజాలు లేదా 111.60 చదరపు మీటర్ల స్థలం మరియు దానిలో ఉన్న ఆర్.సి.సి. భవనం శ్రీ దిలీప్ నందమూరి గారికి చెందినది. **ఆస్తి హద్దులు: తూర్పు:** దొండపాటి వెంకటేశ్వర రావు ఇతరులకు విక్రయించిన ప్లాట్ నెం.3187, **దక్షిణం:** కలపాల నాగయ్య గారి ప్లాట్ నెం.3195, **పడమర:** మునిసిపల్ రోడ్డు, **ఉత్తరం:** కాకి శ్రీనివాస రావు గారి ప్లాట్ నెం.3193.

తేది: 21.08.2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ़ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సత్యనారాయణపురం బ్రాంచి (05041),
ఎన్.ఆర్ పంతులు రోడ్డు, సత్యనారాయణపురం, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా-520011.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
ఋణగ్రహీతలు/ తనఖాదారులు / కో ఆబ్లిగెంట్స్:
1. మెసర్స్. శ్రీ సాయి అయ్యప్ప ఎలక్ట్రికల్స్, ప్రొప్రయిటర్: సురేష్ కుమార్ మాజేటి, డి.నెం. 23/11/67, నాగేశ్వరరావు పంతులు రోడ్డు, మోడ్రన్ ఫుడ్ దగ్గర, సత్యనారాయణపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520011. **2. శ్రీ మాజేటి సురేష్ కుమార్ (ఋణగ్రహీత),** తండ్రి: మాజేటి రామ సుబ్బారావు, డి.నెం. 23-27-24, రాణా ప్రతాప్ వీధి, సత్యనారాయణపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520011. **3. శ్రీమతి మాజేటి లక్ష్మి (సహ-ఋణగ్రహీత),** భర్త: మాజేటి సురేష్ కుమార్, డి.నెం. 23-27-24, రాణా ప్రతాప్ వీధి, సత్యనారాయణపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520011.
విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సత్యనారాయణపురం బ్రాంచి (05041) వారికి శ్రీ మాజేటి సురేష్ కుమార్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.
చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.09.05.2025** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.
పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 18.07.2025** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.
ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సత్యనారాయణపురం బ్రాంచి (05041)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీ చేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.
మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.
విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.
ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 09.05.2025** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటి వరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ, మున్సిపల్ కార్పొరేషన్ విజయవాడ, విజయవాడ గ్రామ భాగం, ఆర్.ఎస్.నెం. 116/2, సత్యనారాయణపురం, రాణాప్రతాప్ వీధి, మున్సిపల్ వార్డ్ నెం.21, ప్రస్తుత మున్సిపల్ వార్డ్ నెం.13, పాత అసెస్‌మెంట్ నెం.12334, అసెస్‌మెంట్ నెం.18083 తర్వాత, కొత్త అసెస్‌మెంట్ నెం.126057, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.1073052162, పాత డోర్ నెం. 16-1334, ప్రస్తుత డోర్ నెం.23-27-24, మాజేటి సురేష్ కుమార్ గారికి చెందిన ఆస్తికి **హద్దులు: తూర్పు:** కొల్లి రామమోహన్ కుమార్ గారి ఆస్తి-56.6, **దక్షిణం:** తంగిరాల వెంకట లక్ష్మమ్మ గారి ఆస్తి-28.6, **పడమర:** వెంకట శేష పార్ధసారధి మరియు ఇతరుల ఆస్తి-56.6, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు-34.0. పైన పేర్కొన్న నాలుగు హద్దుల మధ్య 196-172 చదరపు గజాల విస్తీర్ణంలో స్థలం, గ్రౌండ్, మొదటి, రెండవ, మూడవ అంతస్తులు, అన్ని సౌకర్యాలతో కూడిన ఆర్.సి.సి భవనం.

తేది: 18.08.2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ़ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సిరీస్ బ్రాంచి (11091)
సిరీస్ కాంప్లెక్స్ ఎదురుగా, పాత చెక్‌పోస్ట్ దగ్గర, ఎం.జి రోడ్డు, విజయవాడ-520007.

డిమాండ్ నోటీసు
Notice under Sec.13(2) read with Sec.13(3) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత: 1. పోరంకి సుబ్బ రాజు, తండ్రి: లేట్ రాఘవ రాజు, మాధురి రెసిడెన్సీ, డోర్ నెం. 20-301/4, ఫ్లాట్ నెం. టిఎఫ్-3, మూడవ అంతస్తు, మురళి నగర్, కానూరు, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. **2. పోరంకి సుబ్బ రాజు,** తండ్రి: లేట్ రాఘవ రాజు, డోర్ నెం. 74-8-8/18, జె.డి. నగర్, పటమట, విజయవాడ-520010, కృష్ణాజిల్లా. **కో-ఆబ్లిగెంట్: 1. పోరంకి సాయి రఘు వర్మ,** తండ్రి: పి. సుబ్బ రాజు, డోర్ నెం. 74-8-8/18, జె.డి. నగర్, పటమట, విజయవాడ - 520010, కృష్ణాజిల్లా.

నేచర్ ఆఫ్ లిమిట్	ఎన్.పి.ఏ తేది నాటికి అంటే 29.07.2025 బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	జరిమానా వడ్డీ (సరళమైనది)	29.07.2025 నాటికి బకాయి మొత్తం (రూ.)
Housing Loan 110930100138036	Rs. 26,26,003/-	Rs. 60,359/-	2%	Rs. 26,86,362/-

గౌరవనీయులైన సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద **ది. 31-07-2025వ** తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందించలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 29-07-2025న** నిరర్ధక ఆస్తి (**NPA**) గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. **ది. 29-07-2025** నాటికి బకాయి మొత్తం **రూ. 26,86,362/-** (అక్షరాలా ఇరవై ఆరు లక్షల ఎనభై ఆరు వేల మూడు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే).
దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనమలూరు మండలం, కానూరు గ్రామం, పటమట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని ఆర్.ఎస్.నెం. 2/8లో గల 390.3 చదరపు గజాల స్థలం యొక్క హద్దులు: **తూర్పు:** 33 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ఆకుల ధనలక్ష్మి గారి ఆస్తి, **పడమర:** చోడిశెట్టి కోటేశ్వర రావు గారి ఆస్తి, **ఉత్తరం:** లేళ్ళపల్లి నారాయణ మరియు బలిశెట్టి హరిత కిరణ్ గారి ఆస్తి. ఈ నాలుగు హద్దులలో 390.3 చదరపు గజాలు లేదా 326.37 చదరపు మీటర్ల స్థలంలో అవిభక్త వాటాగా గల 27.88 చదరపు గజాలు లేదా 23.31 చదరపు మీటర్లు.
షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్‌లోని మొత్తం స్థలంలో వార్డు నెం. 20, అసెస్‌మెంట్ నెం. 10167, డోర్ నెం. 20-301/4 లో నిర్మించిన మాధురి రెసిడెన్సీ అనే పేరు మరియు శైలిలో నిర్మించబడిన గ్రూప్ హౌస్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 3 శ్రీ పోరంకి సుబ్బ రాజు గారికి చెందినది. ఈ ఫ్లాట్ యొక్క హద్దులు: **తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** కామన్ కారిడార్, మెట్లు, లిఫ్ట్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. టి4.
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13 (2) ప్రకారం పైన పేర్కొన్న **ది. 29.07.2025** నాటికి **రూ. 26,86,362/-** (అక్షరాలా ఇరవై ఆరు లక్షల ఎనభై ఆరు వేల మూడు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే) మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.

తేది : 31-07-2025
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డి నామినేషన్

- హాజరైన ఇండియా వేదిక నేతలు
- మద్దతు తెలిపిన ఆప్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం పార్లమెంట్‌లో రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రటరీ జనరల్ సిపి మోడీకి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్, ఎస్‌పి నేత రాంగోపాల్ యాదవ్, డిఎంకె నేత తిరుచ్చి శివ, సిపిఎం ఎంపిలు కె.రాధాకృష్ణన్, జాన్‌బ్రిట్టాస్, టిఎంసి ఎంపి శతాబ్దిరాయ్, శివసేన ఎంపిలు సంజయ్ రౌత్, గణపతి సావంత్, కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ తదితరుల సమక్షంలో బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. 160 మంది ఎంపిలు ప్రతిపాదిస్తూ, బలపరుస్తూ సంతకాలు చేశారు. రిటర్నింగ్ అధికారి నామినేషన్ పత్రాలను పరిశీలించి, రసీదు స్లిప్‌ను అందజేశారు.

రాజ్యాంగ విలువల పట్ల నిబద్ధతతో పోటీ : బి.సుదర్శన్‌రెడ్డి

ఉపరాష్ట్రపతి ఎన్నిక కేవలం వ్యక్తి గురించి మాత్రమే కాదని, భారతదేశ ఆలోచన గురించి అని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేసే గౌరవం తనకు లభించిందని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విలువల పట్ల లోతైన అవగాహన, బాధ్యత, అచంచలమైన నిబద్ధతతో తాను పోటీ చేస్తున్నానని అన్నారు. పార్లమెంట్ సమగ్రతతో పని చేసే, అసమ్మతిని గౌరవించే, సంస్థల స్వాతంత్ర్యం, న్యాయంగా ప్రజలకు సేవ చేసే భారతదేశం ఆలోచనను పునరుద్ఘాటించేందుకు పోటీలో ఉన్నానని చెప్పారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే తన పాత్రను నిష్పాక్షికంగా, గౌరవంగా, నిబద్ధతతో నిర్వర్తిస్తానని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ, భిన్నత్వంలో ఏకత్వం, ప్రతి వ్యక్తికీ గౌరవం తదితర ప్రజాస్వామ్య సాంప్రదాయాలను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా తాను నేర్చుకున్నానని చెప్పారు. రాజ్యసభ ఛైర్మన్‌గా ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అత్యున్నత సంప్రదాయాలను పరిరక్షించే బాధ్యతను నిర్వహించాల్సి ఉందని ఆయన అన్నారు.

సుదర్శన్‌రెడ్డికి ఆప్ మద్దతు

ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డికి ఆప్ మద్దతు తెలిపింది. గురువారం నాడిక్కడ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సుదర్శన్ రెడ్డిని కలిశారు. ఆయన అభ్యర్థిత్వానికి తమ పార్టీ మద్దతు ఇస్తుందని కేజ్రీవాల్ ప్రకటించారు. సుదర్శన్ రెడ్డి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా అభివర్ణించారు. నిష్పాక్షిక రికార్డు ఆయనను ఉన్నత రాజ్యాంగ పదవికి అర్హుడిగా చేసిందని అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సుదర్శన్ రెడ్డి విజయం కోసం తామంతా ప్రయత్నిస్తున్నామని చెప్పారు.



జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరైన రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, శరద్ పవార్, రాంగోపాల్ యాదవ్, తిరుచ్చి శివ, కె.రాధాకృష్ణన్, జాన్‌బ్రిట్టాస్, శతాబ్దిరాయ్, సంజయ్ రౌత్, గణపతి సావంత్, ప్రియాంకగాంధీ తదితరులు

జిఎస్‌టిలో రెండు శ్లాబులకు మంత్రుల బృందం ఆమోదం

- 5, 18 శ్లాబులకు అంగీకారం
- లగ్జరీ ఉత్పత్తులపై 40 శాతం..

న్యూఢిల్లీ : వస్తు సేవల పన్ను (జిఎస్‌టి)లో రెండు శ్లాబుల ప్రతిపాదనలకు మంత్రుల బృందం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం 5, 12, 18, 28 శాతంగా ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో 5, 18 శాతం శ్లాబులను మాత్రమే ఉంచేలా మంత్రుల బృందం అంగీకరించింది. దీంతో పాటు సిగరెట్ లాంటి ఆరోగ్యానికి హానికరమైన ఉత్పత్తులపై 40 శాతం జిఎస్‌టి విధించేందుకు ఆమోదం తెలిపింది. సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని ఆరుగురు మంత్రుల బృందం (జిఓఎం) గురువారం భేటీ అయ్యింది. పరోక్ష పన్నుల విధానంలో రెండు శ్లాబులు ఉంచాలన్న కేంద్రం ప్రతిపాదనలకు జిఓఎం అంగీకరించింది. ప్రస్తుత వాటిల్లోని 12, 28 శాతం శ్లాబులు తొలగించి.. 5, 18 శాతం శ్లాబులు మాత్రమే ఉంచేందుకు మంత్రుల బృందం ఆమోదం తెలిపిందని జిఓఎం కన్వీనర్ సామ్రాట్ చౌధరి వెల్లడించారు. కేంద్ర ప్రతిపాదనల్లో ఆల్ట్రా లగ్జరీ, సిగరెట్లు వంటి వాటిపై 40 శాతం పన్ను విధించడం కూడా ఉందని ఉత్తర ప్రదేశ్ ఆర్థికమంత్రి సురేష్ కుమార్ ఖన్నా తెలిపారు. కార్లు, సిగరెట్లు వంటి అల్ట్రా లగ్జరీ వస్తువులపై ప్రస్తుత పన్ను రేటు కొనసాగించేందుకు తమ రాష్ట్రం 40 శాతం జిఎస్‌టి రేటుపై లెవీని ప్రతిపాదించిందని పశ్చిమబెంగాల్ ఆర్థిక మంత్రి చంద్రిమా భట్టాచార్య అన్నారు. ఈ కొత్త జిఎస్‌టి శ్లాబుల అమలు అనంతరం రాష్ట్రాలకు కలిగే ఆదాయ నష్టం గురించి కేంద్ర ప్రతిపాదనల్లో లేదన్నారు. దీనిపై వచ్చే నెలలో జరగనున్న జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

పెద్దగా ఒరిగేదేమీ లేదు..!

ప్రస్తుతమున్న జిఎస్‌టి శ్లాబుల్లో 18 శాతం పన్ను రేటు అత్యంత కీలకంగా ఉంది. ఈ ఒక్క శ్లాబు నుంచే 65 శాతం ఆదాయం వస్తోంది. జిఎస్‌టి నూతన ప్రతిపాదన పన్ను రేట్లలో 18 శాతం రేటు యథాతథంగా కొనసాగించనుంది. ఇందులోని వస్తు ఉత్పత్తుల ద్వారా వస్తోన్న ఆదాయానికి ఎలాంటి ఢోకా లేదు. ఫలితంగా వాటి వినియోగదారులకు ఇకపైనా ఏమాత్రం ప్రయోజనం ఉండదు. ఇప్పుడు ఎంతకు కొంటున్నారో.. కొత్త జిఎస్‌టి విధానంలోనూ వాటి కోసం అంతే చెల్లించాల్సి ఉంటుంది. దీంతో సాధారణ ప్రజలపై మోడీ సర్కారు గొప్పగా జిఎస్‌టి భారాన్ని తగ్గించబోయేదేమీ లేదు. ప్రస్తుతం పేద, మధ్య తరగతి వర్గాలు కొనుగోలు చేస్తోన్న 5 శాతం శ్లాబులోని వస్తు ఉత్పత్తులపై భారం అలాగే ఉండబోతోంది.

ఇమ్రాన్‌ఖాన్‌కు ఎనిమిది కేసుల్లో బెయిల్

ఇస్లామాబాద్ : మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్తాన్ సుప్రీంకోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. మే 9 నాటి హింసకు సంబంధించిన ఎనిమిది కేసుల్లో బెయిల్ ఇచ్చింది. 2023 మే 9న లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇస్లామాబాద్‌లో ఇమ్రాన్‌ఖాన్‌ను నిర్బంధించడంతో ఆయన మద్దతుదారులు విధ్వంసానికి, హింసకు పాల్పడ్డారు. ఈ అల్లర్లలో పాకిస్తాన్ తెహ్రీక్- ఇ- ఇన్సాఫ్ పార్టీ, నేతల పాత్ర వుందన్న ఆరోపణలపై ఇమ్రాన్‌ఖాన్ సహా పలువురు నేతలపై అనేక కేసులు నమోదయ్యాయి. పార్టీ అధినేతకు ఇక ఒక కేసు (అల్ ఖదీర్ కేసు)లో బెయిల్ రావాల్సి వుందని ఖాన్ తరపు అంతర్జాతీయ ప్రతినిధి జుల్ఫికర్ బుఖారి చెప్పారు. తాజాగా బెయిల్ వచ్చినా జైలు నుండి విడుదల కావడానికి అవకాశం లేదని తెలిపారు. 2022 ఏప్రిల్‌లో పదవి నుండి వైదొలగిన తర్వాత మాజీ ప్రధానిపై అనేక కేసులు నమోదయ్యాయి. 2023 ఆగస్టు నుండి ఆయన జైలులోనే ఉన్నారు. ప్రస్తుతం అల్ ఖదీర్ అవినీతి కేసులో శిక్షను అనుభవిస్తున్నారు.

పుతిన్‌తో జై శంకర్ భేటీ

- భారత్, రష్యా సంబంధాల విస్తరణపై చర్చ

మాస్కో : విదేశాంగమంత్రి జై శంకర్ గురువారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. భారత్, రష్యా సంబంధాలను మరింతగా విస్తరించడానికి గల మార్గాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. అంతకుముందే రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్‌తో కూడా జై శంకర్ సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను విస్తరించడంపైనే వారు ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ప్రపంచంలోని ప్రధాన సంబంధాల్లో భారత్, రష్యా మధ్య సంబంధాలే స్థిరంగా కొనసాగుతున్నాయని జై శంకర్ వ్యాఖ్యానించారు. సమావేశానంతరం లావ్‌రోవ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. భౌగోళిక, రాజకీయ అంశాలు, నాయకత్వాల మధ్య సంబంధాలు, ప్రజల మనోభావాలు ఇవన్నీ ఇందుకు కీలకమైన కారణాలుగా వున్నాయని అన్నారు. నవంబరు లేదా డిసెంబరు మాసంలో పుతిన్ భారత్‌లో పర్యటించే అవకాశం వున్నందున అందుకు ముందుగా అవసరమైన కొన్ని అంశాల పరిష్కారానికి గానూ జై శంకర్ మంగళవారం మాస్కో చేరుకున్నారు.

ముగిసిన పార్లమెంట్ సమావేశాలు

- ఉభయ సభల్లో 15 బిల్లుల ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ వర్షకాల సమావేశాలు తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో 65 లక్షలమంది ఓటు హక్కును తొలగించిన ఎస్‌ఐఆర్‌పై చర్చకు అంగీకరించకుండా కేంద్రప్రభుత్వం మొండివైఖరి అవలంభించడంతో ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. దీంతో పార్లమెంట్ ఉభయ సభలు పలుమార్లు వాయిదాపడ్డాయి. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే మూజువాణి ఓటుతో పార్లమెంట్ ఉభయ సభల్లో 15 బిల్లులు ఆమోదం పొందాయి. జులై 21న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 21తో ముగిశాయి. ఈ సమావేశాలు 32 రోజుల పాటు నిర్వహించగా, అందులో 21 రోజులు సభా కార్యకలాపాలు జరిగాయి. లోక్‌సభలో 14 బిల్లులు ప్రవేశపెట్టగా, 12 బిల్లులు ఆమోదం పొందాయి. రాజ్యసభలో 15 బిల్లులు ఆమోదం పొందాయి. ఉభయ సభల్లో మొత్తం 15 బిల్లులు ఆమోదం పొందాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. గురువారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన తరువాత పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో కిరణ్ రిజిజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రత్యేక చర్చ జరిగిందన్నారు. లోక్‌సభలో 18.41 గంటల పాటు చర్చ జరగగా, 73 మంది చర్చల్లో పాల్గొన్నారు. రాజ్యసభలో 16.25 గంటల పాటు చర్చ జరగగా, 65 మంది సభ్యులు చర్చల్లో పాల్గొన్నారు. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఆగస్టు 13 నుండి మరో ఆరు నెలల పాటు పొడిగించే తీర్మానాన్ని ఆమోదించామన్నారు. అంతరిక్ష కార్యక్రమం కీలక పాత్ర - అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారతదేశపు మొదటి వ్యోమగామిపై ప్రత్యేక చర్చ లోక్‌సభలో ప్రారంభమైంది. సభలో నిరంతర అంతరాయం కారణంగా, చర్చ పూర్తి కాలేదన్నారు. ఈ సమావేశాల్లో ఉభయ సభల్లో నిరంతర అంతరాయాలు చోటు చేసుకున్నాయన్నారు. అందువల్ల లోక్‌సభ ఉత్పాదకత సుమారు 31 శాతం, రాజ్యసభ ఉత్పాదకత సుమారు 39 శాతంగా ఉందన్నారు. లోక్‌సభలో మొత్తం 120 గంటల్లో 37 గంటలు, రాజ్యసభలో 41.15 గంటలు చర్చలు జరిగాయన్నారు.

ఉభయ సభల్లో ఆమోదం పొందిన బిల్లులు

- ది బిల్స్ ఆఫ్ లాడింగ్ బిల్లు
- సముద్ర బిల్లు ద్వారా వస్తువుల రవాణా బిల్లు
- కోస్టల్ షిప్పింగ్ బిల్లు
- మణిపూర్ వస్తువులు, సేవల పన్ను (సవరణ) బిల్లు
- మణిపూర్ కేటాయింపు (నం.2) బిల్లు
- మర్చంట్ షిప్పింగ్ బిల్లు
- గోవా రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాలలో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్వ్యవస్థీకరణ బిల్లు
- జాతీయ క్రీడా పాలన బిల్లు
- జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు
- ఆదాయపు పన్ను బిల్లు
- పన్ను చట్టాల (సవరణ) బిల్లు
- ఇండియన్ పోర్ట్స్ బిల్లు
- గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు
- ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్, నియంత్రణ బిల్లు

లోక్‌సభ సెలక్ట్ కమిటీకి పంపిన బిల్లులు

- దివాలా, దివాలా కోడ్ (సవరణ) బిల్లు
- జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు

జెపిసికి పంపిన బిల్లులు

- రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు
- కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వం (సవరణ) బిల్లు
- జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు

లోక్‌సభ ఉపసంహరించుకున్న బిల్లు

- సెలెక్ట్ కమిటీ నివేదించిన ఆదాయపు పన్ను బిల్లు

అసెంబ్లీ ఎన్నికల్లో చరిత్ర సృష్టిస్తాం

- టివికె అధ్యక్షులు, నటుడు విజయ్

ప్రజాశక్తి - చెన్నై

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ సరికొత్త చరిత్ర సృష్టిస్తుందని తమిళగ వెట్రి కళగం(టివికె) అధ్యక్షులు, నటుడు దళపతి విజయ్ ధీమా వ్యక్తం చేశారు. తమ భావజాల శత్రువు బిజెపి, రాజకీయ విరోధి డిఎంకె అని, ఆ పార్టీలతో ఎటువంటి పొత్తు ఉండదని ఆయన ప్రకటించారు. టివికె రాష్ట్ర రెండో సమావేశం మదురైలో గురువారం జరిగింది. టివికె ఒంటరిగా నిలబడుతుందని, ఎవరికీ భయపడదని పేర్కొన్నారు. 2026 తమిళనాడు రాజకీయాల్లో తమ పార్టీ, డిఎంకె మధ్యే పోటీ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 1967, 1977లో తమిళనాడు రాజకీయాల్లో జరిగిన చారిత్రక మార్పులను గుర్తు చేస్తూ, 2026లో అలాంటి మరో మార్పునకు తాను నాయకత్వం వహిస్తానని ధీమా వ్యక్తం చేశారు. 'నేను రాజకీయాల్లోకి రానన్నారు, ఓట్లు వేయరన్నారు. కానీ నేను తమిళనాడు గుండె చప్పుడు మాత్రమే వింటాను.. మిగతా విమర్శలను చూసి నవ్వుతాను..' అంటూ విమర్శకులకు కౌంటర్ ఇచ్చారు.తమిళ జాలర్ల సమస్యలు, కచ్చతీవు తిరిగి తీసుకోవాలనే డిమాండ్, నీట్ రద్దు చేయాలనే అంశాలను ప్రస్తావించారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి టివికె గట్టిగా పోరాడుతుందని హామీ ఇచ్చారు. టివికె ఎవరి మద్దతూ లేకుండానే తమిళనాడు రాజకీయాల్లో స్థానం సంపాదిస్తుందన్నారు. ఈ సమావేశానికి విజయ్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

భూ పందేరమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

అధికార భాషా కమిషన్‌గా మార్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. ఈ కమిషన్ స్థాపనలోనే వెంకట కృష్ణారావు కీలక పాత్ర పోషించారని తెలిపారు.పదవి విరమణ అనంతరం అంగన్‌వాడీ వర్కర్లకు రూ.1లక్ష, హెల్పర్లకు రూ.40వేలు గ్రాట్యుటీగా చెల్లించేందుకు జారీ చేసిన జివో 8కి ఆమోదం చెప్పామన్నారు.

సచివాలయాల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు...

గ్రామ, వార్డు సచివాలయ శాఖలో మూడెంచల విధానం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించామని చెప్పారు. సచివాలయాల నియంత్రణ, పర్యవేక్షణ కోసం గ్రామ, వార్డు సచివాలయ శాఖలో 2778 పోస్టులను డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 11 మంది సిబ్బందిని 10 మందికి కుదించే విధానాన్ని ఆమోదించామన్నారు. విదేశీ మద్యం బ్రాండ్లకు అంచనా విలువలకు టెండర్ కమిటీ ద్వారా ప్రాథమిక ధరల నిర్ణయానికి ఆమోదం కోరే ప్రతిపాదనను ఆమోదించామన్నారు. మాన్యువల్ స్కావెంజర్స్, డ్రై లేట్రీన్లు శుభ్రం చేసే పనుల రద్దు, ఉపాధి చట్టం తీర్మానాన్ని శాసనసభ ముందు ఉంచాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వికలాంగులు, కుష్టు వ్యాధి వంటి వైకల్యం కలిగిన వ్యక్తుల పట్ల వివక్షాపూరిత పదాలు, వాక్యాలను తొలగించే బిల్లుకు ఆమోదం తెలిపామన్నారు. సిఆర్‌డిఎ 19వ సమావేశంలో సిఆర్‌డిఎ ప్రాంతంలోని వివిధ సంస్థలకు భూమి కేటాయింపులు అధికారాన్ని సిఆర్‌డిఎ కమిషనర్ చర్యలు తీసుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సముద్ర విధానం-2024-2029 సవరణ చేశామన్నారు. సముద్ర మరియు అనుబంధ కార్యకలాపాలకు పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి, పెట్టుబడిదారుల స్నేహపూర్వకతను మెరుగుపరచడానికి ఎపి పారిశ్రామిక అభివృద్ధి విధానం, తదితర రంగాల అభివృద్ధి విధానాలకు అనుగుణంగా ఉండేలా మౌలిక వసతులు, పెట్టుబడులు శాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపామన్నారు.

మరికొన్ని నిర్ణయాలు

- గుంటూరులో టిడిపి కార్యాలయానికి 2954 చదరపు గజాల మున్సిపల్ భూమిని ఎకరం రూ.1000ల విధానంలో 33 ఏళ్లకు అద్దెకు ఇచ్చేందుకు నిర్ణయం. లీజును 99 ఏళ్ల వరకు పొడిగించే అవకాశం.
- చిత్తూరు జిల్లా కుప్పం, నెల్లూరు జిల్లా దగదర్తిలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం అభివృద్ధి కోసం పిపిపి కన్సెషనర్ సేకరణను ప్రారంభించేందుకు ఎపి విమానాశ్రయానికి ఆమోదం కోసం మువాయి ఆర్‌ఎఫ్‌పి ఆమోదం. హడ్కో రుణం ద్వారా అభివృద్ధి.
- ఎపి పర్యాటక భూమి కేటాయింపు విధానం-2024-29కు అనుబంధ చేరికలు చేసే ప్రతిపాదనకు ఆమోదం.
- ఎపి సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థ పదార్థాల పునర్వినియోగ విధానం-4.0 ప్రతిపాదనకు ఆమోదం.
- చిత్తూరు జిల్లాలోని 50 పడకల ఆస్పత్రిని 100 పడకల ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్.
- అంతర్జాతీయ టెన్నిస్ ప్లేయర్ సాకేత్ సాయి మైనేనికి క్రీడా విభాగంలో డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇచ్చేందుకు చట్ట సవరణ.
- పల్నాడు జిల్లా రాజకీయ కక్షల నేపథ్యంలో హత్యకు గురైన చంద్రయ్య కుమారుడికి జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చేందుకు చట్టసవరణ.
- సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ యోగా అండ్ నేచురోపతి స్థాపన కోసం గుంటూరు జిల్లా ప్రతిపాడు మండలంలోని నడింపాలెం గ్రామంలో 12.96 ఎకరాల ప్రభుత్వ భూమి ఆయుష్ కమిషనర్‌కు కేటాయింపు.
- అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఐబిఎం క్వాంటం కంప్యూటర్ ఇన్‌స్టాలేషన్‌కు ఆమోదం.

పింఛన్ల తొలగింపుపై ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. నడవలేని స్థితిలో ఉన్న తన పింఛను తొలగించడంతో తీవ్ర మనస్తాపానికి చెందిన శ్రీసత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం పల్లెవాండ్లపల్లి గ్రామానికి చెందిన బి.నాగార్జున అనే వికలాంగుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తన ఇంట్లో ఈ చర్యకు పాల్పడ్డారు. వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు ఆయనను కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బాపట్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద వికలాంగులు ధర్నా చేశారు. నూటికి నూరు శాతం కాళ్లు చచ్చుబడిపోయిన 15 ఏళ్ల వికలాంగ బాలుడిని మండుతున్న ఎండలో రోడ్డుపై పడుకోబెట్టి నిరసన తెలిపారు. పోలీసులు ఆ బాలుడిని బలవంతంగా అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. పూర్తి స్థాయిలో వైకల్యం ఉన్న బాలుడి పింఛను రద్దు చేయడం ఏమిటని ప్రజాసంఘాల నాయకుడు కె.శరత్‌తోపాటు పలువురు వికలాంగులు అధికారులను నిలదీశారు. శరత్‌ను పోలీసులు అరెస్టు చేసి బలవంతంగా తమ వాహనంలో ఎక్కించుకొని వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో, ఆగ్రహించిన వికలాంగులు పోలీసుల వైఖరికి నిరసిస్తూ నినాదాలు చేశారు. శరత్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు వ్యక్తిగత పూచీకత్తుపై విడిచిపెట్టారు.

వికలాంగునిపై కేసు నమోదు

బాపట్ల తహశీల్దార్ కార్యాలయం ఎదురుగాగల ఎయిర్‌టెల్ సెల్ టవర్ ఎక్కి వికలాంగుల సంఘం నాయకుడు వికచల్లా రామయ్య నిరసన తెలిపారు. పింఛన్లు తొలగించబోమని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చేంతవరకు కిందకి దిగేది లేదని తేల్చి చెప్పారు. రామయ్యకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన వైసిపి నాయకులను పోలీసులు తరిమికొట్టారు. దీనిపై ప్రశ్నించిన నలుగురు నాయకులను బలవంతంగా లాక్కెళ్లి పోలీస్ స్టేషన్లకు తరలించారు. దీంతో, రాష్ట్ర మాజీ మంత్రి మేర నాగార్జున నిరసన జరుగుతున్న ప్రదేశానికి వచ్చారు. ఆయన విజ్ఞప్తి మేరకు సెల్ టవర్ దిగిన రామయ్యను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించేందుకు పోలీసులు పెద్ద ఎత్తున మోహరించడంతో నాగార్జునకు, బాపట్ల డిఎస్‌పికి రామాంజనేయులుకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగింది. రామయ్యపై కేసు నమోదు చేసినట్లు సిఐ రాంబాబు తెలిపారు.

వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ముంపు ప్రాంత ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని చెప్పారు. పునరావాసం విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, రూ.900 కోట్లు నిధులు విడుదల చేస్తే వాటిల్లో రూ.500 కోట్లు కాంట్రాక్టర్లకే చెల్లించారని, నష్టపోయిన బాధితులకు ఖర్చు పెట్టింది తక్కువని తెలిపారు. పునరావాస ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు లేవని అన్నారు. ముంపును గుర్తించేందుకు రూపొందించిన కాంటూరు లెక్కలే అస్తవ్యస్తంగా ఉన్నాయని తెలిపారు. స్టీలు ప్లాంటును ప్రైవేటీకరించబోమని చెబుతూనే సెప్టెంబరు 9లోపు 35 విభాగాలను ప్రైవేటుపరం చేసేందుకు ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లు పిలిచారని పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని అన్నారు. పైగా ఆర్సెల్లార్ మిట్టల్ కోసం ఎంపిలు రాయబారాలు నడుపుతున్నారని విమర్శించారు. సిఎం, పవన్, లోకేష్ ఢిల్లీ వెళ్లొస్తున్నారు మినహా విశాఖ ప్లాంటు ప్రైవేటీకరణను నిలపాలని కేంద్రాన్ని కోరడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని అందరూ బలపరచాలని కోరారు. రాష్ట్రంలో ఎన్‌డిఎలో ఉన్న టిడిపి, జనసేన ఎన్‌డిఎ అభ్యర్థిని బలపరుస్తుంటే వైసిపి కూడా అదే బాటలో నడుస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్నామని చెబుతున్న వైసిపి కేంద్రంలో మాత్రం టిడిపి, బిజెపి కూటమికి మద్దతు ఇస్తోందని ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని విమర్శించారు. ఈ విషయంలో కూటమితో వైసిపి కుమ్మక్కయిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఖరీఫ్‌లో యూరియా కొరత ఎక్కువగా ఉందని, ఇదే సమయంలో వర్షాలు పెరిగి పంటలకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యూరియ కొరతను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పంటల బీమా కూడా సరిగా అమలు చేయడం లేదని, ప్రైవేటు కంపెనీలకు వందల కోట్లు కూడబెట్టే కార్యక్రమంగా పంటల బీమా మిగిలిపోయిందని తెలిపారు. నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలనే ఆలోచన కనిపించడం లేదని పేర్కొన్నారు. విశాఖలో డేటాసెంటర్ పెడతామని చెబుతున్నారని, గతంలో అదానికి డేటా సెంటర్ కోసం 300 ఎకరాలు కేటాయించారని, ఆ భూములను ఏమి చేశారని ప్రశ్నించారు. పెద్దపెద్ద వ్యక్తులకు భూములు కేటాయించడం ద్వారా అక్కడ రియల్ ఎస్టేట్‌కు దోహద పడుతుందని వివరించారు. సినిమా కార్మికుల సమస్యల విష యంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జోక్యం చేసుకోవాలని అన్నారు. ఆయన సోదరుడు చిరంజీవి ఇప్పటికే దీనిపై జోక్యం చేసుకున్నారని, పవన్ స్పందించకపోవడం సరికాదని తెలిపారు.

విశాఖ ప్లాంటును అమ్మేస్తున్నారు : లోకనాథం

విశాఖ స్టీలు ప్లాంటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మేస్తున్నాయని, దీనికోసం విడివిడిగా 35 టెండర్లు పిలిచారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం తెలిపారు. ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రస్తుత టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా నిరాహారదీక్ష చేపట్టారని, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని చెప్పారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత పల్లా శ్రీనివాసరావు కనీసం ఆ ప్రస్తావన చేయడం లేదని, కేంద్ర మంత్రిగా రామ్మోహన్‌నాయుడు క్యాబినెట్లో తీర్మానం చేశారని అన్నారు. వేలమంది కార్మికుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శించారు.

శివరాం భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం తదితరులు

మంచిరెడ్డి శివరామ్‌కు ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి- గుంటూరు

పిల్లల, విద్యారంగ ప్రేమికులు మంచిరెడ్డి శివరాం భౌతికకాయాన్ని మాజీ ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రమణ్యం, కెఎస్.లక్ష్మణరావు సహా పలువురు ప్రముఖులు గురువారం సందర్శించి నివాళులర్పించారు. బుధవారం తుదిశ్వాస విడిచిన శివరాం భౌతికకాయాన్ని గుంటూరు జిల్లా కుంచనపల్లిలోని అరవింద హైస్కూల్లో ఉంచారు. ఈ సందర్భంగా విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ వామపక్ష భావజాలం కలిగిన శివరాం విద్యార్థుల్లో భావ విప్లవం కోసం తుది శ్వాస విడిచే వరకూ కృషి చేశారని కొనియాడారు. పిల్లలు సృజనాత్మకంగా ఆలోచించాలని, ప్రశ్నించడం నేర్చుకోవాలని, తనకుతానుగా నేర్చుకోవాలని చెప్తుండేవారని గుర్తు చేశారు. ప్రయోగాత్మకంగా అటువంటి విద్యను అందించే సంస్థల ఏర్పాటు కోరుకొనే వారని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 30 వరకూ సంస్థలు ఆయన స్ఫూర్తి, ప్రోత్సాహం, ప్రేరణతో ఏర్పాటయ్యాయని తెలిపారు. బయటవారు ఇటువంటి సంస్థలను పెడితే వాటినీ ఈ విధంగా చేయాలని ప్రోత్సహించేవారని వివరించారు. పిల్లల విద్యా విషయాల్లో తనలాంటి వారికి ఎందరికో ఆయన ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వేలాది మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారని, లక్షలమంది విద్యార్థులను తీర్చిదిద్దారని తెలిపారు. సృజనాత్మక విద్య, విద్యారంగ అభివృద్ధిని కాంక్షిస్తూ పాటల ద్వారా కూడా ప్రచారం చేసేవారని వివరించారు. కాగా, అనంతపురం జిల్లా వజ్రకరూర్ మండలం రాగులపాడు గ్రామంలో శివరాం జన్మించారు. కొన్నాళ్లుగా అరవింద హైస్కూల్లో ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి ఎడిటోరియల్ బోర్డు సభ్యులు వి.రాంభూపాల్, ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ కె.లక్ష్మయ్య, సాహిత్య ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ, జనవిజ్ఞాన వేదిక నాయకులు కె.శ్రీనివాస్, అరవింద స్కూల్ డైరెక్టర్ ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యంపై దాడి

- వైర్ సంపాదకులు, జర్నలిస్టులపై కేసులు తక్షణమే ఉపసంహరించాలి : 15 మంది ఎంపీల డిమాండ్

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు రక్షణ కల్పించిన జర్నలిస్టులకు అస్సాం పోలీసులు సమన్లు పంపించడం పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యంపై దాడి అని, తక్షణమే కేసులను ఉపసంహరించాలని 15 మంది పార్లమెంట్ సభ్యులు డిమాండ్ చేశారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్‌ఎస్)లోని సెక్షన్ 152ను దుర్వినియోగం చేస్తూ ది వైర్ సంపాదకులు సిద్ధార్థ్ వరదరాజన్, కరణ్ థాపర్, ఇతర జర్నలిస్టులపై పలు క్రిమినల్ కేసులు మోపుతూ అస్సాం పోలీసులు చేపట్టిన వేధింపు చర్యల పట్ల 15మంది పార్లమెంట్ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యావజ్జీవ కారాగార శిక్ష విధించేందుకు అవకాశమున్న అభియోగాలను వారిపై నమోదు చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సుప్రీంకోర్టు వారికి రక్షణ కల్పించినప్పటికీ ఇలా సమన్లు పంపడమనేది పత్రికా స్వేచ్ఛపై, ప్రజాస్వామ్యంపై దారుణంగా దాడి చేయడమేనని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. స్వతంత్ర గొంతుకలను బెదిరించడానికి, విమర్శలను అణచివేయడానికి దేశద్రోహ చట్టంగా మార్చబడిన చట్టాలను అస్సాంలోని బిజెపి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని వారు విమర్శించారు.

ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే వీటిని ఉపసంహరించుకోవాలని వారు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. తప్పుడు ఉద్దేశ్యంతో పెట్టిన ఈ కేసులను తక్షణమే ఉపసంహ రించుకోవాలని, మీడియాపై సెక్షన్ 152ను ఉపయోగించడానికి స్వస్తి చెప్పాలని వారు పోలీసులను కోరారు. ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో సిపిఎం ఎంపీలు జాన్ బ్రిట్టాస్, ఎ.ఎ.రహీమ్, వి.సదాశివన్‌లతోపాటు వివిధ పార్టీల ఎంపిలు జైరామ్ రమేష్, తిరుచి శివ, రామ్‌గోపాల్ యాదవ్, దిగ్విజయ్ సింగ్, జయా బచ్చన్, రేణుకాచౌదరి, ముకుల్ వాస్నిక్, శక్తిసింహ్ గోహిల్, సయ్యద్ నజీర్ హుస్సేన్, జావేద్ అలీ ఖాన్, ఆర్.గిరిరాజన్, అనీల్ కుమార్ యాదవ్ ఉన్నారు.

మన వ్యోమనౌకలో అంతరిక్షంలోకి వెళ్తా : శుభాంశు

న్యూఢిల్లీ : రాబోయే రోజుల్లో మనదేశ వ్యోమనౌకలో అంతరిక్షంలోకి వెళ్లనున్నట్లు ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిదని, అక్కడ ఎంతో నేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపిస్తుందన్నారు. 1984లో ఆస్ట్రోనాట్ రాకేశ్ శర్మ చెప్పినట్లు సారే జహాసే అచ్చా అన్న రీతిలోనే ఇండియా ఇప్పటికీ ఉన్నట్లు శుక్లా తెలిపారు. ప్రస్తుతం శుభాంశు శుక్లా భారత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి వచ్చిన ఆయన.. ఢిల్లీలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. శిక్షణ పొందిన దాని కన్నా ఎక్కువగా మానవ అంతరిక్ష మిషన్‌ను హ్యాండిల్ చేయాల్సి వస్తుందన్నారు. ఆ మిషన్‌లో భాగం కావడం వల్ల వచ్చే జ్ఞానం వెలకట్టలేనిదన్నారు.

నాలుగేళ్లుగా గవర్నర్ బిల్లులు నిలిపివేస్తే జోక్యం చేసుకోవద్దా?

(మొదటిపేజీ తరువాయి)

అనుమతించలేదు? దానికి కారణాలను ఎందుకు తెలపలేదనేది చర్చించడం లేదని, గవర్నర్ ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా పూర్తిస్థాయి శాసనసభ ఆమోదించిన బిల్లులను నిలిపివేయడంపైనే చర్చిస్తున్నామని సిజెఐ తెలిపారు. తీవ్రమైన పరిస్థితులు ఉత్పన్నమైన సమయంలో కోర్టులు ఒక సాంప్రదాయాన్ని విధించరాదని, పరిష్కారాలనేవి రాజకీయంగానే వుండాలి తప్ప జ్యుడీషియల్‌గా వుండరాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పారు. ఇటువంటి కేసులు ఎదురైతే ప్రజాస్వామ్య రాజకీయ క్రమం ద్వారానే పరిష్కరించుకోవాలన్నారు. కాలపరిమితులు విధించుకోవడానికి వీలుగా రాజ్యాంగాన్ని పార్లమెంట్ పరిష్కరించాలని లేదా రాజకీయంగా ఆ సమస్యను పరిష్కరించుకోవాలని మెహతా అన్నారు. మరో కార్యాలయం నిర్వహించాల్సిన పాత్రను న్యాయస్థానం పోషించలేదని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్క విభాగమూ విఫలమవుతుంది, కేవలం ఈ న్యాయస్థానం ఒక్కటే అందుబాటులో వుందని భావించడం పొరపాటు అవుతుందని పేర్కొన్నారు. మధ్యలో సిజెఐ గవాయ్ జోక్యం చేసుకుంటూ ఈ న్యాయస్థానం రాజ్యాంగ పరిరక్షకురాలని వ్యాఖ్యానించారు. దానిపై మెహతా స్పందిస్తూ "రాజ్యాంగ పరిరక్షకురాలైన ఈ న్యాయస్థానం కూడా పరిష్కరించలేని సమస్యలు వుంటాయి, అటువంటివి సంభవించినప్పుడు రాజ్యాంగ సంస్థలు, కార్యాలయాలు అందుకు బాధ్యత వహించాలి, స్పందించాలి, ఎందుకంటే అవే ప్రజలకు జవాబుదారీ కాబట్టి" అని మెహతా చెప్పారు. గవర్నర్ ప్రజలకు జవాబుదారీ కాదని జస్టిస్ గవాయ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దానిపై మెహతా స్పందిస్తూ, గవర్నర్ కార్యాలయం అనేది అత్యంత సున్నితమైనది, ఏ కారణంగానైనా ఆయనను తొలగించవచ్చు, ఒకవేళ ఏదైనా జరిగితే, పాలనా యంత్రాంగంలోని వ్యవస్థ దానికి బాధ్యత వహిస్తుందన్నారు. ఇరుపక్షాల వాదనలు ముగిసిన అనంతరం ఈ విచారణ వచ్చే మంగళవారం కొనసాగనుంది.

జీవన సౌరభం

ఆదర్శాలు గొప్పవైనంత మాత్రాన ప్రయోజనం ఉండదు. వాటిని ఆచరణలో పెట్టినప్పుడే సార్థకత.

మీ కోసం

కందిపప్పు నిల్వ చేసుకునే డబ్బాలో ఎండుకొబ్బరి వుంచితే పప్పు త్వరగా పాడవ్వదు.

JEEVANA జీవన the family

ఎవరు గొప్ప..?

ఒక అడవిలో జంతువులు అన్నీ కలిసిమెలిసి వుండేవి. అయితే అడవికి రాజు అయిన సింహానికి ఒక రోజు ఎవరు గొప్ప అనే ప్రశ్న తలెత్తింది. దీంతో జంతువులన్నింటినీ సమావేశపరిచి ఇలా అంది. 'నేను ఒక పోటీ పెట్టాలి అనుకుంటున్నాను. దీనిలో విజయం సాధించిన వారిని గొప్ప వారిగా ప్రకటిస్తాను. మీలో ఎవరు గొప్ప అనుకుంటున్నారు?' అని అడిగింది. ఆ జంతువులలో కొన్ని జింక అని, కొన్ని గ్రద్ద అని, కొన్ని తాబేలు అని చెప్పాయి. అప్పుడు సింహం వాటికి పరుగు పోటీ నిర్వహించింది. ఆ పోటీలో జింక గెలిచింది.

అప్పుడు సింహం జింకని అభినందిస్తూ 'జింకే గొప్పది' అని ప్రకటించబోయేసరికి తాబేలు అడ్డుకుని 'రాజా! జింక వేగంగా పరిగెత్తగలదు, నేను ఒప్పుకుంటా కాని నీటిలో నేను ఈదినంత వేగంగా ఈదగలదా?' అంది. సింహం ఆలోచించే లోపు గ్రద్ద తాబేలును ఉద్దేశించి 'భూమి పైన అయినా, నీటిలో అయినా మీ ఆటలు కిందే, నాలా పైకి ఎగరగలరా? ఆకాశం తాకగలరా?' అని అడిగింది. దీంతో సింహం మరోసారి ఆలోచనలో పడింది. ఎవరు గొప్పో తేల్చుకోలేక ఫలితాన్ని కొన్ని రోజులకు వాయిదా వేసింది.

ఎట్టకేలకు ఒక రోజు 'మీలో ఎవరు గొప్పో ఈ రోజు సాయంత్రం చెపుతాను అందరూ సమావేశానికి హాజరుకండి' అని ప్రకటించింది. సాయంత్రం సభలో జింక, గ్రద్ద, తాబేలును వేదిక పైకి పిలిచి 'మీ ముగ్గురూ విజేతలే' అని చెప్పింది. ఆ మాటలతో జంతువులన్నీ ఆశ్చర్య పోయాయి. వాటిలోంచి నక్క ముందుకు వచ్చి 'ముగ్గురినీ విజేతలని ఎలా నిర్ణయిస్తారు?' అని అడిగింది. అప్పుడు సింహం చిన్నగా నవ్వుతూ ఇలా అంది 'ఏ ఒక్క పనిని బట్టో సామర్థ్యాన్ని అంచనా వేయలేము. ఎవరి సామర్థ్యం వారిదే' అని చెప్పి ఎవరికి వారే గొప్ప' అంది.

- కూనపరెడ్డి రమ్యశ్రీ,
డిఇఐడి ద్వితీయ సంవత్సరం, గోపాలపురం,
రావులపాలెం మండలం.

తుది అక్షరమే- తొలి అక్షరం

పిల్లలూ ఇక్కడ కొన్ని తెలుగు పదాలు ఇచ్చాం. వాటికి ఎదురుగా ఉన్న గళ్లల్లో వాటి ఇంగ్లీషు అర్థాలు రాయండి. ఆ పదం చివరి అక్షరంతో పక్కనే ఉన్న తెలుగు పదం మొదలవుతుంది. ఉదాహరణకు ఒకటి ఇచ్చాం. మిగతావి మీరు ట్రై చేయండి.

చేరుకొను R e a ch i n **గడ్డం**

వెదకుట	---	ch	చైనా
సముద్ర తీరం	---	ch	కుర్చీ
అంగుళం	--	ch	బిడ్డ
పట్టుకొను	---	ch	సుద్ద

నేను గీసిన బొమ్మ

ఎస్.సోనీ హారిక,
6వ తరగతి,
జెడ్‌పిహెచ్‌స్కూల్,
యడమర్రి, చిత్తూరుజిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అభాగ్యుల ఆకలి బాధలే కథావస్తువు

ఆకలి బాధలు...ఆర్తనాదలే ఆయన కథాంశాలు. పీడిత ప్రజలే ఆయన పాత్రలు. సినిమా అంటే కేవలం కళాత్మకం కాదు.. ఆలోచనాత్మకం అని నిరూపించిన అభ్యుదయవాది, హేతువాది, మానవీయ విలువల కోసం పనిచేసే వ్యక్తి ఆర్.నారాయణమూర్తి. పీపుల్స్‌స్టార్‌గా ఆయన పేర్గాంచారు. సామాన్యుల వ్యథలు..సమాజంలోని సమస్యలను తన సినిమాల్లో ఆయన పట్టిచూపుతుంటారు. శుక్రవారంనాడు ఆయన నటించిన 'యూనివర్శిటీ' (పేపర్‌లీకేజ్) సినిమా విడుదల సందర్భంగా ఈ ప్రత్యేక కథనం.

తెలుగు సినీవినీలాకాశంలో తనకంటూ ఒక సొంత గుర్తింపును తెచ్చుకున్న నటుడు ఆర్.నారాయణమూర్తి. కాకినాడ జిల్లా రౌతులపూడి మండలంలోని మల్లంపేటలో 1954 డిసెంబర్ 31న రెడ్డి చిట్టెమ్మ, రెడ్డి చిన్నయ్యనాయుడు దంపతులకు జన్మించారు. రౌతులపూడిలో ఐదోతరగతి వరకూ చదివారు. ఆ ఊరులో ఉండే థియేటర్‌లో చిన్నప్పటి నుంచి సినిమాలు చూసేవారు. ఎన్టీఆర్, ఎఎన్నార్ సినిమాలను చూసి వారి మాదరిగా యాక్టింగ్‌చేస్తూ అనుకరించేవారు. అక్కడే తన నటనా జీవితానికి పునాది పడింది. శంఖవరంలో ఉన్నత పాఠశాలలో చేరిన క్రమంలో సామాజిక స్పృహ ఏర్పడింది. సామాన్య ప్రజలకు జరిగే అన్యాయాలను గమనించి విప్లవ ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారు. పెద్దాపురంలో శ్రీ రాజ వత్సవాయి బుచ్చి సీతయ్యమ్మ జగపతి బహద్దూర్ మహారాణి కళాశాలలో బిఎలో చేరి తర్వాత సినిమాలు, రాజకీయాలు, సామాజిక బాధ్యత అనే మూడు వ్యాసంగాలపై ఇష్టాన్ని ఏర్పర్చుకున్నారు. కళాశాల విద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగానూ, కళాశాల లలిత కళల విభాగానికి కార్యదర్శిగా పనిచేశారు. తనుండే వసతి గృహానికి విద్యార్థి అధ్యక్షుడిగానూ, పేద విద్యార్థుల నిధి సంఘానికి కార్యదర్శిగా కూడా పనిచేశారు. రిక్షా కార్మికుల సమస్యలపై పోరాటానికి మద్దతు ఇచ్చారు. పట్టణ రిక్షా సంఘం అధ్యక్షుడిగా వారి సమస్యలపై నిలబడి పనిచేశారు. ఎమర్జెన్సీ కాలంలో క్రియాశీలంగా పనిచేస్తున్నందుకుగాను ఆయన్ను పోలీసులు తీసుకెళ్లి విచారించారు కూడాను. అప్పట్లోనూ తనకున్న పరిచయంతో సినిమా నటి మంజులను పిలిపించి ఓ ప్రదర్శన ఏర్పాటుచేయించి నూతన కళాశాల నిర్మాణానికి నిధుల సేకరణను ప్రారంభించారు. అప్పట్లో బీహార్‌లో వరదల సహాయనిధికి తన తోటి విద్యార్థులతో కలిసి నిధులు సేకరించి పంపించారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు అవ్వగానే మద్రాస్‌కు సినిమా అవకాశాల కోసం వెళ్లినా దొరకలేదు. అక్కడ వస్తులుండలేక వచ్చేశారు. బిఎలో చేరకముందే దాసరి గారి పరిచయంతో కృష్ణ సినిమా 'నేరము-శిక్ష'లో 170 మంది జూనియర్ ఆర్టిస్టుల్లో ఒకరిగా అవకాశం లభించింది. ఇందులో ఆయనకు మంచి పేరే రావటంతో దాసరి డిగ్రీ అయ్యాక మళ్లీ రావాల్సిందిగా సూచించారు. తీరా వచ్చాక అవకాశాల్లేకుండా పోయాయి. పాండిబజారులో రాత్రిపూట చెట్లకిందే పడుకునేవారు. మొదట్లో పొలాల్లో పనిచేసే వాళ్లలో ఒకడిగా, కాలేజీ స్టూడెంట్స్‌లో ఒకడిగా, ఊరేగింపులో వెనుకాలా.. ఇలా అన్నీ గుంపులో ఒకడిగా ఉండే వేషాలే వచ్చాయి. నారాయణమూర్తిలోని కళాతృష్ణను గమనించిన దాసరి, ఘట్టమనేని రమేష్‌బాబు కథానాయకుడిగా తీసిన 'నీడ' చిత్రంలో నక్సలైట్ పాత్ర ఇవ్వగా అందులో మెప్పించారు. ఆ తర్వాత దాసరి, రామానాయుడు, జ్యోతి శేఖర్‌బాబు వంటి దర్శకుల ప్రోత్సాహంతో అనేక సినిమాల్లో సహాయకపాత్రల్లో నటించారు. దాసరి నారాయణరావు దర్శకత్వంలో పూర్ణాపిక్చర్స్ పతాకంపై హరగోపాల్ నిర్మించిన చిత్రం 'సంగీత'. పూర్తిస్థాయి కథానాయకుడిగా నారాయణమూర్తి నటించి మెప్పించారు. ఆ తర్వాత కొన్నాళ్లపాటు సినిమా అవకాశాలు రాలేదు.

స్నేహితుల ప్రోత్సాహంతోనే...

దర్శకునిగా పూర్వానుభవం లేకపోవటంతో ఎవ్వరూ సినిమా తీసే అవకాశం ఇవ్వలేదు. షుటింగ్‌లు ఉన్నప్పుడల్లా దాసరి పనితీరును గమనిస్తూ ఉండేవాడు. దర్శకునిగా తనకు తాను అవకాశమిచ్చుకోవటానికి తనే నిర్మాత అయితే కానీ కుదరదని గ్రహించి, స్నేహితులకు తన ఆశయం తెలియజేయగా, వాళ్లు కొంతమంది నారాయణమూర్తి సినిమా నిర్మించడానికి సహాయం చేశారు. అందుకే తన బ్యానరుకు 'స్నేహ చిత్ర' అని పేరు పెట్టుకున్నారు. అప్పట్లో భారత-రష్యా స్నేహ కరచాలనాన్ని చిహ్నంగా ఎంచుకున్నారు. నారాయణమూర్తి నిర్మాత, దర్శకుడిగా తన మొదటి సినిమా 'అర్ధరాత్రి స్వాతంత్ర్యం' 1984లో రంపచోడవరం ప్రాంతంలో తీశారు. అప్పట్లోనే రూ.16.50 లక్షలు వ్యయం అయ్యింది. సెన్సారుతో వచ్చిన చిక్కులను కొంతమంది వ్యక్తుల

సహకారంతో అధిగమించి సినిమాను 1986, నవంబరు 6, టి.కృష్ణ వర్ధంతి రోజున విడుదల చేశాడు. నక్సలైటు పాత్రలో నారాయణమూర్తి పోషించినపాత్ర అందరినీ ఆకట్టుకోవటంతో బాక్సాఫీసు వద్ద ఈ సినిమా రికార్డులు సృష్టించింది. వంగపండు ప్రసాదరావు పాటలు, పి.ఎల్.నారాయణ సంభాషణలు, నారాయణమూర్తి కథ, చిత్రానువాదం, దర్శకత్వం కూడా బాగా కుదిరాయి.

సమాజ రుగ్మతలే ఇతివృత్తాలుగా...

నారాయణమూర్తి సినిమాలన్నీ సమకాలీన సామాజిక సమస్యలు ఇతివృత్తంగా తీసినవే. సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ విధానాలను ఆయన పట్టిచూపించేవారు. నిరుద్యోగం, ప్రపంచ బ్యాంకు విధానాలు, డబ్ల్యూటిఒ ఒప్పందాలు, తృతీయ దేశాల సమస్యలు, పర్యావరణ సమస్యలు, ఆనకట్టలు, నిర్వాసితుల సమస్యలు, భూ సమస్యలు, రాజకీయ అతలాకుతలాలు మొదలైనటువంటి వాటికి అద్దంపట్టేవారు. అందువలన బాధిత ప్రజలు ఈయన సినిమాల్లోని పాత్రలలో మమేకమైపోయేవారు. 'దండోరా' సినిమా సారా వ్యతిరేక ఉద్యమం చేపట్టడానికి మహిళలకు స్ఫూర్తినిచ్చింది. 'ఎర్రసైన్యం' భూపోరాటానికి అజ్యం పోసింది. చుండూరు సంఘటనను చిత్రీకరించిన 'లాల్ సలాం' పెద్ద ఎత్తున కలకలం రేపింది. ఆ సినిమా తీసినందుకు పోలీసులు నారాయణమూర్తిని విచారణ చేశారు. కొన్నాళ్ళు ఆ సినిమాను నిషేధించారు కూడా. ఆయన సినిమాల్లో మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇస్తారు. భూస్వామ్య, పెత్తందారీతనంపై తిరుగుబాటు బావుటా ఎగురేస్తుంటారు. సామాన్య, ప్రజలు, అభాగ్యుల జీవితాలకు అండగా ఉండటమే కాకుండా వారి సమస్యలపై పోరాడే నేతగా ఆయన నటించి జీవిస్తారు. ఆయన నటించే సినిమాల్లో అశ్లీలత, శృంగారం, ద్వందార్థ సంభాషణలు, పెద్ద పెద్ద సెట్టింగులు, పేరుమోసిన నటీనటవర్గం, ప్రత్యేక హాస్య సన్నివేశాలు, యుగళగీతాలు వంటివి ఉండవు. వాస్తవ సమస్యలను చిత్రీకరించి సామాన్యప్రజలకు అండగా ఉండేవే. 'ఎర్రసైన్యం' స్ఫూర్తితో అనేక పెద్ద నిర్మాతలు ఇలాంటి ఇతివృత్తంతో పలు సినిమాలు తీయాల్సివచ్చింది. చీమలదండు, దళం, చీకటి సూర్యులు, ఊరు మనదిరా, వేగుచుక్కలు వంటి సినిమాలు కూడా బాగా ఆకట్టుకున్నాయి.

-యడవల్లి శ్రీనివాసరావు

'యూనివర్శిటీ' పేరుతో సరికొత్తగా...

'యూనివర్శిటీ' సినిమా శుక్రవారంనాడు విడుదలకానుంది. అన్ని తరగతుల ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నాం. యూనివర్శిటీల్లో పేపరు లీకేజీల వల్ల పిల్లల వెతలు, వారి తల్లిదండ్రులు ఆక్రందనలు వంటి అంశాలను ఇందులో పట్టిచూపాం. విద్య, వైద్యం సేవారంగం ఇవి ప్రభుత్వరంగంలోనే ఉండాలి. ప్రయివేటీకరణలతో వ్యాపారమయం అయ్యింది. సామాన్య, మధ్యతరగతి యువతకు చదువుకునే అవకాశాలు దక్కకపోవటం, సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులు పెరిగిపోవటం వంటి అంశాలను కూడా ప్రస్తావించాం. సమకాలీన సమస్యలపై సినిమాలు తీయటమే నాకిష్టం. అందుకే నాలుగు దశాబ్దాల సినిమాలో ఎప్పుడూ నా పంథా విడువలేదు.

-ఆర్.నారాయణమూర్తి, సినీనటులు, నిర్మాత, దర్శకుడు

సినీ కార్మికుల సమ్మె విజయవంతం

గత 18 రోజులుగా సాగుతున్న సినీ కార్మికుల సమ్మెకు శుభం కార్డు పడింది. 30 శాతం వేతనాలు పెంచాలంటూ సినీ కార్మికుల ఫెడరేషన్ ఈనెల 4 నుంచి సమ్మెకు దిగడంతో గత 18 రోజులుగా టాలీవుడ్‌లో అన్ని సినిమాలు, సీరియళ్లు, వెబ్ సిరీస్‌ల షుటింగ్ నిలిచిపోయింది. అనేకసార్లు నిర్మాతలకు, ఫెడరేషన్‌కు మధ్య చర్చలు జరిగినప్పటికీ అవేవీ కూడా సమస్యను పరిష్కరించలేక పోయాయి. ఈ వివాదంలో పలువురు టాలీవుడ్ ప్రముఖులు జోక్యం చేసుకున్నా సమస్య వెంటనే కొలిక్కి రాలేదు. ఎఫ్‌డిసి చైర్మన్, ఫిలిం ఛాంబర్ అధ్యక్షుని చొరవతో తెలంగాణ ప్రభుత్వం ఈ వివాదంలో జోక్యం చేసుకోవడంతో సమస్య కొలిక్కి వచ్చింది. ప్రభుత్వ జోక్యంతో లేబర్ కమిషన్ ప్రొడ్యూసర్లకు, ఫెడరేషన్‌కు మధ్యవర్తిత్వం వహించడంతో రాత్రి 10 గంటల తర్వాత చర్చలు సఫలమయ్యాయి. సినీ కార్మికుల పోరాటం ఫలించింది. 22.5 శాతం వేతన పెంపునకు నిర్మాతలు, కార్మికుల ఫెడరేషన్ మధ్య అంగీకారం కుదిరింది. అనంతరం తెలంగాణా ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో వివరాలను నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు, కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ వెల్లడించారు. రాబోయే మూడేళ్లలో 30 శాతం వేతన అగ్రిమెంట్ విషయమై కార్మికుల పక్షాన ఫెడరేషన్ పోరాటాన్ని ఈనెల నాలుగో తేదీనుంచి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పోరాటానికి సిఐటియు తెలంగాణా రాష్ట్ర కమిటీ మద్దతు తెలియజేసింది. గురువారంనాడు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి అసిస్టెంట్ కమిషనర్ గంగాధర్ హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని కార్యాలయంలో ఇదే విషయమై గురువారం రాత్రి పొద్దుపోయే వరకూ సుదీర్ఘ చర్చలు జరిగాయి. తెలుగు సినీ నిర్మాతల మండలి, కార్మికుల పక్షాన ఫిలిం ఫెడరేషన్ తరపున ఐదుగురేసి ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. మొత్తం నాలుగురౌండ్లలో చర్చలు జరిగాయి. ఐదో రౌండ్‌లో ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్‌కుమార్ వల్లభనేని, ప్రధాన కార్యదర్శి అమ్మిరాజు కులిమిల్లి, కోశాధికారి టి.వి.అలెగ్జాండర్ (అలెక్స్)లను మాత్రమే పిలిచారు. నిర్మాతల మండలి తరపున స్రవంతి రవికిశోర్, సుప్రియ, కె.ఎల్.దామోదర్‌ప్రసాద్, భరత్‌భూషణ్, చెర్రీ, తేజ, ఎస్‌కెఎన్, ధీరజ్, రాజేష్ దండా, ప్రైమ్ షో చైతన్య, శరత్, అనురాగ్, మధుర శ్రీధర్, మహేశ్వర్ రెడ్డి, రాకేష్ వర్రే తదితరులు పాల్గొన్నారు. ఫెడరేషన్ తరపున తెలుగు సినీ అండ్ టివి మేకప్ ఆర్టిస్ట్స్ అండ్ హెయిర్ స్టయిలిస్ట్ యూనియన్ అధ్యక్షులు జి.గురివిరెడ్డి, కాస్ట్యూమర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసులు, స్టంట్స్ డైరెక్టర్స్ అండ్ స్టంట్ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్షులు పిఎస్ బాజీ, డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ యూనియన్ అధ్యక్షులు ఇ.జోసఫ్, డిజిటల్ అండ్ డబ్బింగ్ ఆర్టిస్ట్స్

యూనియన్ అధ్యక్షులు గోగినేని శివరామ్, అవుట్‌డోర్ యూనిట్ టెక్నీషియన్స్ యూనియన్, అవుట్‌డోర్ లైట్‌మెన్ యూనియన్ అధ్యక్షులు కొమ్ముల శ్రీనివాసరావు, డిజిటల్ ప్లాట్‌ఫారం ప్రొడక్షన్ సెట్ అసిస్టెంట్స్ యూనియన్ అధ్యక్షులు బి.వెంకటకృష్ణ, జూనియర్ ఆర్టిస్ట్స్ ఏజెంట్స్ యూనియన్ అధ్యక్షులు ఆర్.ఆర్.నాయుడు, డిజిటల్ వెబ్ సిరీస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బి.సీతారామ్, పబ్లిసిటీ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్షులు సిహెచ్.రాంబాబు, జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ శోభ్‌రాజ్, ప్రొడక్షన్ మహిళా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి.లలిత, స్టూడియో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.వి.వి.కుంతారావు తదితరులు ఈ సమావేశాలకు హాజరయ్యారు.

పెంపుదలతో కార్మికులకు న్యాయం

తెలుగు సినిమా పరిశ్రమలో జూనియర్ ఆర్టిస్టులు, క్లీనర్లు, ప్రొడక్షన్ బాయ్స్, డ్రైవర్లు, లైట్ మ్యాన్, సెట్ బోయ్స్, ఆర్ట్ అసిస్టెంట్లు, ఫైటర్లు, డ్యాన్సర్లు.. మొత్తం 24 విభాగాల్లో పనిచేసే కార్మికులు ఉన్నారు. సినిమా తెరపై ప్రధానంగా కనిపించే క్యారెక్టర్ల సంఖ్య పదికి మించి ఉండదు. నేపథ్యంలో సహజత్వం కోసం వందలమంది జూనియర్ ఆర్టిస్టులు కనిపిస్తారు. షూటింగ్ సమయంలో టీ, కాఫీలు అందించడం నుంచి మేకప్ మ్యాన్‌ల వరకు తెరపై కనిపించని వందలమంది కార్మికులుంటారు. వీరంతా రోజువారీ వేతనంపై ఆధారపడి పనిచేసే కూలీలు. జూనియర్ ఆర్టిస్టులు ప్రతిరోజూ షూటింగులు జరిగే ప్రదేశాలకు తరలించబడుతుంటారు. చాలీచాలని వేతనాలతో, గంటల సమయం ప్రయాణాలతో ఇబ్బందు లెదుర్కుంటున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో దాదాపు 28 వేల మంది కార్మికులు ఉన్నారు. వీరిలో 4000 జూనియర్ ఆర్టిస్టులే. వీరంతా తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌లో సభ్యులుగా ఉన్నారు. వీరిలో జూనియర్ ఆర్టిస్టులకు రోజుకు రూ. 2000 నుంచి రూ.3000, మిగిలిన కార్మికులకు రూ. 800 నుంచి రూ.1800 వరకూ ఇస్తున్నారు.

జూనియర్ ఆర్టిస్టులు : రూ. 2000 నుంచి రూ.3000 వరకు, ఎలక్ట్రీషియన్, లైట్‌మ్యాన్ ఇన్‌ఛార్జి రూ. 1400, లైట్‌మ్యాన్ రూ. 1161, ప్రొడక్షన్ బాయ్ ఇన్‌ఛార్జి రూ. 1400, ప్రొడక్షన్ బాయ్ రూ. 1127, హెడ్ కార్పెంటర్, పెయింటర్ రూ. 1400, హెడ్ వెల్డర్, పీస్ మోల్డర్ రూ.1400లు మాత్రమే ఇస్తున్నారు. కార్మికుల తపున ప్రాతినిధ్యం వహించే 13 యూనియన్లతో పాటుగా 24 క్రాఫ్ట్‌ల్లో పనిచేసే వారికి వేతన పెంపుదల వర్తిస్తుంది.

సుదీర్ఘ చర్చలు

తెలంగాణా ప్రభుత్వం ఇషనర్ తరపున అసిస్టెంట్ కమిషనర్ గంగాధర్ నిర్మాతలు, ఫెడరేషన్ నాయకులతో గురువారం సాయంత్రం సుదీర్ఘంగా జరిపిన చర్చలు ఎట్టకేలకు ఫలించాయి. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో నిర్మాతల మండలి నుంచి ఐదుగురు, కార్మికుల పక్షాన ఫెడరేషన్ ప్రతినిధులు ఐదుగురిని ఆహ్వానించారు. కార్మికులు 30 శాతం పెంపుదల కోరగా 22.5 శాతం పెంచేందుకు నిర్మాతల మండలి అంగీకరించగా, తాము సమ్మతమేనని ఫెడరేషన్ నేతలు స్పష్టంచేశారు. దీంతో వివాదానికి తెరపడింది. శుక్రవారం నుంచి షూటింగ్‌లు ప్రారంభమవుతాయని నిర్మాతలు, ఫెడరేషన్ నేతలు ఉమ్మడిగా ప్రకటించారు. తొలుత నిర్మాతల మండలి ప్రతినిధులను లోపలికి ఆహ్వానించిన లేబర్ కమిషన్ అసిస్టెంట్ కమిషనర్ వారి ప్రతిపాదనలు గురించి అడిగి తెలుసుకున్నారు.

తొలుత అసంబద్ధమైన వాదనలు

కార్మికశాఖ అసిస్టెంట్ కూడా ఫెడరేషన్ నేతలు, కార్మిక సంఘాల నేతల పట్ల కూడా కొంత ద్వంద్వ వైఖరిని ప్రదర్శించారు. సభ్యత్వాల నమోదు, విరాళాల సేకరణ పుస్తకాలు, ఇతరత్రా నివేదికలు ఇవ్వాలంటూ హుకుం జారీచేశారు. ఆ తర్వాత ఫెడరేషన్ నాయకత్వం లేబర్ కమిషనర్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వటంతో కాస్త మెత్తపడ్డారు.

భీమవరం బుల్స్ గెలుపు

క్వాలిఫయర్స్-2తో తుంగభద్రతో ఢీ
నిర్ణయాత్మక ఎలిమినేటర్‌లో ఓడిన విజయవాడ సన్‌షైనర్స్

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్-4లో భాగంగా గురువారం మధ్యాహ్నం ఎసిఎ - విడిసిఎ మైదానంలో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో విజయవాడ సన్ షైనర్స్‌పై భీమవరం బుల్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన విజయవాడ సన్ షైనర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 160 పరుగులు చేసింది. భీమవరం బుల్స్ జట్టు 19.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 165 పరుగులు చేసి విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విజయవాడ విజయవాడ సన్ షైనర్స్ జట్టు బ్యాటర్ ఎం.అభినవ్ 42 బంతులలో ఒక సిక్స్ ఆరు ఫోర్లతో 54 పరుగులు చేయగా, మిడిల్ ఆర్డర్ బ్యాటర్ ఎం.ధీరజ్ కుమార్ 26 బంతులలో ఐదు సిక్సులు, మూడు ఫోర్లతో 51 పరుగులు చేశాడు. భీమవరం బుల్స్ బౌలర్లలో చల్లారపు శివ 3 ఓవర్లలో 36 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయగా, ఎం.హేమంత్ రెడ్డి 2 వికెట్లు సత్యనారాయణ రాజు, హరి శంకర్ రెడ్డి ఒక్కొక్క వికెట్టు తీశారు. 161 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన భీమవరం బుల్స్ బ్యాటర్లలో జట్టు కెప్టెన్ హేమంత్ రెడ్డి 43 బంతులలో ఆరు సిక్సులు, మూడు ఫోర్లతో 71 పరుగులు, ఓపెనర్ నిమ్మల హిమకర్ 39 బంతులలో రెండు సిక్స్‌లు, నాలుగు ఫోర్లతో 43 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. విజయవాడ సన్ షైనర్స్ జట్టు బౌలర్లలో జి.సాయి వెంకట సుమిత్ 3.3 ఓవర్లలో 21 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీయగా, ఎర్ర పృథ్వీరాజ్ 3 ఓవర్లలో 11 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశారు. ఈ మ్యాచ్ లో అద్భుతంగా రాణించి 71 పరుగులు చేయటంతో పాటు బౌలింగ్‌లో 2 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన భీమవరం బుల్స్ జట్టు కెప్టెన్ ఎం.హేమంత్‌రెడ్డి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు.

బ్రోంకో టెస్ట్ పాసవ్వాల్సిందే..

క్రికెటర్లకు కొత్త ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్‌లు

బెంగళూరు: క్రికెటర్లు ఇంతకుముందు యో-యో టెస్టుల్లో పాసవ్వాల్సి ఉండగా.. తాజాగా బ్రోంకో టెస్టుల్లో తప్పనిసరిగా పాసవ్వాల్సిందేనని నిబంధనలు విధించింది. రగ్బీ కేంద్రంగా పనిచేసే బ్రోంకో టెస్టుల్లో క్రికెటర్లు తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందని పేర్కొనడంతో ఆటగాళ్లు ప్రస్తుతం మైదానంలో చెమటోడ్చుతున్నారు. మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు యో-యో టెస్ట్ సంస్కృతి ఉండగా.. ఆ తర్వాత విరాట్ కోహ్లి బాధ్యతలు స్వీకరించేనాటికి ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి నిబంధన వచ్చింది. తాజాగా బ్రోంకో టెస్ట్‌ల ద్వారా తమ ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాలని దీంతో ఆటగాళ్లు మరింత ఫిట్‌గా ఉండేందుకు దోహదపడుతుందని తెలిసింది. దీని కారణంగా ఆటగాళ్లు అదనపు పరుగులు రాబట్టడం, వేగంగా సింగిల్స్ తీయడం, ప్రత్యర్థి ఆటగాళ్లను రనౌట్ చేయడానికి కూడా దోహదపడుతుందని వారి భావన. ప్రస్తుతం టీమిండియా ఆటగాళ్ల ఫిట్‌నెస్ నిరూపించుకునే పద్ధతిలో మార్పు వచ్చింది. రాబోయే రోజుల్లో టీమిండియా క్రికెటర్లు బ్రోంకో ఫిట్‌నెస్ పరీక్షలో తప్పనిసరిగా పాసవ్వాల్సి ఉంటుంది. ఇది ఏమిటి ఎలా ఉంటుంది అనేది బిసిసిఐ స్పష్టం చేయకున్నా.. యో-యో టెస్టులకు భిన్నంగా ఉంటుందని సమాచారం. ఈ టెస్ట్‌ను టీమిండియా ప్రధాన కోచ్ గౌతం గంభీర్, కండీషనింగ్ కోచ్ అడ్రియన్ లె రౌక్స్ కొత్తగా తీసుకువచినట్లు తెలిసింది. ఇది తొలుత రగ్బీ ఆటగాళ్ల కోసం ప్రవేశపెట్టబడింది. దీన్ని ఏరోబిక్ టెస్ట్‌తో కొలుస్తారు. దీని కారణంగా ఆటగాళ్ల గుండె వేగంగా కొట్టుకోవడం జరుగుతుంది. బ్రోంకో టెస్ట్ యో-యో పరీక్ష మాదిరిగా 2కిలోమీటర్ల టైమ్ ట్రయల్‌ను కలిగి ఉండదు.

బ్రోంకో టెస్ట్ అంటే ఏమిటి..?

బ్రోంకో పరీక్ష అనేది ఏరోబిక్ రన్నింగ్ డ్రిల్. ఇందులో 20, 40 మరియు 60మీటర్ల షటిల్ పరుగు ఉంటుంది. ఆటగాళ్లు తొలుత 20మీటర్ల షటిల్‌ను పూర్తి చేయాలి. తిరిగి వచ్చేటప్పుడు 40మీటర్ల షటిల్ పరుగెత్తాలి. ఈ నియమం ప్రకారం ప్రతి ఆటగాడు రెండు షటిల్ పరుగుల కోసం సుమారు 80మీటర్లు లేదా 120 మీటర్లు పరుగును పూర్తి చేయాల్సి ఉంటుంది. అలా మూడుసార్లు కలిపి ఒక సెట్ అంటారు. బ్రోంకో టెస్ట్‌లో ఒక ఆటగాడు విశ్రాంతి తీసుకోకుండా ఐదు సెట్‌లను పూర్తి చేయాల్సి ఉంటుంది. అంటే ఒక్కో ఆటగాడు కనీసం 1200మీటర్ల పరుగును కవర్ చేయాల్సి ఉంటుంది. ఐదు సెట్‌లను పూర్తి చేసే సమయానికి పట్టే సమయాన్ని ఆటగాడి ఫిట్‌నెస్ కొలమానంగా గుర్తిస్తారు. అలాగే ఆరు నిమిషాల బెంచ్ మార్క్ సమయం 17.1గా నిర్ణయించబడింది. అదే సమయంలో 2కి.మీ. టైమ్ ట్రయల్‌ను బట్టి వేర్వేరు సమయ పరిమితులను నిర్దేశిస్తుంది. ఫాస్ట్ బౌలర్లు దానిని 8 నిమిషాల 15సెకన్లలో పూర్తి చేయాల్సి ఉండగా.. ఇతర ఆటగాళ్లకు అదనంగా 15 సెకన్ల ఇవ్వడం జరుగుతుంది. బెంగళూరులోని బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో చాలామంది ఆటగాళ్లు ఇప్పటికే బ్రోంకో టెస్ట్‌లో ఉత్తీర్ణులైనట్లు, ఈ టెస్ట్‌లు ఎక్కువగా పేసర్లకు ఉపయోగకరమని తెలుస్తోంది. ఆ తర్వాత జిమ్‌లలో ఆటగాళ్లు ఎక్కువ సమయం గడపాల్సి ఉంటుంది. ఈ ఏడాది జూన్‌లో కోచ్ మరియు కండీషనింగ్ కోచ్ ఈ టెస్టులను క్రికెటర్లకు అమలు చేయాలని సూచించడం జరిగింది. జనవరి 2002 మరియు మే 2003 వరకు అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ మరియు ప్రధాన కోచ్ జాన్ రైట్ ఆధ్వర్యంలో ఇది తొలుత అమలు చేశారు.

మళ్లీ బాక్సింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా అజయ్ సింగ్ ఎన్నిక

న్యూఢిల్లీ : భారత బాక్సింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా అజయ్ సింగ్ వరుసగా మూడోసారి ఎన్నికయ్యాడు. ఏకపక్షంగా సాగిన పోటీలో ఆయన ప్రత్యర్థి జస్లాల్ పర్ధాన్‌పై 26 ఓట్ల తేడాతో గెలుపొందాడు. రాష్ట్రస్థాయి సంఘాల మద్దతుతోనే తాను హ్యాట్రిక్ విక్టరీ కొట్టానని భారత బాక్సింగ్‌కు తన మరో దఫా సేవల్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అజయ్ అన్నాడు. రాష్ట్రాలకు చెందిన 34 సంఘాలు 66 ఓట్లతో ఈ ఎన్నికలో పాల్గొన్నాయి.

తనకు మూడోసారి అధ్యక్ష పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు... 'ఈ విజయం నాపై మీకున్న నమ్మకానికి ప్రతీక. ఇది విజయం మాత్రమే కాదు ఇన్నేళ్లుగా భారత బాక్సింగ్ పురోగతి మా బృందం అలుపెరగకుండా చేస్తున్న కృషికి దక్కిన గౌరవం. ఈ సందర్భంగా బీఎఫ్‌ఐ మధ్యంతర కమిటీ, అబ్జర్వర్ ఫయరుజ్ ముహమ్మద్ ప్రత్యేక ధన్యవాదాలు' అని అజయ్ సింగ్ తెలిపాడు. సెక్రటరీ జనరల్ పదవికి ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రమోద్ కుమార్ ఎంపికయ్యాడు. సమీప ప్రత్యర్థి దిగ్విజయ సింగ్‌పై 6 ఓట్ల తేడాతో విజయం సాధించారు. కోశాధికారి పోస్ట్‌ను పాన్ బక్సరన్ దక్కించుకున్నాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68